జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 29 ఏప్రిల్ 2025 | సంపుటి: 17 | సంచిక: 357 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత ఋతువు , సూర్యోదయం : 05:58 AM , సూర్యాస్తమయం : 06:35 PM. దిన ఆనందాది యోగము : గద యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## పద్మభూష్ణ అందుకున్న బాలకృష్ణ

రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా స్వీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి

మిగతా1 2లో..

## టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

హైదరాబాద్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు.

మిగతా 2లో..

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్

హైదరాబాద్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో లోకాయుక్త , ఉపలోకాయుక్తల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. లోకాయుక్తగా జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి , ఉపలోకాయుక్తగా బి.ఎస్.జగ్జీవన్ కుమార్ సోమవారం నాడు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ముఖ్యమైన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , పలువురు ప్రముఖులు హాజరయ్యారు.జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి ,బి.ఎస్.జగ్జీవన్ కుమార్లు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తిస్తూ, రాష్ట్రంలో అవినీతిని నిరోధించడానికి కృషి చేస్తారని ఈ సందర్భంగా హాజరైన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి నియామకం రాష్ట్ర పాలనలో మరింత పారదర్శకత ,

మిగతా 12లో..

# పసలేని ప్రసంగం

**నేను సీఎం అయిన రెండోరోజే కేసీఆర్ గుండెపగిలింది**

- అక్కసు వెళ్లగక్కేలా కేసీఆర్ ఎల్కతుర్తి ప్రసంగం
- బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- మ్మెల్యేలదే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత
- నమ్ముకున్న వారికే పదువులు వస్తాయి
- జానారెడ్డి నివాసంలో సీఎం రేవంత్ చర్చలు



హైదరాబాద్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): తాను సీఎం అయినా రెండో రోజే కేసీఆర్ గుండె పగిలిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో గులాబీ బాస్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రసంగంలో పసలేదని.. ప్రభుత్వంపై ఆయన అక్కసంతా వెళ్లగక్కారని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లలో రాష్ట్ర ఖజానా ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఎన్ని చెప్పినా.. బీఆర్ఎస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారన్నారు. కేసీఆర్ ప్రసంగంలో స్పష్టతే లేదన్నారు. మా పిల్లలనే అసెంబ్లీలో ఎదుర్కొలేక పోతున్నారని కేసీఆర్ అంటున్నారు.. వాళ్ళ పిల్లలు అని తెలిశాక మరీ అసెంబ్లీకి ఎందుకు పంపిస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. మేం కక్ష సాధింపు చర్యలకు దిగమని.. తాను ఇంకో 20 ఏండ్లు రాజకీయాల్లో ఉంటానని తెలిపారు. కేటీఆర్ కేసు అయినా.. ఫోన్ ట్యాపింగ్ కేసు అయినా చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ మాదిరిగా చట్టానికి వ్యతిరేకంగా కేసులు పెట్టి జైల్లో వేయించమన్నారు. బీఆర్ఎస్ నేతల అరెస్టులపై డిమాండ్లు వస్తున్నాయని.. కానీ చట్టప్రకారమే నడుచుకుంటామని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర పథకాల ప్లానింగ్ కే సరిపోయిందని.. ఇకపై పథకాల గ్రౌండింగ్ పై ఫోకస్ పెడతామని చెప్పారు. కేసీఆర్ మాదిరిగా లాంఛింగ్.. క్లోజింగ్ స్కీములు ఉండవని.. ఏదైనా ఒక పథకం ప్రారంభిస్తే అర్హులకు అందేవరకు పని చేస్తానని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పింది చేస్తాడు అనే నమ్మకం కలిగేలా పని చేస్తానని పేర్కొన్నారు. ఎల్కతుర్తిలో జరిగిన భారాస రజతోత్సవ సభపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కేసీఆర్ ప్రసంగంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ప్రసంగం అక్కసుతో కూడుకున్నదని ఆరోపించారు.'కేసీఆర్ ఖజానాను ఖాళీ చేసి మాపై నిందలు వేస్తున్నారు. భారాసను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడారు. ఆయన ప్రసంగంలో స్పష్టత లేదు. రాహుల్‌గాంధీకి, నాకు గ్యాప్ ఉందనడం అవాస్తవం. రాహుల్‌కు, నాకు ఉన్న అనుబంధం

మిగతా 2లో..

## లాభాల్లోకి వచ్చిన దేశీయ స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. గత సెషన్‌లో సూచీలు పహల్గాంలో ఉగ్రవాదుల దాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తల కారణంగా మార్కెట్లు- పతనమయ్యాయి. అయితే, వారంలో తొలిరోజైన సోమవారం లాభాల్లో ప్రారంభమయ్యాయి. విదేశీ పెట్టు- బడులు కొనసాగడం.. బ్లూ చిప్ స్టాక్స్ రాణించడంతో మార్కెట్లు- లాభాల్లో కొనసాగాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే

మిగతా 2లో..

## యాదాద్రి పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

నల్లగొండ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): జిల్లాలోని యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్లాంట్‌లోని మొదటి యూనిట్‌లో ఈ ప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ కారుతుండగా, దాని కింద వెల్డింగ్ పనులు జరుగుతుండటంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో యూనిట్ ట్రయల్ రన్ కోసం సిద్ధమవుతోంది. అదృష్టవశాత్తు, ప్రాణ నష్టం జరగలేదు, కానీ ఆస్తి నష్టం సంభవించి ఉండవచ్చని భావిస్తున్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్

- ఎక్కడా కానరాని మహిళలు
- కేసీఆర్ వ్యాఖ్యలపై చర్చకు సిద్ధం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్
- తెలంగాణ ఇచ్చిన సోనియాను దేవత అనలేదా?
- తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు
- అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించిన కేసీఆర్
- కేసీఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు

హైదరాబాద్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. తెలంగాణ ఫస్ట్ అండ్ చివరి విలన్ కేసీఆర్ అని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన,15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చర్చకు సిద్ధమన్నారు. రజతోత్సవ సభలో కేసీఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి.. చర్చకు ఎక్కడికి రమ్మన్నా వస్తా? ఫాం హౌస్ దాటి వచ్చే దమ్ముందా కేసీఆర్? అంటూ సవాల్ విసిరారు. రజతోత్సవ సభలో జనాల కంటే విస్కీలు ఎక్కువ ఉన్నాయని.. సభలో అసలు మహిళలే కనిపించడం లేదన్నారు. వరంగల్ సభలో కేసీఆర్ ప్రసంగంలో పసలేదు.. ఆయన శకం ముగిసిందని వ్యాఖ్యానించారు. దేశం కోసం ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని.. నకిలీ గాంధీలు అనడం కేసీఆర్ దుస్సాహసానికి పరాకాష్ట అని మండిపడ్డారు.. కేసీఆర్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. బీజేపీ – బీఆర్ఎస్

మిగతా 2లో..



## పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్ ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్త్వంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

గ్రూప్-1 పిటిషనర్లు 20వేల జరిమానా

గ్రూప్-1 స్టేపై టీజీపీఎస్సీ అప్పీల్

హైదరాబాద్ ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): గ్రూప్-1 పై పిటిషన దాఖలు చేసిన పలువురికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అంతేగాకుండా జరిమానా కూడా విధించింది. తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసిన గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు రూ.20వేల జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. టీ-జీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ మూల్యాంకనంలో అవకత వకలు చోటు- చేసుకున్నాయంటూ మొత్తం 19 మంది పిటిషన్ దాఖలు చేశారు. మెమోకు, వెబ్‌సైట్‌లోని మార్కులకు తేడాలున్నాయని

మిగతా 12లో..

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

కాశ్మీర్ అసెంబ్లీలో సీఎం ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యలు

**మృతులకు ఘనంగా నివాళి అర్పించిన అసెంబ్లీ**

శ్రీనగర్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): పహల్గామ్ ఉగ్ర దాడిని ఖండిస్తూ జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ తీర్మానం చేసింది. మృతులకు ఘనంగా నివాళి అర్పించింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర ప్రసంగం చేశారు. పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత దేశంలోని ప్రతి ప్రాంతం ఆవేదనకు గురైందన్నారు. ఉత్తరం నుంచి దక్షిణం వరకు.. తూర్పు నుంచి పడమర వరకు ఇలా ప్రతి ప్రాంతం దిగ్భ్రాంతికి గురైందని గుర్తుచేశారు. ఉగ్ర దాడి తర్వాత కాశ్మీర్ అంతా ఐక్యంగా ఉందని గుర్తుచేశారు. ఇక లోయలో ఉగ్రవాదం అంతం కావడం ఖాయమన్నారు. ఇక ఉగ్ర దాడిలో చనిపోయిన 26 మంది పేర్లను సభలో చదివి వినిపించారు. ఈ దాడిలో తండ్రులను కోల్పోయిన పిల్లలకు తాను ఏం సమాధానం

మిగతా 2లో..



# అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

**నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు పనిచేయాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క స్పష్టీకరణ**

హైదరాబాద్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): మహిళా శిశు సంక్షేమ శాఖలోని అన్ని విభాగాలు నిర్దిష్ట గడువును నిర్దేశిరచుకుని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. చివరి నిమిషంలో నిర్ణయాలు తీసుకోవడం వల్ల శాఖకు కేటాయించిన బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోలేకపోతున్నామని చెప్పారు. అందువల్ల ఎప్పటికప్పుడు బడ్జెట్‌ను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి మూడు నెలలకోసారి

మిగతా 2లో..



## భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

డాన్, జియో న్యూస్ వంటి యూట్యూబ్ చానెళ్లపై నిషేధం

పహల్గామ్ దాడిపై బిబిసి వార్తకు కూడా ఖండన

న్యూఢిల్లీ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): భారత్ గురించి 'తప్పుడు, రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను' ప్రసారం చేస్తున్నాయనే ఆరోపణపై 16 పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. అదే సమయలో పహల్గామ్ దాడిపై బిబిసి ప్రసారం చేసిన వార్తకు కూడా కేంద్రం తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిందని అధికారులు సోమవారం

మిగతా 12లో..

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట



- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్

శ్రీనగర్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): ఓ వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు.

మిగతా 2లో..

# సంపాదకీయం


## పన్నుల విధానంతో ధరల స్వారీ !

దేశంలో ఆహార ధరల పెరుగుదల అంతకంతకూ ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల వంటనూనెల ధరలు మరింత ప్రియంగా మారాయి. ఆహారధాన్యాలు ఇబ్బడిముబ్బడిగా పండుతున్నా ప్రజలకు మాత్రం చౌకగా దక్కడం లేదు. పేదవారి పట్ల పార్టీలు వేరైనా పాలకులంతా మొసలి కన్నీరు కారుస్తోంది. కాకమ్మ కబుర్లు చెప్పి కాలం వెళ్లదీస్తున్నాయి. అధికారం కోసం నానాగా గడ్డీ కరుస్తున్నాయి. దేశంలో అన్ని వస్తువుల,సేవల ధరలూ పెరిగిపోతూ వుంటే, దాని ప్రభావాన్ని తట్టుకుని భరించే స్థితిలో సామాన్య ప్రజలు లేరు. ప్రభుత్వాలు తాము పెంచుతున్న ధరలు కావచ్చు..జిఎస్టీ కావచ్చు..గ్యాస్ కావచ్చు సామాన్యులకు భారం పడదన్న ధోరణిలో ఉన్నారు. నిజానికి ఏ వస్తువు అయినా ధరలు వెచ్చించి సామా న్యులు కొనాల్సిందే. ఏకీకృత పన్ను విధానం పేరుతో తీసుకుని వచ్చిన జిఎస్టీ ఇప్పుడు సామాన్యులకు గుదిబండగా మారింది. పాన్, ఆధార్ లింక్ కూడా సామాన్య, మధ్య తరగతి ప్రజలకు భారంగా మారనుంది. దీనికితోడు కనీసం వేయి రూపాయల ఛార్జీ వడ్డిస్తున్నారు. దీనికితోడు తాజాగా యూపిఐ చెల్లింపులపై ట్యాక్స్ విధించే ఆలోచన దుర్మార్గం కాక మరోటి కాదు. అప్పుడెప్పుడో జుట్టు పన్ను కూడా విధించారు. ఇప్పనుడు అదే తరహాలో పన్నులేని పని, వస్తువు, సేవలు లేకుండా పోయాయి. పన్నుల రూపంల ప్రజలు ఇల్లు గుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఇప్పుడు ధరలు సవారీ చేస్తున్నాయి. బంగారం, వెండి ధరలకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నాయి. ఇవి ప్రభుత్వ అజమాయిషీ లేని జాబితాలో చేరాయి. వారి ఆదాయాలు పెరగకుండా ధరల పెరుగుదల ను భరించే స్థితిలో ప్రజలు ఉన్నారా లేరా..అన్నది కూడా పాలకులు ఆలోచన చేయడం లేదు. శ్రామిక వర్గ ఆదాయాలు పెరిగే ధరలకు అనుగుణంగా పెరగకుంటే ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. శ్రామిక ప్రజల ఆదాయాలు పెరగవని తెలుసు. పెరగడం లేదని కూడా తెలుసు. భారమంతా శ్రామిక వర్గమే అంతిమంగా భరించాల్సి వస్తుందని కూడా పాలకులు తెలుసు. తెలిసి కూడా పెట్రో,గ్యాస్, జిఎస్టీ ధరల పెరుగుదలకు అడ్డూఅదుపు లేకుండా చేస్తున్నారు. ఇక సామాన్యుల ఇంటికలను ఛిద్రం చేసేసారు. సామాన్యులు సొంతంగా ఇల్లు కల్లుకునే పరిస్థితి లేదు. మరోపక్క అంతర్జాతీయ చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ, దేశీయంగా పెట్రో ధరలను పెంచి తీరాలన్న సూత్రం ఏదీ లేదు. కానీ అలా పెంచడం వల్ల ఆదాయం పెంచుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. పెట్రోల్ అన్నది ఇప్పుడు కేంద్రానికి ఆదాయవనరుగా మారింది. పెట్రో ధరల పెంపు అనేది ప్రభుత్వం అనుసరించే ద్రవ్య వ్యూహం బట్టి ఉంటుంది. ఈ ద్రవ్య వ్యూహాన్ని ప్రభుత్వం ఎప్పటి కప్పుడు మార్చుకునే వీలున్నా అందుకు కేంద్రం సిద్దంగా లేదు. పెట్రో ధరలను తమకు ఇష్టం లేకున్నా పెంచవలసి వస్తోందని వాపోవడం దొంగనాటకం కాక మరోటికాదు. పెట్రో ఉత్పత్తుల ధరలో దాదాపు సగం భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించే పన్నులకే పోతుంది. ఈ పన్నులకి, అంతర్జాతీయ చమురు ధరలకి సంబంధం లేదు. అయినా ఆ పన్నులను పెంచుకుంటూ దోచుకుంటున్నారు. రాజకీయ నాయకుల జీతభత్యాలపై మాట్లాడడం లేదు. అనవసర ఖర్చులపై మాట్లాడడం లేదు. తన వంతు అదనంగా ప్రజల మీద కేంద్రంలోని మోడీ ప్రబుత్వం భారాన్ని మోపుతూనే పోతోంది. రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని కొంత వరకూ అర్థం చేసుకోవచ్చు. వాటి పరిధిలో పరిమితమైన ఆదాయ వనరులే ఉన్నాయి. ముఖ్యంగా జి.ఎస్.టి విధానం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదాయాన్ని సమకూర్చుకునే మార్గాలు బాగా తగ్గిపోయాయి. పెట్రో ఉత్పత్తులు జిఎస్‌టి పరిధి లోకి రావు. అందుకే ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు పెట్రో ఉత్పత్తుల మీద పన్నులు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రత్యక్ష పన్నులు విధించే అధికారం లేనందువలన వాటికి వేరే దారి లేదు. కాని కేంద్ర ప్రభుత్వం వేరు. వేర్వేరు మార్గాల్లో అదనపు ఆదాయాన్ని సమకూర్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కాని కావాలనే అది ఆ మార్గాలను ఉపయోగించడంలేదు. సంపన్నులమీద ప్రత్యక్ష పన్నులు విధించవచ్చు. ఆ సంపన్నుల పట్ల పక్షపాత వైఖరితో ప్రభుత్వం ఉంది కాబట్టి ఆ ప్రత్యామ్నాయాన్ని అది ఆలోచించడం లేదు. సంపన్న వర్గాలే పెట్రో ఉత్పత్తులను ఎక్కువగా ఉపయోగిస్తాయి గనుక పెట్రో ఉత్పత్తుల మీద ధరలు పెరిగితే వారిమీదే భారం ఎక్కువగా పడుతుందని ఎవరైనా భావిస్తే అది చాలా పొరపాటు. పెట్రో ఉత్పత్తులలో సామాన్య ప్రజలు నేరుగానే వినియోగిస్తారు. ఇందుకు ఉదాహరణ వంట గ్యాస్. ఇక పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే రవాణా చార్జీలు అనివార్యంగా పెరుగుతుంటాయి. దానితోబాటు వినిమయ వస్తువుల ధరలన్నీ పెరుగు తాయి. వాటిలో ఆహార ధాన్యాలతో సహా చాలా వస్తువులను ప్రజలే ఎక్కువగా వినియోగిస్తారు. ఇక సంపన్నులు పెట్రో ఉత్పత్తులను వినియోగించి ఉత్పత్తి చేసే వివిధ రకాల సరుకుల రేట్లను పెంచి అమ్ముతారు. ఆ విధంగా కూడా అంతిమంగా వినియోగదారుల పైనే భారం అంతా పడుతుంది. పెట్రో ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని సామాన్య ప్రజలు మాత్రమే కోరుకుంటారు. ఎందుకంటే వారే నేరుగా బాధ్యులు కనుక. వినిమయం తగ్గితే మార్కెట్‌లో మాంద్యం మరింత పెరుగుతుంది. అది మరింత ఎక్కువ గా నిరుద్యోగానికి దారి తీస్తుంది. ఆ విధంగా ఒక వైపు ద్రవ్యోల్బణం, మరోవైపు మాంద్యం ఆర్థికంగా దెబ్బ తీస్తుంది. ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల పంపిణీని నియంత్రించి రేషనింగ్ విధానాన్ని అమలు చేయడం ద్వారా కొంత కంట్రోల్ చేయవచ్చు. నిజాయితీ ఉంటే ప్రత్యామ్నాయ ద్రవ్య విధానాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడాలి. అదికూడా ప్రజలను దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. అప్పుడే ప్రజలపై భారం పడదు. నిజానికి ప్రజల నుంచి డబ్బులు గుంజడమెలా అన్నది కేంద్రం చేస్తున్న ఆలోచన.. జిఎస్టీతో ప్రజలు అల్లాడుతున్నా..పన్నులు కట్టలేక చస్తున్నా..పెట్రోల్ ధరలతో దాడులు చేస్తున్నా.. పట్టించు కోని ప్రధాని మోడీ రాష్ట్రాలు వ్యాట్ తగ్గించాలని గతంలో చేసిన సూచనలు ప్రజలంతా గమనిస్తున్నారు. మోడీ వచ్చాక వివిధ రూపాల్లో జిఎస్టీ వసూళ్లు లక్షల కోట్లలో పెంచుకుంటున్నారు. కానీ ప్రజలపై పడుతున్న భారాలపై మాట్లాడడం లేదు. నిజానికి మోడీ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఏ అంశం పైనా చర్చించడం లేదు. ప్రజలను విస్మరించి చేస్తున్న పాలన కారణంగా ప్రజలు నానా యాతన పడుతున్నారు. ప్రజలు ఈ అంశాలపై చర్చించాలి. పాలకుల నిజ స్వరూపాన్ని నిగ్గదీయాలి. అప్పుడే పాలకులు దారికొస్తారు.

# పసలేని ప్రసంగం

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచానికి చెప్పనవసరం లేదు. అవసరాలను బట్టి కేసీఆర్, మోదీ మాటలు మారుస్తున్నారు. దేశానికి ఇందిరాగాంధీ లాంటి ప్రధాని కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలి. ఎమ్మెల్యేలు వెళ్తేనే.. ప్రజల్లోకి పథకాలు వెళ్తాయి. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయి. ఇష్టం వచ్చినట్లు



మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని రేవంత్ హెచ్చరించారు. కేసీఆర్ సభకు అవసరమైనన్ని బస్సులు సమకూర్చినప్పటికీ, గతంలో ఖమ్మంలో రాహుల్ గాంధీ సభకు బస్సులు ఇవ్వకపోవడం మోసపూరిత చర్య అని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల గురించి రేవంత్ మాట్లాడుతూ.. చట్టం మేరకే చర్యలు తీసుకుంటామని, కేసీఆర్ లాగా నేను చట్టాన్ని అతిక్రమించను అని ఆయన అన్నారు. కేటీఆర్ మీద ఉన్న కేసులు కూడా చట్ట ప్రకారమే సాగిస్తామని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీ సమావేశాల్లో తాను చేసిన వ్యాఖ్యలే కేసీఆర్ సభలో పునరావృతం చేశారని విమర్శించారు. కొంత మంది అధికారుల పని తీరు తెలిసినా, అవసరంగా ఉన్న కారణంగా వారి సేవలను కొనసాగించాల్సి వస్తోందన్నారు. కలెక్టర్ల మార్పు వేరే విషయమని, అవసరమైన మార్పులు చేసుకుంటామని వివరించారు. నన్ను నమ్ముకున్న వారిని నేను ఎప్పటికీ మర్చిపోనని, నన్ను నమ్మిన వారిలో ఒకరైన దయాకర్‌కు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని చెప్పారు. ఓపికగా ఉన్న వారికే తన నుండి బాధ్యతలు వస్తాయని, బయటకి వెళ్లి విమర్శలు చేస్తే తనపై బాధ్యత ఉండదని అన్నారు.

ఈ సందర్భంగా మావోయిస్టుల అంశంపై జానారెడ్డితో చర్చ జరిగినట్లు చెప్పారు. గతంలో మావోయిస్టులతో చర్చలు నిర్వహించిన అనుభవం జానారెడ్డి, కేకేలకు దగ్గర ఉందని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించేందుకు అధిష్టానం నిర్ణయాన్ని ఎదురుచూస్తున్నామని వెల్లడించారు. పార్టీ హైకమాండ్ కు సమాచారం ఇచ్చి, పీస్ కమిటీ రిక్వెస్ట్ పంపిస్తామని తెలిపారు. జానారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మావోయిస్టులతో చర్చల కోసం శాంతి కమిటీ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా సీఎం అన్నారు. మావోయిస్టుల అంశంపై జానారెడ్డి, కే కేశవరావు పార్టీలో చర్చిస్తారని తెలిపారు.

## పద్మభూష్ణ అందుకున్న బాలకృష్ణ

మొదటిపేజీ తరువాయి..

భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే.2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి.

తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

మొదటిపేజీ తరువాయి..

పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట



మొదటిపేజీ తరువాయి..

ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టెలిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.

భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# అంగన్‌వాడీల్లో పిల్లల శాతం పెరగాలి

మొదటిపేజీ తరువాయి..

పూర్తిస్థాయి సమీక్ష సమావేశం నిర్వహిస్తాం. ఈ ఏడాది నిర్దేశిరచుకున్న లక్ష్యాలను పూర్తిచేసే దిశలో పనిచేయాలి. ఆరేండ్లలోపు చిన్నారులంతా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండేలా చూడాలి. ఈ ఏడాది అంగన్‌వాడీల్లో హాజరు శాతం పెరగాలి. పిల్లల హాజరును మరో 30 శాతం పెంచేలా పెట్టు-కున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. తద్వారా చిన్నారుల్లో పోషకార లోపాన్ని నివారించవచ్చు. పిల్లల దత్తత పక్రియను వేగవంతం చేయాలి. దత్తత ఇచ్చేలోపు, పిల్లల సంరక్షణ బాధ్యతను స్వీకరించేందుకు ముందుకు వచ్చే వారిని ప్రోత్సహించాలి. ఆ చిన్నారుల సంరక్షణ బాధ్యతలు చూసుకునే వారికి ఆర్థిక చేయూతనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. దివ్యాంగులకు అత్యవసరమైన సర్జరీలను ప్రభుత్వమే చేయిస్తుంది. అనుగుణంగా దివ్యాంగులను గుర్తించి అధికారులు సర్జరీ ఏర్పాట్లు- చేయాలి. రాజీవ్ యువ వికాస పథకంలో దివ్యాంగులకు 5 శాతం కేటాయిస్తున్నాం. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోవాలి. కుటు-ంబంలో దివ్యాంగులుంటే వారి పేరు మీదే ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే అంశం పరిశీలనలో ఉంది. అంగన్‌వాడీలకు సరఫరా అయ్యే ఆహార నాణ్యతను మరింత మెరుగుపరిచేందుకు, మరింత రుచి కరంగా మార్చేందుకు ఎన్ఐఎన్, యూనిసెఫ్ వంటి సంస్థలు, నిపుణులతో కమిటీ-వేశాం. వారి నివేదిక ఆధారంగా అంగన్‌వాడీలకు సరఫరా అవుతున్న ఆహారంలో మార్పులు, చేర్పులు చేస్తాం. 14 నుంచి 18 ఏండ్లలోపు కిషోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పల్లిపట్టీ-, చిరుధాన్యాల పట్టీ-లు అందిస్తాం. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఆసిఫాబాద్, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ పథకాన్ని అమలు చేస్తాం. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 23 మొబైల్ అంగన్‌వాడీ వాహనాలను ఏర్పాటు- చేసి అర్హులందరికీ గుడ్లు, ఆహారం చేస్తున్నాం. టేక్ హోమ్ రేషన్ ఇవ్వడమే కాకుండా.. ఆ ఇండ్లను అంగన్‌వాడీ సిబ్బంది సందర్శించి సరఫరా చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నారా లేదా పరిశీలించి అవగాహన పెంచాలి. కిశోర బాలికలతో స్వయం సహాయక బృందాలను ఏర్పాటు- చేస్తున్నాం. వారికి కూడా పౌష్టికాహారంపై అవగాహన పెంచాలి. మహిళల్లో ఎనిమియాను ఐదు శాతం తగ్గించేల చర్యలు చేపట్టాలి. ప్రతి మండలంలో కనీసం 3 అంగన్‌వాడీ భవనాలను నిర్మించే పనులను ప్రారంభించాలని అధికారులకు సూచించారు.

## లాభాల్లోకి వచ్చిన దేశీయ స్టాక్ మార్కెట్లు

మొదటిపేజీ తరువాయి..

సెన్సెక్స్ సెన్సెక్స్ 79,343.63 పాయింట్ల లాభాల్లో మొదలైంది. ఏ దశలోనూ మళ్లీ వెనక్కి తగ్గకుండా వరుస సెషన్లలో లాభాల్లో ట్రేడయ్యింది. ఈ క్రమంలో సెన్సెక్స్ 80,321.88 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 1,005.84 పాయింట్ల లాభంతో 80,218.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 272.90 పాయింట్లు- పెరిగి.. 24,312.25 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,877 షేర్లు లాభపడ్డాయి. మరో 1,961 షేర్లు పతనయ్యాయి. నిఫ్టీలో అత్యధికంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బీఐ లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, సన్ ఫార్మా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ అత్యధికంగా లాభపడ్డాయి. శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌సీఎల్ -టె-క్నాలజీస్, ఎటర్నల్, అల్ట్రా-టె-క్ సిమెంట్, హెచ్‌యూఎల్ నష్టపోయాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.3 శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4 శాతం పెరిగింది. ఐటీ- మినహా మిగతా అన్ని రంగాల సూచీలు మెటల్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్, ఫార్మా, పీఎస్‌యూ బ్యాంక్ ఒకటి నుంచి 3శాతం పెరిగాయి

# పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయాం

మొదటిపేజీ తరువాయి..

చెప్పాలని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ప్రభుత్వం బాధ్యతగా పర్యాటకులను ఆహ్వానించింది.. కానీ వారికి భద్రత కల్పించలేక పోయామన్నారు. క్షమాపణ చెప్పడానికి కూడా మాటలు రావడం లేదని.. తండ్రులను కోల్పోయిన పిల్లలకు గానీ.. భర్తలను కోల్పోయిన వితంతువులకు ఏం సమాధానం చెప్పాలన్నారు. తాము ఏం తప్పు చేశామని వాళ్లంతా అడుగుతున్నారని.. సమాధానం చెప్పలేకపోతున్నామని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అతిథులను కాపాడటంలో తాను విఫలమయ్యానని జమ్మూకశ్మీర్‌కు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. కానీ, ఆ 26 మంది ప్రాణాలను అడ్డం పెట్టుకొని తాను రాష్ట్రహోదాను డిమాండ్ చేయబోనని హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని జాతి తీవ్ర వేదనల్లో ఉన్నప్పుడు కాకుండా.. మరేదైనా రోజు లేవనెత్తుతానని చెప్పారు.పహల్గాం దాడిపై చర్చించేందుకు అక్కడి అసెంబ్లీ నేడు అత్యవసరంగా సమావేశమైంది. ఈ సందర్భంగా ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ ఇలాంటి దాడులు గతంలో చాలా చూశాం. కానీ, బైసరన్‌లో ఇంత పెద్ద స్థాయిలో దాడి చేయడం మాత్రం 21 ఏళ్లలో ఇదే తొలిసారి. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ఎలా క్షమాపణలు చెప్పాలో కూడా తెలియడం లేదు. రాష్ట్రానికి వచ్చిన పర్యాటకులను సురక్షితంగా తిరిగి పంపాల్సిన బాధ్యత మాదే. నేను ఆ పనిచేయలేకపోయాను. క్షమాపణలు చెప్పేందుకు నా వద్ద మాటలు కరవయ్యాయిపహల్గాం ఘటన తర్వాత ఏ ముఖం పెట్టు-కొని రాష్ట్రహోదాను డిమాండ్ చేయాలి. నా రాజకీయాలు అంత చౌకబారువి కాదు. గతంలో రాష్ట్ర హోదా అడిగాము.. భవిష్యత్తులో కూడా అడుగుతాము. కానీ, 26 మంది చనిపోయారు.. ఇప్పుడు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్రాన్ని అడగడం సిగ్గుచేటన్నారు. ప్రజలు మాకు మద్దతు ఇస్తే.. మిలిటెన్సీ, ఉగ్రవాదం అంతమవుతాయి. ఇది దానికి ఆరంభం. ఈ ఉద్యమానికి హాని కలిగించేది ఏదీ మాట్లాడకూడదు, చేయకూడదు.

మేము మిలిటెన్సీని తుపాకులతో అదుపు చేయగలం.. కానీ, మాకు ప్రజల మద్దతు అవసరం అని అబ్దుల్లా అసెంబ్లీలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పర్యాటకశాఖ మంత్రిగా వారి కాపాడలేకపోయానన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలోని బైసరన్ లోయలో సేదతీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో వారి మతం అడిగి మరీ ఈ దారుణానికి ఒడిగట్టడం సంచలనంగా మారింది.

ప్రభుత్వ చర్యలకు ప్రతిపక్ష నాయకుడు సునీల్ శర్మ ప్రశంసించారు. అలాగే ఉగ్రవాద దాడిని ఖండించారు. అఖిలపక్ష సమావేశాన్ని పిలిచినందుకు ముఖ్యమంత్రిని, ప్రత్యేక సమావేశాన్ని పిలిచినందుకు అసెంబ్లీ స్పీకర్ అబ్దుల్ రహీం రాథర్‌ను ప్రశంసించారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ అట్టర్ ఫ్లాప్





మొదటిపేజీ తరువాయి..

మ్యాచ్ ఫిక్సింగ్ అనడానికి నిదర్శనం బీజేపీపై కేసీఆర్ రెండు నిమిషాల ప్రసంగమని ఆరోపించారు. బీజేపీపై కేసీఆర్ విమర్శలు నెమలి పింఛంతో కొట్టినట్లు- ఉందని.. బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ చట్టంపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ కుట్రపన్ని కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ బిక్షతో ముఖ్యమంత్రి అయ్యావు అంటూ కేసీఆర్‌ను విమర్శించారు. గాంధీ కుటుంబం పెట్టిన రాజకీయ భిక్షతో దొంగ పాస్ పోర్టుల బిజినెస్ చేసుకునే మీ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తారు. తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం కేసిఆర్ కి వెన్నతో పెట్టిన విద్య. పదేళ్లలో మీరు 60 వేల ఉద్యోగాలు ఇస్తే. మేము ఏడాదిలో 60 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కేసిఆర్ కి గుండెల్లో గుబులు మొదలైంది. కేటీఆర్, హరీష్ రావు, కవిత ఆడుతున్న మూడు ముక్కల ఆటతో కేసీఆర్‌కి మతి భ్రమించిందని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్దాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్దం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది. ఇప్పటికైనా ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి తీరుతాం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు నల్గొండ జిల్లా నాయకులం ముక్తకంఠంతో మద్దతు తెలుపుతున్నాం. ప్రాజెక్టులకు భూసేకరణ విషయంలో ప్రజలు సహకరించాలి. రైతులను ఒప్పించిన తర్వాతే ప్రాజెక్టులకు భూసేకరణ చేస్తాం. డిండి ఎత్తిపోతల పథకాన్ని సంస్థాన్‌నారాయణపురం, చౌటు-ప్పల్ వరకు పొడిగిస్తాం. పూడిక వల్ల ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టు నీటినిల్వ సామర్థం తగ్గింది. ఎస్ఆర్ఎస్పీ ఫేజ్-2 పనులను పూర్తి చేస్తే.. ఉమ్మడి నల్గొండ జిల్లాకు నీటి సమస్య తీరుతుంది. సాగునీటి రంగంలో రూ.1.81 లక్షల ఖర్చు చేసి, భారాస నేతలు జేబులు నింపుకొన్నారు. భారాస నేతల కమిషన్ల కక్కుర్తి వల్లే, రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిన కాళేశ్వరం నాణ్యత లోపించి మూడేళ్లలోనే కూలిపోయింది. రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి.. అప్పులు చేసి కాళేశ్వరం పేరిట రూ. లక్ష కోట్లు- ఖర్చు చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలు పనికిరావని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని ఒప్పుకొని రాష్ట్రానికి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కానీ, తెలంగాణకే 500 టీఎంసీలు కేటాయించాలని ఈ ప్రభుత్వం పోరాడుతోందని ఉత్తమ్ అన్నారు.

## ధాన్య కొనుగోళ్లు చేపట్టండి

ద

నిజామాబాద్,ఏప్రిల్28(ప్రజాజ్యోతి): సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరగక పోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. రోజుల తరబడి రైతులు తమ ధాన్యంతో పడిగాపులు కాస్తున్నా, పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అకాల వర్షాలు వారిని ఆందోళనకు గురిచేస్తోంది. లారీ కాంట్రాక్టర్లు కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిజామాబాద్ జిల్లాలో అన్నదాతలు పండించిన బంగారం కుప్పలు తెప్పలుగా కొనుగోలు కేంద్రాల్లో పేరుకుపోయింది. ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ ధాన్యం రాశులు కళ్లెదుటే క్షీణిస్తుంటే రైతుల గుండెలు మాత్రం ఆందోళనతో కొట్టుకుంటున్నాయి. దీనికి కారణం లారీల కొరత.. ధాన్యాన్ని తరలించేందుకు లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు కేంద్రాలు ధాన్యం కుప్పలతో నిండిపోయాయి. ధాన్యం తరలింపునకు వినియోగించాల్సిన లారీలను నల్ల మట్టి, ఇసుక వంటి ఇతర వ్యాపారాలకు మళ్లిస్తుండటంతోనే ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కష్టాన్ని, నష్టాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడుతున్నారు. ఒక్కో గింజను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఎన్నో కష్టనష్టాలకోర్చి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు పడుతున్న బాధ వర్ణనాతీతం. సమయానికి ధాన్యం తరలింపు జరగకపోవడంతో నాణ్యత తగ్గిపోతోంది. మరోవైపు అప్పులు తెచ్చి వ్యవసాయం చేసిన రైతులు వాటిని తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేసింది బాగానే ఉంది. కానీ, ధాన్యం తరలింపునకు సరైన వ్యవస్థ లేకపోతే ఈ కేంద్రాలు రైతులకు ఏ విధంగా ఉపయోగపడతాయి..? లారీ కాంట్రాక్టర్ల స్వార్థపూరిత చర్యలకు అడ్డుకట్ట వేయకపోతే, రైతుల కష్టాలు ఇలాగే కొనసాగుతాయి.

# ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించండి-కలెక్టర్ అభిలాష అభినవ్





నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్28, (ప్రజాజ్యోతి) : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వంటి అంశాలపై ప్రజలు తమ సమస్యలను నివేదించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలని, శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన దరఖాస్తులకు సంబంధించి వివరాలను రిమార్కుల విభాగంలో స్పష్టంగా నమోదు చేయాలని, దరఖాస్తుదారులకు పరిష్కారం గురించి సమాచారం అందించాలన్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో జిల్లాలో మారుమూల ప్రాంతాల ప్రజలకు సహాయార్థం ఏర్పాటు చేసిన టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రజల నుండి ఫోన్ కాల్స్ ద్వారా దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత అధికారులకు పంపించి తక్షణమే పరిష్కారం చేపట్టాలని సూచించారు. దరఖాస్తు వివరాలను వాట్సప్ ద్వారా స్వీకరించి, సమస్య నమోదుకు సంబంధించిన రసీదులను దరఖాస్తుదారులకు పంపించారు. ప్రజలు ఇంటినుంచే 91005 77132 నంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలు తెలియజేసి, వాట్సప్ ద్వారా దరఖాస్తులు పంపవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ 12వ వార్డు ఇందిరమ్మ కమిటీ సమావేశం



ఖానాపూర్ ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) : ఖానాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు ఇందిరమ్మ కమిటీ చైర్మన్ షబ్బీర్ పాషా అధ్యక్షతన సమావేశం జరిగింది. కమిటీ సభ్యులు వార్డులో పూర్తిగా ఇల్లు లేని నిరుపేదలను ఎంపిక చేసి ఖచ్చితంగా అరులైన వారిని ఎంపిక చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సలీం ఖాన్ సయ్యద్ ఆయుబ్, మిర్జా, అల్లెపు రవి, కుడిమెత సీతారాం,ఓర్సు లక్ష్మీ,బొంగోని సరోజ వార్డు ఆఫీసర్ సంతోష్, మెప్మా నారాయణ లు పాల్గొన్నారు.

## మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుంది

– ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి పౌలు




ప్రజాజ్యోతి ఏప్రిల్ 28(చెన్నూరు) : నాటి మేడే నేటి పోరాటాలకు, ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు మిట్టపల్లి పౌలు అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని తాపీ మేస్త్రీల సంఘ భవనంలో ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి 139వ మేడే గోడ ప్రతులను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నాడు తుపాకీ తూటాలకు సైతం లెక్కచేయకుండా కార్మిక హక్కులను సాధించి తీసుకువచ్చిన అమరవీరుల త్యాగాలను మరువలేనివని, కానీ నేడు మోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ, 44 కార్మిక చట్టాలను 4కోడ్ లుగా మార్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పని చేస్తుందని, కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే బీజేపీ ప్రభుత్వానికి కార్మికుల ఐక్యతను చాటి, వారి కుట్రలను తిప్పికొట్టాలని ఆయన అన్నారు. మే 1న కార్మికుల హక్కులను అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మేడేని విజయవంతం చేయాలని పౌలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల కార్యదర్శి నెన్నెల సమ్మయ్య, పట్టణ కార్యదర్శి సుంకరి చందు, నాయకులు బడికెల మధునయ్య, సూత్రం నారాయణ, వెదర్ల శంకరయ్య, దుర్గం శంకర్, సిరిగొండ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కూల వృత్తులవారిని అవమాన పరుస్తున్నా కేంద్ర ప్రభుత్వం

– "విశ్వఖర్మ"లబ్ధిదారుల ఎదురు చూపులు – బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోని అధికారులు



సిర్పూర్(టి) ప్రజాజ్యోతిఏప్రిల్ 28 : కేంద్ర ప్రభుత్వం కుల వృత్తుల వారికోసం గత యేడాది ప్రతిష్టత్మకంగా ప్రవేశ పెట్టిన విశ్వఖర్మ పథకం ఇంకను అమలు కాకపోవడం గమనార్హం. అంటున్న లబ్ధిదారులు లబ్ధి దారుల ఖాతాల్లో డబ్బులు జమ.కాకపోవడం కుల వృత్తుల వారిని అవమాని%ళి%చినట్లె అని రజక యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి తులసీదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇది ప్రభుత్వం లోపమా లేదా అధికారుల లోపమా అనే పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంటూ లబ్ధిదారులు అంటున్నారు. కుల వృత్తుల వారు 8 రోజుల శిక్షణ పూర్తి చేసి ఏడాది కాలం గడుస్తున్న ఇంకనూ పనిముట్లు రాకపోవడం వారి ఖాతల్లో డబ్బులు జమ.కాలేదు.బ్యాంకర్లకు వెళ్లి కలిస్తే ఇంకా లిస్టులోమి పేర్లు రాలేదు అంటూ సమాధానం చెప్తు.చేతులు దులుపుకుంటున్నారు. కేవలం శిక్షణ ఇచ్చిన వారికి 4500 మాత్రమే టి.ఏ డి.ఏ మాత్రమే జమ అయ్యాయి.కూల వృత్తుల వారు. వారు ఆర్థిక పరంగా చేస్తున్న వృత్తిలో రాణించాలని ఆధునిక యుగములో ఆర్థికంగా స్థిరపడాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచించి తీసుకున్న నిర్ణయం గొప్పది అయిన "అన్ని ఉండి అల్లుని నోట్లో శని ఉన్నట్లు"కేంద్ర ప్రభుత్వం తీరు ఉన్నదని తెలిపారు.కూల వృత్తుల వారిని ఈ ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంక్ గానే వినియోగించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లభిదరులకు లబ్ధి చేకూర్చని ప్రభుత్వాలు ఉన్న ఒకటే లేక పోయినా ఒకటే అని అన్ని తరాలు మారినా బీదవాడు ధనికుడుగా మారడం లేదు భీద వాడిలాగానే ఉంటున్నాడు కారణం ఏమిటంటే మాట ఇచ్చి మరుస్తున్న ఈ ప్రభుత్వాలు ఉన్నంత కాలం బీదవాడు ఎన్నటికీ ధనికుడు కాలేడు.వారి అధికార దాహం తీరాక తిని పారేసిన విస్తారి ఆకుల ఉంది బీదవాడి జీవితం.బీదవారు ఆర్థిక పరంగా రాజకీయ పరంగా సామాజికంగా వెనుకబడిన కులాల వారికి ప్రపంచంలోఉన్నత స్థాయిలో ఉండడాన్ని నిర్ధు%ళి%కో లేని నాయకులు కావచ్చు అధికారులు కావచ్చు ప్రధాన పాత్ర వహిస్తున్నారు. సమానత్వం లేని పోకడ ఈ ప్రపంచానికి సరైంది కాదు అధికార దాహంతో కూల ఆహంకరంతో అగ్ర వర్ణాలు ఉన్న%ళి%త కాలం బీదవాడికి న్యాయం జరగడం లేదు. ఎలాంటి ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదు. మా రజక సోదరుల కుటుంబాలకు కనీసం నివసించడానికి ఇల్లు కూడా లేకుండా ఉన్న వారు చాలా మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం జిల్లాలో రాష్ట్రంలో ఎంత మంది నా రజక సోదరులు అరులుగా ఉన్నారు. తప్పెవరిది అధికారులద నాయకులద లేక సమాజంలో అట్టడుగుస్థానంలో ఉన్న రజక కులంలో పుట్టిన మా రజక సోదరులాద? 75యేండ్ల స్వాతంత్ర భారత దేశంలో రజకుల ఆర్థిక పరిస్థితి ఎంత వరకుమెరుగు పడ్డది. ఆర్థికంగా అన్ని ఉన్నవారికే ప్రభుత్వ పథకాలు వర్తిస్తున్నాయి. ప్రభుత్వాలు చేస్తున్న ఎన్నో లక్షల వేల కోట్ల అప్పుల భారంలో మాత్రం మేము శిక్ష అనుభవంచలా ఏం పాపం చేశామని మాతో మీరు చూస్తున్న అప్పుల పేరుతో మమ్మల్ని భాగస్వాములను చేస్తున్నారు.మేము కాయ కష్టం చేసి కష్టపడి సంపాదించిన దాంట్లోనుంచి ముక్కుపిండి జి ఎస్ టి పేరుతో షాపులల్లో కొన్న వస్తువులకు మా డబ్బులు, మా కష్టాన్ని దర్జాగా దోచుకుంటున్నారు.(జి ఎస్ టి) కి మాకు సంబంధం ఏంటిది.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి.ఏది ఏమైనా అన్ని కులాలకు ఇచ్చినట్టుగా మా రజక కులస్తులకు కూడా రాజకీయంగా సామాజికంగా వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వాలు ఆర్థికంగా చేయూతనంధించి వారిని ప్రయోజకులను చేయాలని మీడియా ద్వారా కోరుతున్నాను.

## నిర్మల్ లో మత్తు పదార్థాలపై ఆకస్మిక తనిఖీలుజిల్లా ఎస్పీ డా.జానకి షర్మిల





నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) : గంజాయి మరియు డ్రగ్స్ కోసం విశ్వనాథ్ పేట, శాంతి నగర్ఎక్స్ రోడ్, చైన్ గేట్ సమీపంలో, గోల్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గరలో గల పలు పాన్ దుకాణాల్లో తనిఖీలు జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఆదేశాలతో రాజేష్ మీన నేతృత్వంలో నాలుగు ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల విక్రయిస్తున్నారనే సమాచారంతో విస్తృత తనిఖీలు చేసారు కొన్ని చోట్ల ఓసీబీ పేపర్స్ సాధారణంగా వీటిలో గంజాయి తో చుట్టి కాల్చడానికి వాడుతారని దినిపైన విచారణ జరిపి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, మాదక ద్రవ్యాల రవాణా అరికట్టి దొరికిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతామని అన్నారు. గంజాయి డ్రగ్స్ సేవించేవాళ్లపై రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్‌తో పాటు, అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన, రవాణా చేసిన వారి సమాచారం తెలపాలని కారారు. ఈ తనిఖీల్లో రాజేష్ మీన నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఆర్.ఎస్ఐ రవి, ప్రొబేషనరీ ఎస్ఐ జుబీర్, సుప్రియ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం: డీసీసీ అధ్యక్షులు



వాంకిడి. ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని ఇం6దిరనగర్ లో ఎన్ ఆర్ ఈ జీ ఎస్ 5లక్షల రూపాయల సీసీ రోడ్ ను ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు సోమవారం ప్రారంభించడం జరిగింది. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ.టౌన్ అధ్యక్షులు అనిల్. యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, గ్రామ సెక్రటరీ శివకుమార్ కిషన్. సెల్ అధ్యక్షులు గణేష్, ఉప సర్పంచ్ పెంటూ. సోషల్ మీడియా దుర్గం సునీల్. సంతోష్ నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రాంతాల్లో 102 చెరువుల నిర్మాణం, పూడిక తొలగింపు



– నీటి బిందువు – జలసింధువు కార్యక్రమంలో భాగంగా సింగరేణి భారీ సన్నాహాలు
– ఇప్పటికే 20 శాతం చెరువుల నిర్మాణాలు పూర్తి
– కనీస చెరువు వైశాల్యం ఒక హెక్టారు ఉండేలా చర్యలు
– సమీక్ష సమావేశంలో సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్

రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) : సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ "నీటి బిందువు జల సింధువు" పేరుతో ఈ నెల ప్రారంభించిన మినీ చెరువుల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. మే 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా మొత్తం 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం, 40 చెరువుల్లో పూడిక తొలగింపు పూర్తి చేయాలని ఛైర్మన్ ఎన్.బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని ఏరియాల జీఎంలకు, సంబంధిత పర్యావరణ, సివిల్ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.ఇప్పటికి 20 శాతం పైగా పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగిర పరుస్తూ మే 15 నాటికి మొత్తం చెరువుల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించిన ఈ చెరువుల్లో నీరు పుష్కలంగా చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలన్నారు. రక్షణ చర్యలుగా మినీ చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. సింగరేణి సమీప గ్రామాలలో భూగర్భ జలాలు పెంచడం కోసం తీసుకున్న ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రతి ఏరియా జీఎం ప్రత్యేక శ్రద్ధతో విజయవంతం చేయాలని సూచించారు. తొలుత 50 మినీ చెరువులు నిర్మించాలని భావించినప్పటికీ, గనుల ప్రాంతంలో ఉన్న అవకాశాలను పరిగణలోకి తీసుకొని వీటి సంఖ్యను 62 కు పెంచారు. అలాగే ఇప్పటికే ఉన్న 40 చెరువుల్లో నీటి సామర్థ్యం పెంపుదలకు పూడిక తొలగింపు పనులు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణిలో గతంలో కేవలం అక్కడక్కడ చెరువుల పూడికను కొన్ని ఏరియాలో తీసిన దాఖలాలు ఉన్నాయి. కానీ పెద్ద ఎత్తున చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ చెరువుల నిర్మాణం సింగరేణి సమీప ప్రాంత భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది.

ఏరియాల వారీగా సింగరేణి కొత్తగా చేపడుతున్న 62 మినీ చెరువుల వివరాలు. మందమర్రిలో 10 మినీ చెరువులు, కొత్తగూడెంలో 8, భూపాలపల్లిలో, రామగుండం-1లో, రామగుండం-2లో, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఏరియాకు 5 మినీ చెరువుల చొప్పున, రామగుండం-3 ఏరియాలో 4 మినీ చెరువులను సింగరేణి యాజమాన్యం నిర్మిస్తోంది. సోమవారం నాటి సమీక్ష సమావేశం ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్‌తో పాటు కొత్తగూడెం కార్పోరేట్ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ పా కొప్పుల వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యాలయం నుంచి సింగరేణి అటవీ శాఖ అడ్వైజర్ మోహన్ పరిగిన్, పర్యావరణ శాఖ జనరల్ మేనేజర్ సైదులు, ఏరియాల నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, పర్యావరణ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం





రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బీమా గార్డెన్స్ లో సోమవారం చెన్నూరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి, టీపీసీసీ పరిశీలకులు జంగం రాఘవరెడ్డి, రాం భూపాల్, డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ 900 కోట్ల సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను ప్రజలకు అందించామని అన్నారు. చెన్నూరు నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందించడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు సింగరేణి సంస్థలో గతంలో లక్ష ఉద్యోగాలు ఉండగా కెసిఆర్ హయంలో 60 వేలకు తగ్గిపోయాయని, ప్రస్తుతం 42 వేల ఉద్యోగాలు మాత్రమే ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అరులకు అందించేందుకు కట్టుబడి ఉందని, చెన్నూరు అభివృద్ధికి ఏడాదిన్నరలో రూ.200 కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. చెన్నూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి పేదవాడికి మూడు పూటలా భోజనం చేసే అవకాశం కలిపించామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ స్కీములు, కేసీఆర్ అవినీతి పాలనకు నిదర్శనం అని ఆరోపించారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్య, వైద్యం అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని చెప్పారు ఆరోగ్యశ్రీ పథకాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచి పేద ప్రజలకు మరింత అండగా నిలిచిందన్నారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులను పకడ్బందీగా నిర్వహించండి

కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్28, (ప్రజాజ్యోతి) : గ్రామ రెవెన్యూ సదస్సులను సమగ్రంగా, సమయానుసారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని మండలాల తహసీల్దార్లతో భూభారతి, రెవెన్యూ సదస్సులు, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, వరి కొనుగోలు కేంద్రాల పర్యవేక్షణ, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేసారు. గతంలో నిర్వహించిన సదస్సులు, గుర్తించిన సమస్యల వివరాలను మండలాల వారీగా తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి పంచాయితీలో గ్రామ రెవెన్యూ సదస్సులను నిర్వహించి, భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సదస్సుల్లో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి, వాటిని త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే అన్ని మండలాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. తహసిల్దార్లంతా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ, టార్పాలిన్స్, గన్ని బ్యాగ్స్ తదితర సౌకర్యాలు ఉండేలా పర్యవేక్షించాలన్నారు. రానున్న రెండు, మూడు రోజుల్లో జిల్లాకు వర్ష సూచన ఉన్నందున, రైతులందరూ తమ ధాన్యాన్ని కాపాడుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులను రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా సందర్శించి, చెరువుల ఎఫ్ టిఎల్ హద్దులను గుర్తించాలన్నారు. చెరువులు ఆక్రమణలు జరుగకుండా చూడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులదేనని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తగినంత ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. రెవెన్యూ భూ రికార్డులను స్కాన్ చేసి, డిజిటల్ రూపంలో భద్రపరచాలన్నారు. వేసవి నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, భైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, రెవెన్యూ అధికారులు సవిత, స్వాతి, ఈడిఎం నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం 23 వేలుగా నిర్ణయించాలి



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) : సింగరేణిలో పనిచేస్తున్న వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికులకు హైకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 23 వేల 275 రూపాయలు గా చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లకు హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు, కనీస వేతనాల సలహా మండలి సభ్యులు ఎండీ యూసుఫ్, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీలు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని వారికి నేటికీ కనీస వేతనాలు అందడం లేదన్నారు. గడచిన 10 సంవత్సరాలలో ఒక్కసారి కూడా కనీస వేతనాలు పెరుగక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కనీస వేతన సలహా మండలి ద్వారా హైకోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనం అన్ స్కిల్డ్ కార్మికులకు 23 వేల 275 రూపాయలుగా, సెమిస్కిల్డ్ కార్మికులకు 27 వేల 934 స్కిల్డ్ కార్మికులకు 31 వెయ్యి564 రూపాయలుగా హైలీ స్కిల్డ్ కార్మికులకు 35వేల664 రూపాయలుగా నిర్ణయించి సింగరేణిలో అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.చట్టబద్ధంగా కాంట్రాక్టు కార్మికులకు రావలసిన లీవులు, సిక్కులు, పెయిడ్ హాలిడేస్ తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని, సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్మికుల పర్వదినమైన మేడే సందర్భంగా మే 1 నాటికి కనీస వేతనాలు పై విధంగా నిర్ణయించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ మేడే కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని వారు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్, యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టోఫర్, కార్యవర్గ సభ్యులు దొడ్డిపట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి గౌరవం



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 28, (ప్రజాజ్యోతి) : మంచిర్యాల జిల్లాకు చెందిన జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆదివారం రాజమండ్రిలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు కార్యక్రమంలో ఉత్తమ జర్నలిస్టుల విభాగంలో జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పిల్లి రవికిరణ్ (తెలంగాణ వాణి), మందమర్రి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖాసీం (ఉదయక్రాంతి), జాడ క్రాంతి కుమార్ (టైమ్స్ ఆఫ్ వార్త) లు మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు – 2025ను అందుకున్నారు. ప్రజల సమస్యలను, సామాజిక అంశాలను స్పష్టంగా ప్రజల ముందుకు తీసుకురావడంలో చూపిన నిబద్ధతకు గుర్తింపుగా వీరికి అవార్డులు లభించాయి. అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు జర్నలిస్టులు, స్నేహితులు, స్థానిక ప్రజలు వీరిని అభినందించారు. ఈ సందర్భంగా అవార్డు పొందిన రవికిరణ్, మహమ్మద్ ఖాసీం, జాడ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, "ఈ గౌరవం మాకు మరింత బాధ్యతను పెంచింది. ప్రజల వాస్తవ పరిస్థితులను వెలికి తీసేందుకు, న్యాయంగా సమాచారం అందించేందుకు కృషి చేస్తాం" అని తెలిపారు.ఈ అవార్డులతో మంచిర్యాల జిల్లా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు లభించినట్లు పలువురు వ్యాఖ్యానించారు.అదేవిధంగా సామాజిక సేవా రంగంలో పట్టణానికి చెందిన కొండ సతీష్ ను సైతం మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ ఐకాన్ అవార్డు – 2025 పురస్కారంతో సత్కరించారు.

# గన్ని బ్యాగుల కోసం రోడ్డెక్కిన రైతులు

## సంచులు లేక అకాల వర్షాలకు తడిసిపోతున్న వరి ధాన్యం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):
తేమ శాతం తక్కువ ఉన్న వడ్లు నింపేందుకు గన్ని బ్యాగులు లేకపోవడంతో ఇటీవల కురిసిన అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిచిపోయిందని గన్ని బ్యాగుల కోసం ప్రాథమిక






వ్యవసాయ సహకార కార్యాలయం ముందు పడిగాపురం కావాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి వరి ధాన్యం నింపుకొనేందుకు గన్ని బ్యాగులు సరఫరా చేయడం లేదంటూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు వివిధ గ్రామాల రైతులు 167వ జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. అకాల వర్షాలకు తాము పండించిన వరి పంటను కోత కోసి ధాన్యాన్ని పొలాల దగ్గర కల్లాలలో రోజుల తరబడి ఆరబెట్టిన బ్యాగులు లేక ధాన్యం తడిసిపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం విడి వెంటనే గన్ని బ్యాగులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,సిఐ రాంలాల్ చరవాణి ద్వారా పై అధికారులతో మాట్లాడి రైతులకు సర్దిచెప్పడంతో రైతులు ఆందోళన విరమించారు.

# ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ క్రీడాకారులకు మంచి రోజులు వస్తాయి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఏప్రిల్ 28:
మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నాడు జెపిఎల్ సీజన్ 3 పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మే 16 నుంచి 18 వరకు జరుగనున్న జేపిఎల్ టోర్నమెంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన





తెలిపారు. ప్రజా ప్రభుత్వం లో గ్రామీణ క్రీడాకారులకు మంచి రోజులు వచ్చాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జాంద్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ ( జెపిఎల్) సీజన్ 3 జాంద్ర కమ్యూనిటీ హాల్ లో చెస్ చాంపియన్ సీప్ సంబంధించి పోస్టర్ ను తన జెపిఎల్ సీజన్ 3 క్రికెట్ చెస్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ గ్రామీణ క్రీడాకారులకు మంచి అవకాశం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రికెట్ చెస్ క్రీడాకారులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అచ్చుగట్ల అంజయ్య, సడ్డె పవన్ కుమార్, పి.అనిల్ కుమార్ , చెన్న వీరయ్య, మద్దూరి రాఘవేందర్, సడ్డె శివ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రజావాణి

## -కలెక్టర్ ఏవో చంద్రశేఖర్ -నేటి ప్రజావాణికి 21 ఫిర్యాదుల

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ప్రతినిధి):
నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ





మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 21, ఫిర్యాదులు వచ్చాయని కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజలు అందజేసిన వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందించి వెంటనే దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ధరణి చట్టంలో ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు"భూభారతి": జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):
భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారంగా భూ భారతి చట్టం అమలులోకి వచ్చిందని జిల్లా





కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.సోమవారం వడ్డేపల్లి మండలంలోని ఒక ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ధరణి చట్టంలో ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు.ప్రతి రైతుకు ఆధార్ కార్డు వంటి భూదార్ కార్డు ఇవ్వనుందని,దీనివల్ల భూములకు సంబంధించిన అన్ని రికార్డులు సులభంగా పొందగలుగుతారని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా అసైన్డ్ భూముల రెగ్యులరైజేషన్,సాదా బైనామాల సమస్యలు, సరిహద్దు వివాదాలు, మ్యూటేషన్,రిజిస్ట్రేషన్ వంటి అంశాలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని అన్నారు.రైతుల సర్వే సమస్యలను పరిష్కరించేందుకు లైసెన్సడ్ సర్వేయర్లను నియమించనుందని, దీనిద్వారా భూములకు సంబంధించిన వివాదాలను సర్వే చేసి, మ్యాపులతో పట్టా పాస్ పుస్తకంలో చేర్చుకోవడానికి అవకాశముందని తెలిపారు. రిజిస్ట్రేషన్,గిఫ్ట్ డీడ్,పార్టిషన్,మ్యుటేషన్,ల్యాండ్ ఎక్స్చేంజ్,వారసత్వం వంటి చిన్న సమస్యలు తహసీల్దార్ స్థాయిలో పూర్తవుతాయని తెలిపారు. ఓ.ఆర్.సి,ఇనామ్, అసైన్మెంట్,సీలింగ్ ల్యాండ్,లోక్ అదాలత్ తదితర భూ సమస్యలు ఆర్డీఓ స్థాయిలో పరిష్కరించబడతాయని తెలిపారు.గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని,నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.భూ భారతి చట్టం ద్వారా తహసీల్దార్,ఆర్డీఓ,కలెక్టర్ స్థాయిలలో అప్పీల్ చేసే అవకాశం అందుబాటులో ఉందన్నారు.ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం భూముల రికార్డులను సక్రమంగా నిర్వహించడానికి,వివాదాలను తగ్గించేందుకు ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించనుందని తెలిపారు.రైతులు తమ భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవచ్చని, నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందించేందుకు చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందని తెలిపారు.రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల దరఖాస్తులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు భూ భారతి చట్టం ద్వారా లభించే అవకాశాలను పూర్తిగా ఉపయోగించుకోవాలని సూచించారు.
అనంతరం పలువురు రైతులు అడిగిన సందేహాలను, అనుమానాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,తహసిల్దార్ వీరభద్రప్ప,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప,వడ్డేపల్లి,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కుమార్,మున్సిపల్ కమిషనర్ రాజప్ప,వివిధ శాఖల అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు మేలు

## భూ భారతి చట్టం తో పరిష్కారం కానున్న రైతుల సమస్యలు
## నాగర్ కర్నూల్ జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి):
సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీ పేట్ మండల కేంద్రం లో గల రైతు వేదికలో ఏర్పాటుచేసిన భూ భారతి చట్టం -2025





అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ విజయేంద్ర బోయి, హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై పూర్తి అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. పారదర్శకత జవాబు దారీతనంతో పని చేసేలా ఈ చట్టాన్ని రూపొందించిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉంటుందని వివరించారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. రిజిస్ట్రేషన్,మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుంది. గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థ పటిష్టం చేయుటకు ప్రతి గ్రామం లో గ్రామ పరిపాలన అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు. భూముల విస్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి లో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని, తహసిల్దార్ నుండి సీసీఎల్ఏ వరకు ఆపిల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు.
జిల్లాలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోనున్నట్లు, తద్వారా భూ భారతి చట్టం అమలుతీరును పర్యవేక్షించనున్నట్లు, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు .అంతకు ముందు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ భూభారతి చట్టంపై వివరంగా ప్రజలకు తెలియజేశారు.ఈ అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్, ఆర్ డి వో సురేష్, మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, తహసిల్దార్,వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ సిబ్బంది,గ్రామస్తులు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 28:
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి బావ స్వర్గీయ వెంకట్ రెడ్డి గారి దశదినకర్మకు హన్వాడ మండలం, గొండ్యాల గ్రామంలో హాజరై. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, వెంకట్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం





వెంకట్ రెడ్డి కుటుంబ సభ్యులను, బుద్దారం సుధాకర్ రెడ్డిని ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మహబూబ్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, టంకర కృష్ణయ్య యాదవ్, నాయకులు రామకృష్ణ, వేంకటాద్రి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 25 ఫిర్యాదులు

గద్వాల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆర్డిఓ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు అందాయి.





జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ఆర్డీవో తో పాటు ఏవో నరేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆర్డీవో అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'భూభారతి'నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి ప్రతినిధి):
భూభారతి ద్వారా నిర్దిష్ట గడువులో రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టం ప్రవేశపెట్టిందని



జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.సోమవారం రాజోలి మండలంలోని రైతు వేదికలో భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు,చట్టం వివరాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టం ద్వారా రైతు భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని,ప్రతి రైతు ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు .ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేలా సమగ్ర అంశాలను పొందుపరుస్తూ భూభారతి చట్టం తెచ్చిందని తెలిపారు.మేధావులు, అధికారులు అధ్యయనం చేసి,డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ఈ చట్టాన్ని ప్రారంభించిందని తెలిపారు.కొత్త చట్టం ద్వారా లావాదేవీలు,భూమి రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు,అసైన్డ్ భూముల రెగ్యులరైజేషన్,సాదా బైనామాల సమస్యలు,సరిహద్దు వివాదాలు,వారసత్వ మార్పులు వంటి సేవలను వేగంగా పూర్తి చేసే విధానం రూపొందించామన్నారు.ఈ చట్టంలో అప్పీల్ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత కలదని, తహసీల్దార్ ఉత్తర్వులపై రైతులు మొదట ఆర్డీఓ వద్ద,అనంతరం అవసరమైతే కలెక్టర్ వద్ద అప్పీల్ చేసే అవకాశం అందుబాటులో ఉందన్నారు.ప్రతి మనిషికి ఆధార్ తరహాలో భూదార్ కార్డ్ కేటాయించడం జరుగుతుందని తెలిపారు.భూమి కొనుగోలు,పాలు పంపకం,వారసత్వ భూమి మార్పిడిలో సర్వేయర్ రూపొందించిన కమతం నక్షను జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవచ్చని తెలిపారు.భూముల హద్దులతో కూడిన (మ్యాప్) పటం పట్టా పాస్ బుక్కులలో జత పరుస్తారని తెలిపారు.వారసత్వ భూముల విరాసత్ సమయంలో సంబంధిత కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ వ్యవస్థ ఉందని తెలిపారు.రైతులు తమ భూముల రికార్డులకు సంబంధించిన పొరపాట్లను స్థానికంగానే సరి చేసుకునేందుకు వెసులుబాటు కలుగుతుందని తెలిపారు.ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం సమగ్ర రూపంలో తెచ్చిన భూ భారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం పలువురి అనుమానాలు, సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనువాసులు,అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప,రాజోలి తహసీల్దార్ రామ్ మోహన్,మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కుమార్,ఎంపీడీఓ ఖాజా మొహినుద్దీన్,మండల వ్యవసాయాధికారి సురేఖ,వివిధ శాఖల అధికారులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):
హైదరాబాద్ లో కావూరి హిల్స్ చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీ లో



చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్ను సోమవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.

# అప్రకటిత కరెంట్ పోకుండా కూడా చర్యలు నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు - మంత్రి పొన్నం ప్రభాకర్





**భీమదేవరపల్లి, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి :** అప్రకటిత కరెంట్ పోకుండా కూడా చర్యలు తీసుకుంటూ నూతన సబ్ స్టేషన్ల ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం మండలంలోని గట్ల నర్సింగాపూర్, శివారు వీరభద్ర నగర్ లో 33/11 విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దీనిద్వారా మెరుగైన విద్యుత్ అందుతుంది రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండడానికి ఇది ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.విద్యుత్ శాఖ కి సంబంధించిన సమీక్షల కూడా జాగ్రత్తలు తీసుకున్నాం.. ఎక్కడ విద్యుత్ ఇబ్బందులు ఉండకూడదని అధికారులు సాంకేతిక అవసరాలు ఉన్న పూర్తి చేశారు.అప్రకటిత కరెంట్ పోకుండా కూడా చర్యలు తీసుకున్నాం. గతంలో ఒక అధికారి పవర్ కట్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని వెంటనే సస్పెండ్ చేశాం..రాజకీయ విమర్శల్లో అవాస్తవాలు ప్రచార చేస్తే సరికాదు.ఎక్కడ విద్యుత్ ఇబ్బంది కాలేదు నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం అని తెలిపారు.గృహాలకు పవర్ కట్ పోకుండా చర్యలు తీసుకున్నాం..ఎక్కడైనా సాంకేతిక అవసరాలు ఉన్నప్పుడు సమయం తీసుకొని పవర్ కట్ జరుగుతుంది . గతంలో ధాన్యం కొనుగోలు తాలు పేరుతో కటింగ్ ఉండేది..ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు.ప్రభుత్వం విద్యుత్ కి అధిక ప్రాధాన్యత ఇస్తుంది.ఎక్కడైనా పవర్ కట్ ఉన్నట్టు ఉంటే చెప్పండి..అలాంటి పరిస్థితి ఎక్కడ లేదు.. కేవలం రాజకీయాల కోసమే నిన్న తప్పుడు ప్రచారం చేశారు..సబ్ స్టేషన్ కోసం స్థలం ఇచ్చిన వారికి అభినందనలు తెలిపి వారికి ఘనంగా శాలువలతో సత్కారం చేశారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎన్ పి డి సి ఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ఆర్డిఓ రమేష్ రాథోడ్, తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్,ఇతర అధికారులు, సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూదానం చేసిన భూదాతలు ఎర్రబెల్లి చంద్రకళ తిరుపతిరావు, కొర్ర గోపాల్, అమాలి, బానోత్ కిషన్, గోపి, రమేష్, తిరుపతి, సంజీవ్, కొర్ర వినోద్, కొర్ర రవీందర్, లతోపాటు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, అశోక్ ముఖర్జీ, ఊస కోయిల ప్రకాష్,కన్నెబోయిన కుమార్ స్వామి, శ్రీపతి సంపత్ యాదవ్, కాంతారావు, గజ్జల రమేష్, బొల్లంపల్లి షెడ్రిక్, నగరబోయిన నాగరాజు, బొల్లంపల్లి ప్రకాష్, సంఘ వీరయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కు





- రైతుల భూ హక్కులను కాపాడేందుకే భూభారతి చట్టం
- భూభారతి చట్టం రైతుల చుట్టం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి :** ముల్కనూర్ లోని శ్రీ ఫంక్షన్ హాలులో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కు అని, రైతుల హక్కులను కాపాడేందుకే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.సోమవారం మండలంలోని ముల్కనూరులోని శ్రీ ఫంక్షన్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా మార్గదర్శకాలను హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ చదివి వినిపించారు. భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అడిగిన పలు భూ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్డీవో రాథోడ్ రమేష్, స్థానిక తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ సమాధానమిచ్చారు. భూభారతి చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రైతులకు భూమి అంటే ఆత్మగౌరవం, విశ్వాసం, హక్కుగా భావిస్తారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నీ నివారించేందుకే భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన వంగర వాసి, పూర్వ ప్రధాని పీ వీ నరసింహారావు హయాంలో భూ సంస్కరణలు తీసుకొచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ హయాంలో పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకువచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం భూముల విలువలు పెరిగిన తర్వాత భూ సమస్యలు ఎక్కువయ్యాయని అన్నారు. ధరణి వచ్చిన తర్వాత అనేక కారణాల వల్ల రైతులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా పారదర్శకంగా భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుందన్నారు. భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. ఆధార్ కార్డు మాదిరిగానే భూదార్ కార్డును తీసుకు వస్తున్నట్లు తెలిపారు. భూమికి సంబంధించి స్పష్టమైన, ఎలాంటి విభేదాలు లేకుండా భూ భారతి చట్టం ద్వారా పరిష్కారమవుతాయన్నారు.

రాష్ట్రంలో భూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో ఉన్న 500 పైచిలుకు మండలాల్లో భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం రైతుల చుట్టం అని పేర్కొన్నారు. రైతులు ప్రజలు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హక్కులు, గౌరవాన్ని బాధ్యతగా పొందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంలోని మార్గదర్శకాలను తెలియజేసేందుకే అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సర్వే ద్వారా చుట్టుపక్కల రైతులకు నోటీసులు ఇచ్చి మోకాపై ఎంత విస్తీర్ణం ఉందో దాన్ని సర్వే చేస్తారని పేర్కొన్నారు. తప్పుగా ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకాలను క్యాన్సిల్ చేస్తామన్నారు. మ్యుటేషన్, విరాసత్ భూములకు సంబం ధించి ఏర్పడిన ఇబ్బందులు కూడా ఈ చట్టం ద్వారా త్వరగా పరిష్కారం అవుతాయన్నారు. సాదా బైనామాకు వచ్చిన దరఖాస్తులను ఆర్డీవో స్థాయిలో విచారణ జరిపించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. భూభారత్ చట్టంలోని మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఈ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్క్ ద్వారా రైతులు ప్రజలకు సంబంధించిన భూ సమస్యలపై అర్జీలను అధికారులు స్వీకరించారు. అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారిణి పద్మ, ఇతర అధికారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# 2030 సంవత్సరం నాటికి దేశంలో బాల్య వివాహాలను నిర్మూలించడమే లక్ష్యం..

- బాల్య వివాహాల నివారణ బాధ్యతలు మత పెద్దలకు అప్పగింత.. మత పెద్దలకు అవగాహన సదస్సు
- షేర్ ఎన్జీవో వరంగల్, హనుమకొండ జిల్లాల కో-ఆర్డినేటర్ తోట శిరీష






**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) :** 2030 సంవత్సరం నాటికి భారత దేశం లో బాల్య వివాహాలను సంపూర్ణంగా నిర్మూలించడమే లక్ష్యమని షేర్ ఎన్జీవో వరంగల్, హనుమకొండ జిల్లాల కోఆర్డినేటర్ తోట శిరీష తెలిపారు. బాల్య వివాహాల నివారణ బాధ్యతలు మత పెద్దలకు అప్పగిస్తూ, మత పెద్దలకు వరంగల్ కేంద్రంలో పెద్ద ఎత్తున అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ.. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ మరియు బాల్య వివాహాల నివారణ కోసం పనిచేస్తున్న సంస్థ షేర్ ఎన్జీవో అని తెలిపారు. బాల్య వివాహాల నివారణ కోసం మత పెద్దలతో అవగాహనా ప్రచారాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. మత పెద్దల నుండి లభించిన సహకారం మరియు మద్దతు అపారమైనదని ఆమె కొనియాడారు. ఈ అక్షయ తృతీయకు జిల్లాలో ఒక్క బాల్య వివాహాలు జరగవని ధీమా వ్యక్తం చేశారు. అక్షయ తృతీయ, పెళ్ళిళ్ల సీజన్ ను దృష్టిలో ఉంచుకొని బాలల హక్కుల పరిరక్షణ కోసం దేశంలోని వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలలో అతిపెద్ద పౌరసమాజ సంస్థల నెటవర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ( జే ఆర్ సి )ద్వారా, బాల్య వివాహాల నిరోధానికి వివిధ మతాల పూజారులకు నిర్వహిస్తున్న అవగాహన ప్రచారం విశ్రుతంగా విజయవంతమైందని, అందుకు అన్ని మత పెద్దలు మద్దతు తెలిపినట్టు చెప్పారు. పండిట్, పాద్రి, పాస్టర్, పూజారి లేకుండా బాల్య వివాహాలు జరగవు అని భావించి, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారంతో వారిని అనుబంధించాలని నిర్ణయించినట్లు సంస్థ తెలిపింది. దీని సానుకూల ఫలితాలు చూస్తుంటే.. ఈ అక్షయ తృతీయ నాడు జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగదని ఆశీద్దాం అని పేర్కొన్నారు. నేడు జిల్లాలోని అన్ని దేవాలయాలు, మసీదుల ముందు ఎక్కడ బాల్య వివాహాలు చేయరాదు అని స్పష్టంగా రాసి ఉన్న బోర్డులు ఉన్నాయి. 2030 సంవత్సరం నాటికి దేశం నుంచి బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో జేఆర్సి 'బాల్య వివాహ రహిత భారత ప్రచారాన్ని' నిర్వహిస్తుండటం గమనార్హం అన్నారు.

జే ఆర్ సి అనేది చట్టపరమైన జోక్యాల ద్వారా బాలల హక్కులను పరిరక్షించడానికి మరియు సంరక్షించడానికి దేశంలోని 416 జిల్లాల్లో పని చేస్తున్న 250 కంటే ఎక్కువ పౌర సంస్థల నెటవర్క్. ఇది గత సంవత్సరాల్లో రెండు లక్షలకు పైగా బాల్య వివాహాలను ఆపింది. మరియు ఐదు కోట్ల మందికి పైగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రమాణం చేసింది. దాని భాగస్వామ్య సంస్థలు షేర్ ఎన్జీవో స్థానిక పరిపాలన సహకారంతో మరియు సమన్వయంతో, చట్టపరమైన జోక్యం మరియు కుటుంబాలు మరియు సంఘాలను ఒప్పించడం ద్వారా 2023-2024 లోనే జిల్లాల్లో బాల్య వివాహాలను 46 నిలిపి వేసింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశం లక్ష్యాన్ని సాధించడానికి జే ఆర్ సి వ్యవస్థాపకుడు భువన్ రిభూ రాసిన " వెన్ చిల్డ్రన్ హావ్ చిల్డ్రన్" పుస్తకం ఆధారంగా ఈ సంస్థ రూపొందించబడింది. అలాగే వ్యూహం ఆధారంగా బాల్య వివాహాలను అంతం చేయడానికి చిట్కా పాయింట్ సూచించబడింది. దేశంలో పిల్లలపై వేధింపులకు వ్యతిరేకంగా అవసరమైన అవగాహనా కొరవడింది. ఇంకా బాల్య వివాహాల నిషేధ చట్టం (పి సి జి ఏ), 2006 ప్రకారం ఇది శిక్షర్హమైన నేరమని చాలా మందికి తెలియదు. ఇందులో ప్రమేయం లేదా ఏదైనా రూపంలో సేవలు అందించడం వలన రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు. ఇందులో పెళ్ళి బృందం, అమ్మాయి తరపు వాళ్లే కాకుండా క్యాటరర్, డెకరేటర్, మిఠాయి, తోటమాలి, బ్యాండ్ వాయించేవాడు, కల్యాణ మండపం యజమానితో పాటు పెళ్లి జరిపించే పండిట్, మౌలిలు కూడా నేరంలో భాగస్వాములుగా పరిగణించి శిక్ష జరిమానా విధించవచ్చు. అందుకే వివాహాలు నిర్వహించే అతి ముఖ్యమైన తరగతి కాబట్టి మత పెద్దలు, అర్చక వర్గంలో అవగాహనా కల్పించాలని నిర్ణయించుకున్నామని ఆమె చెప్పారు. బాల్య వాహహమంటే పిల్లలపై అత్యాచారం తప్ప మరొకటి కాదని వారికీ వివరించాం. వైవాహిక సంబంధాలలో కూడా పద్దేనిమిది సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయితో లైంగిక సంబంధం. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో)చట్టం ప్రకారం లైంగిక సంబంధం కలిగి ఉండడం అత్యాచారం. ఈ విషయాన్ని గ్రహించిన పండితులు, మౌలిలు ఈ ప్రచారాన్ని మద్దతు ఇవ్వడమే కాకుండా బాల్య వివాహాలు జరగనివ్వబోమని శపధం కూడా చేయడం సంతోషించ దగ్గ విషయం. పూజారి వర్గం బాల్య వివాహన్ని నిరాకరిస్తే, ఈ నేరాన్ని రాత్రికి రాత్రే దేశం నుండి తొలగించవచ్చు. ఈ ప్రచారంలో వారి అపారమైన సహకారం మరియు మద్దతుతో మేము మునిగిపోయాము. దీన్ని దృష్టిలో ఉంచుకుని బాల్య వివాహాల నుంచి విముక్తి, (వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాల్లో) అనే లక్ష్యాన్ని త్వరలో సాధిస్తామని తోట శిరీష ఆశాభావం వ్యక్తం చేశారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్.పి.



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, ఏప్రిల్ 28 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్. రమేష్ బాబుని జిల్లా ఎస్.పి గౌరవనీయులు శ్రీ కిరణ్ కారే సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయ మరియు రక్షణ సంబంధిత విషయాలపై వారు చర్చించారు. జిల్లా కోర్టులో జరిగిన ఈ భేటీలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు గారు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మంత్రి



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి :** హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ములకనురు లో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్. ఎల్కతూర్తి సభ లో తెలంగాణ కు కాంగ్రెస్ విలన్ అని కేసీఆర్ చేసిన వ్యాఖ్యల పై కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆదివారం నిర్వహించిన బిఆర్ఎస్ రజతోత్సవ సభ లో తెలంగాణ కు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీ అని కేసీఆర్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి. సోనియా గాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని బల్లగుద్ది చెబుతున్న అన్నారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రదాత అందుకే సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేశాం. సోనియా గాంధీ తెలంగాణ తల్లి,సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని మీరే శాసన సభలో అనేక సందర్భాల్లో చెప్పారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కోసం మాట్లాడితే ఈ అంశాన్ని మాట్లాడకపోతే మంచింది. ప్రత్యక్షంగా తెలంగాణ ఉద్యమకారుడిగా కాంగ్రెస్ పార్టీ వారు తెలంగాణ ఇవ్వడానికి ఎన్ని అష్టకష్టాలు పడ్డారో ప్రత్యక్షంగా మీకు తెలుసు. యూపీఏ కూటమి మిత్రపక్షాలను ఒప్పించడంలో ఆంధ్రప్రాంత శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఇబ్బంది పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కు సోనియా గాంధీ సహకరించారు. సోనియా గాంధీ లేకపోతే వందల కేసీఆర్ లు వచ్చిన తెలంగాణ ఏర్పడేది కాదు. అగ్గిపెట్టె రాజకీయాలు చేసి ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరేపించినట్టు కాదు, తెలంగాణ కు సంబంధించి అనేక మంది అమరులయ్యారు వారికి ఎందుకు శ్రద్ధాంజలి ఘటించలేదు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు శాసన సభ తిరస్కరించిన ఆంధ్రా నాయకులు వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ కి నష్టం జరుగుతుందని తెలిసిన రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విలన్ అనే మాటలు ఉపసంహరించుకోవాలి అని పొన్నం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లాల లింగమూర్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...!

– వాట్సాప్ గ్రూపులా ద్వారా ఆర్థిక సహాయం సేకరించిన పులి రాజశేఖర్ ను అభినందించిన స్థానికులు



**సంగెం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) :** ఇటీవల క్యాన్సర్ వ్యాధితో సంగెం గ్రామానికి చెందిన వల్లాల లింగమూర్తి మరణించడంతో ఆ పేద కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉందని తెలుసుకుని వాట్సాప్ గ్రూప్ ద్వారా పులి రాజశేఖర్,వివిధ వాట్సాప్ గ్రూపుల ద్వారా ఆర్థిక సహాయం చేయాలని విన్నవించుకోక గ్రామాల్లో,దాతల సహకారంతో విరాళాలు సేకరించి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు.వాట్సాప్ గ్రూప్ ద్వారా ఆర్థిక సహాయం 31,828/రూ సేకరించి మృతుడు భార్య సుజాత,కూతురు అక్షయ కు మొత్తం డబ్బులు ఇచ్చారు.అనంతరం పులి రాజశేఖర్ ను మండల కేంద్రంలో అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కందకట్ల నరహరి,గుండేటి కుమారస్వామి,గుండేడి బాబు,మాజీ ఎంపిటిసి,పులి వీరస్వామి,మాజీ ఉప సర్పంచ్ కక్కర్ల శరత్ బాబు,గౌడ సంఘం అధ్యక్షులు ఆగపాటి రాజు,పులి రాజు,ఇప్పకాయల విజయ ప్రకాష్ మెట్టిపెల్లి చిన్నస్వామి,జూలూరి పవన్ కళ్యాణ్,తదితరులు పాల్గొన్నారు

# అమీనాబాద్ సహకార సంఘ పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం



**చెన్నారావుపేట ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) :** అమీనాబాద్ సహకార సంఘం పరిధిలోని అమీనాబాద్ ఎల్లాయగూడెం పాపయ్యపేట బొజేరువు మరియు తిమ్మారానిపహాడ్ సెంటర్లో ప్రారంభించడం జరిగింది. అనంతరం సహకార సంఘం అధ్యక్షులు మురహరి రవి మాట్లాడుతూ అమీనాబాద్ సహకార సంఘం పరిధిలోని రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరతోపాటు క్వింటాల్ కి 500 రూపాల బోనస్ ఇవ్వడం జరుగుతుంది వరి ధాన్యాన్ని ఆరబోసి తాలు లేకుండా సెంటర్‌కి తీసుకురావాలని కోరడం జరిగింది ఈ కార్య క్రమంలో సంఘ పాలకవర్గంతో పాటు మాజీ ప్రజా ప్రతిని ధులు అధికారులు రైతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కేతడి వీరారెడ్డి మాజీ మాజీ సర్పంచులు సిద్ధన రమేష్ జాటోత్ స్వామి డిసిఓ ఆఫీస్ నోడల్ ఆఫీసర్ డి విమల ఏవో గోపాల్ రెడ్డి ఏ ఈ ఓ కళ్యాణి తిరుపతి జ్యోతి వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య మొగిలి వెంకట్ రెడ్డి ముస్కు ఐలయ్య భూక్య హుస్సేన్ బండి స్వరూప గడ్డల స్వరూప మల్లాడి వీరారెడ్డి దొంతరబోయిన కొమ్మాల అనుముల రవి మాదారపు నరసయ్య మరియు వివిధ గ్రామాల చెందిన రైతులు బండి హరీష్ ధరావత్ రాములు సంపత్ రెడ్డి మంచాల సదయ్య కనకమల్లు నరసింహస్వామి దేవ్ సింగ్ భాస్కర్ చంద్రశేఖర్ ఎటుకూరి జయరాజు పుట్టి భాస్కర్ సతీష్ రాజు అనిల్ సాల్మన్ రాజు ఆర్లయ్య రఫీ కస్పా కుసుమ సతీష్ సీఈఓ పులి రమేష్ స్టాఫ్ ఎల్లయ్య ప్రవీణ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో నడవాలి

– జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 28 :** యువత సన్మార్గంలో నడవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాలు గడ్చిరోలి, బీజాపూర్ మరియు ములుగు, భూపాలపల్లి జిల్లాల పరిధిలోని క్రీడాకారులకు ప్రజా భరోసా వాలీబాల్ టోర్నమెంట్ పోటీలను పలిమేల మండల కేంద్రంలో సోమవారం జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుతో కలిసి ఎస్పీ వాలీబాల్ ఆడారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయన్నారు. సరిహద్దు ప్రజలు, యువతతో మమేకమవ్వడమే ప్రజా భరోసా టోర్నమెంట్ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ పేర్కొన్నారు. పలిమేల మండలంలో త్వరలోనే మెగా వైద్య శిబిర%ళి% ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. యువత మావోయిస్ట్ ల మాయ మాటలు నమ్మవద్దని, సంఘవిద్రోహులకు దూరంగా ఉండాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బెట్టింగ్లకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్గొంటే బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు . ఈ టోర్నీలో మహారాష్ట్ర గచ్చిరోలి, చతిస్గడ్ బీజాపూర్, ములుగు, భూపాలపల్లికి చెందిన మొత్తం 105 టీంలు పాల్గొన్నాయి.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహదేవ్పూర్, కాటారం సిఐ లు, రామచందర్ రావు, నాగార్జున రావు, పలిమేల ఎస్సై రమేష్, ఎస్సైలు పవన్, తమాషా రెడ్డి, మహేందర్ నరేష్, శ్రీనివాస్, వాలీబాల్ క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# 30న జరుగబోయ పూలే అంబేద్కర్ జన జాతర సభనుజయప్రదం చేయండి - – కెవిపిఎస్. జిల్లా కార్యదర్శి అరూరి కుమార్



**నర్సంపేట, ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 30న వరంగల్ మహానగరంలో జరగబోవు పూలే అంబేద్కర్ జన జాతర సభను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం నర్సంపేట టౌన్ కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే అంబేద్కర్ జన జాతర సెమినార్ నిర్వహించడం జరిగింది ఈ సెమినార్కు ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ హాజరై మాట్లాడుతూ. మనువాదుల చెర నుండి మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని అణిచివేత ఆధిపత్యం పై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఈనెల 30న వరంగల్ లో శంభునిపేట జంక్షన్ లోని ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో పూలే అంబేద్కర్ జన జాతర సభ నిర్వహించటం జరుగుతుందని ఈ జన జాతర సభను విజయవంతం చేయాలని కెవిపిఎస్ కుల వివక్ష ఆదిపత్యానికి వ్యతిరేకంగా కెవిపిఎస్ గత కొన్ని సంవత్సరాలుగా పూలే అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తుందన్నారు. మను ధర్మశాస్త్రం పేరుతో వేల సంవత్సరాలుగా దేశంలో మెజారిటీ ప్రజలను అణిచివేశారని చెప్పారు నేడు ఆ భావజాలంతో దేశాన్ని ఏలుతున్న మనువాద బిజెపి విధానాలు హిందూ మతంలోని మెజారిటీ ప్రజలను అణిచివేయటానికి అవమానించటానికి ఉపయోగపడుతున్నాయన్నారు. ధరలు పెంచడం నిరుద్యోగాన్ని పెంచడం ఆర్థిక అసమానతలు పెంచడం వంటి దుష్ట విధానాలను ప్రజలకు అర్థం కాకుండా నిత్యం మతం మత్తులో ముం ముంచుతుందని ఆయన విమర్శించారు దేశవ్యాప్తంగా లక్షలాది బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా దళిత గిరిజనుల ఉపాధి ఎలా మెరుగుపడుతుందన్నారు బీజేపీ 11 ఏళ్ల పాలనలో దళితులపై 300 రెట్లు దౌర్జన్యాలు పెరిగాయన్నారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన బిజెపి నేతలు వారి మనువాద దుష్ట విధానాలతో దేశాన్ని పరిపాలిస్తున్నారని విమర్శించారు.పూలే అంబేద్కర్ ఆశయాలకు తిలోదకాలు ఇస్తూ దేశంలో క్యాపిటలిస్టుల ప్రయోజనాల కోసం బిజెపి పాటుపడుతుందన్నారు జ్యోతిబాపూలే అంబేద్కర్ ఆశయాలను నేటి తరంలోకి విస్తృతంగా తీసుకెళ్లే క్రమంలో రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను సామాజిక న్యాయాన్ని సాధించడానికి పూలే అంబేద్కర్ అంబేద్కర్ జన జాతర సభలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.రైతు సంఘం నాయకులు కోరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ జిల్లాలో కులవివక్ష అంటరానితనం ఎక్కడ ఉన్న ఆయా జిల్లాలోని కెవిపిఎస్ నాయకులను కలిసి వివక్షను తెలియజేయాలన్నారు. పూలే అంబేద్కర్ జన జాతర సెమినార్కు కెవిపిఎస్ నర్సంపేట టౌన్ కార్యదర్శి ములుగురి రాజు అధ్యక్షత వహించగ ఈ సమావేశంలో డివైఎఫ్ఐ నాయకులు కలకోటి అనిల్, ఐద్వా నాయకురాలు స్వప్న, దారా మహేందర్, సాయిచంద్, సుధాకర్ విజయ నాగమణి ఫరీదా,కెవిపిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశ గురువు పేరుతో భారీగా దందా

## ముందురోజు గ్రామంలో దేశ గురువు వొస్తున్నాడని డప్పు చాటింపు

## నియోజకవర్గంలో గత నెల రోజులుగా దేశ గురువు పేరుతో ఓ వ్యక్తి దందా

తుంగతుర్తి, ఏప్రిల్ 28,(ప్రజా జ్యోతి):
తుంగతుర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో దేశ గురువును అని చెప్పుకుంటూ అమాయక ప్రజల ఇండ్లలోనికి చేరి మీకు బాగు చేస్తాం అని చెబుతూ వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది. దేశ గురువు అని చెప్తూ తెల్ల గుర్రంపై నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో తిరుగుతూ అమాయక ప్రజల దగ్గర వేల డబ్బులు లాగేస్తున్నారు. గ్రామాల్లో తెల్ల గుర్రంపై తిరుగుతూ ముందు కొంతమందిని మచ్చిక చేసుకొని ఆ గ్రామ ప్రజల వివరాలను సేకరించి మరుసటి రోజు సేకరించిన సమాచారాన్ని బట్టి కొన్ని ఇండ్లను టార్గెట్ చేసి మీకు దోషాలు ఉన్నాయి తొలగిస్తామని చెప్తూ ఇంట్లోకి చేరి గవ్వలు వేస్తూ వ్యక్తిని బట్టి 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు అడిగి బేరం కుదిరాక తాను తెచ్చుకున్న సామాగ్రితో తనకు వచ్చిన రెండు మూడు మంత్రాలను చదివి నీకు బాగు చేయడం అయిపోయిందని చెబుతున్నారు. ఇట్టి విషయాన్ని వేరే వారికి చెప్పినట్టు నేను చేసిందంతా వృధా అవుతుందని, అంతేకాకుండా కీడు కూడా సంభవిస్తుందని హెచ్చరిస్తూ..
చివరగా ఒక యాటపోతును బలి ఇవ్వాలి అని బాధితుల దగ్గర నుండి యాటపోతును తీసుకొని తాను తెచ్చుకున్న టాటా ఏసీ లో వేసుకొని వెళ్లడం జరుగుతుంది. తుంగతుర్తి మండల కేంద్రంలోని ఓ వ్యక్తి దగ్గర నుంచి 73000 రూపాయలు మరియు యాటపోతు , మరో 10 మంది దగ్గర 20,000 వేల




రూపాయల చొప్పున బాగు చేస్తానని తీసుకున్నట్లు సమాచారం. బాధితులు బయటకు చెప్తే ఏం కీడు అతని ద్వారా జరుగుతుందోనని , భయానికి గురై ఎవరికి చెప్పడం లేదు కానీ ఆ నోట ఈ నోట పడి తుంగతుర్తి మండలం లోని దాదాపు అన్ని గ్రామాల్లో ఈ విధంగా దందా జరుగుతుంది. దేశ గురువు పేరుతో అనంతపురం జిల్లా నుంచి వచ్చి ఇక్కడ కొత్త తరహాలా దేవుని పేరు చెప్పి వసూళ్లకు పాల్పడుతున్నట్టు సమాచారం. యదేచ్చగా గ్రామంలో డప్పు సాటింపు చేసుకుంటూ అమాయక ప్రజల దగ్గర లక్షల వసూలు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకొని విచారిస్తే భయంతో నిజం చెప్పని బాధితులు మరింతమంది బయటికి వచ్చే అవకాశం ఉందని ప్రజలు వాపోతున్నారు.

# జనని స్వచ్ఛంద సేవా సంస్థ చొరవతో పక్షుల దాహార్తి నివారణ

ఆలేరు, ఏప్రిల్ 28(ప్రజా8జ్యోతి):



ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వాటర్ ఫర్ బర్డ్స్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆలేరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ స్వప్న రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలంలో మనుషుల కోసం చలివేంద్రాలు ఉన్నాయి. కానీ చిన్న ప్రాణులైన పక్షుల దాహార్తి తీర్చేందుకు ప్రణాళికలు లేకపోవడం బాధాకరం. జనని సంస్థ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం ప్రశంసనీయం అన్నారు. ప్రజలు తమ ఇళ్ల బాల్కనీల్లో గ్లాసుల నీటితో పాటు గుప్పెడు గింజలు ఉంచాలని కోరారు. జనని స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్, చైర్మన్ మైదం భాస్కర్ మాట్లాడుతూ, ఈ ఎండాకాలంలో పక్షులకు నీరు, ఆహారాన్ని అందించేందుకు ప్రత్యేకంగా 30 నీటి డబ్బాలను తయారు చేశాం. ప్రభుత్వ ఆస్పత్రి, బస్ స్టేషన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఈ డబ్బాలను ఏర్పాటు చేశాం" అని వివరించారు. ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాత్ర పోషించాలి. పక్షులకు నీరు అందించి, మానవత్వాన్ని చాటుదాం అని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పేరపు ఆనంద్, కుతవత్ కమలాకర్, జూకంటి సిద్ధులు, జూకంటి కృష్ణ, జూకంటి సంపత్, మహిళా కన్వీనర్ మైదం బాను, కోశాధికారి ఆలేటి శ్రీకాంత్, పడగంటి చందు, బల్ల హరీష్, మైదం రాజేష్, ఉల్లోజు సురేష్, గుండె గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

- **వేసవిలో తగినంత నీరు తీసుకోవాలి**
- **తేలికైన, వదులుగా ఉండే దుస్తులు ధరించాలి**
- **ఎండలో బయటికి వెళ్లేటప్పుడు గొడుగు ఉపయోగించాలి**
- **చిన్నపిల్లలు, వృద్ధులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలి**
- **వేసవిలో సమతుల్య ఆహారం తీసుకోవాలి**
- **ప్రజాజ్యోతి శీర్షికతో ముఖాముఖిలో పీహెచ్సీ డాక్టర్ తరుణ్ వెల్లడి**

నాంపల్లి, ఏప్రిల్,28(ప్రజా జ్యోతి):
వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నందున ప్రజలు ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న ఎండవేడికి తల తిరగడం డీలా కావడం, జ్వరం రావడం లాంటి అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని నాంపల్లి పిహెచ్సి డాక్టర్ తరుణ్ వెల్లడించారు. సోమవారం నాంపల్లి పిహెచ్సిలో ప్రజాజ్యోతి శీర్షికతో ముఖాముఖిలో మాట్లాడారు. పనికి వెళ్ళేటటువంటివాళ్లు నీడ పాటున ఉండి పనిచేసే విధంగా చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు,ఉపాధి హామీ పని



కూలీలకు వేసవి తాపానికి ఆశ వర్కర్లతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నామని, ఎండ పట్ల కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే వరకు తీసుకునే ఆహారంలో, త్రాగినీటిలో, ధరించే దుస్తులలో బయటకు వెళ్లినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు సమ్మర్ హాలిడేస్ కాబట్టి సమయానికి తినకపోవడం నీరు త్రాగకపోవడం చేస్తుంటారు. దీంతో డిహైడ్రేట్ కావడం యూరిన్ సమస్యలు, తల తిరగడం, కీళ్ల నొప్పులు, క్యాన్సర్, కిడ్నీ, జలుబు సమస్యలు సంభవిస్తాయని తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తూ సమయానికి తినేలా, నీరు తీసుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెద్ద వారు కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవిలో సమతుల్య ఆహారం తీసుకోవాలి. ఆయిల్ ఫుడ్, మసాలా ఆహారాలు తక్కువ తీసుకోవాలి అవి జీర్ణశక్తిని తగ్గిస్తాయి. ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బయటి దూర ప్రయాణాలు తగ్గించుకోవాలని ఎక్కువగా నీడ పాటున ఉండేలా చూసుకోవాలి. బిపి షుగర్ ఉన్నటువంటి వాళ్ళు వేసవిలో బయటికి వెళ్లకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అత్యవసరం ఉంటే ఉదయం, సాయంత్రం వేళలో బయటకు వెళ్లాలని డాక్టర్ సూచించారు.
వేసవిలో ఎక్కువగా నీటిని త్రాగుతుంటారు. వాటితోపాటు ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్ల రసాలు అలాగే పుదీనా, కొత్తిమీర, పుచ్చకాయ, పానీయం, ద్రాక్ష రసాలు వంటివి మన ఇళ్లలో తయారు చేసుకొని తీసుకోవచ్చని తెలిపారు. నీటిని ఎప్పుడూ దగ్గరగా ఉంచుకోవాలని తెలిపారు. దాంతోపాటు రకరకాల ద్రవపదార్థాలు, పానీయాలు తయారు చేసుకుని సేవిస్తే ఆరోగ్యానికి ఎంతో మేలని తెలిపారు. వేసవిలో క్రీములు, ఐస్ క్రీములు లాంటి వాటిని తక్కువగా తీసుకోవాలన్నారు. వేసవిలో నూలు దుస్తులు ధరించడం మంచిది. మందంపాటి దుస్తులు ధరించకుండా ఉండాలి. వేసవిలో ప్రభుత్వ హాస్పిటల్ నుంచి వైద్య బృందంతో ప్రతి విలేజ్లో రోజుకు కనీసం 30 ఇళ్లకు సర్వే చేపిస్తున్నట్లు, ఎండ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తునట్లు డాక్టర్ వెల్లడించారు.

# నూతన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంకి ఘన సన్మానం

నాంపల్లి, ఏప్రిల్,28(ప్రజా జ్యోతి):
శాసనసభ ఎమ్మెల్యే కోటాలో నూతన ఎమ్మెల్సీగా నియమితులైన నెల్లికంటి సత్యం ఆత్మీయ అభినందన సభ మునుగోడులో యాదవ సంఘం నాయకులు పాల్గొని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని పుష్పగుచ్చ%శీ% ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం అధ్యక్షుడు కొండల్ యాదవ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం ని ఎమ్మెల్సీగా నియమించడం హర్షించదగ్గ విషయమని, సత్యం విద్యార్థి దశ నుండి కమ్యూనిస్ట్ భావజాలంతో ఏ పదవి ఆశించకుండా కష్టపడ్డా సత్యం నీ కమ్యూనిస్ట్ పార్టీ అధిష్టానం గుర్తించడం గొప్ప పరిణామ%శీ% అన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం యాదవ సంఘం అధ్యక్షుడు బట్టు జగన్ యాదవ్, యాదవ్ సంఘం జిల్లా నాయకులు పంగ రామోహన్ యాదవ్, సైదులు, పంగ కొండయ్య యాదవ్ ,వస్య రమేశ్ నాయక్ మరియు కమ్యూనిస్టు నాయకులు కొన్రెడ్డి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో యదేచ్చగా బెల్ట్ షాపుల నిర్వహణ

## బెల్ట్ షాపుల మూసివేతకు నడుం బిగించిన మహిళలు

## పెదకాపర్తిలో మద్యం దుకాణాల బంద్ చేయాలని ర్యాలీ

## వారం రోజుల్లో మద్యం షాపులు మూసివేయాలని హెచ్చరిక

చిట్యాల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):
చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో బెల్ట్ షాపులపై మూసివేయాలని మహిళా సంఘాలు నడుం బిగించాయి సోమవారం



నాడు మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో బెల్ట్ షాపుల వద్దకు వెళ్లి మద్యం అమ్మే దుకాణాలు బందు చేయాలని జరిగింది. గ్రామంలో ర్యాలీ నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. తదనంతరం మాట్లాడుతూ గ్రామంలో 17 నుంచి 20 బెల్ట్ షాపులు ఏదేచ్చగా నిర్వహిస్తున్నారు దీని వలన ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని యువత గంజాయికి కు మద్యానికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వాపోయారు గ్రామంలోని బెల్ట్ షాపులు మూసివేయాలని కోరారు. బెల్ట్ షాప్ యాజమాన్యానికి వారం రోజుల్లోగా గ్రామంలోని బెల్ట్ షాపులు మూసివేయాలని లేనియెడల తమ కార్యాచరణ ప్రకటించి ముందుకు వెళ్తామని తెలిపారు ఇప్పటికైనా గ్రామంలోని యువత నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బెల్ట్ షాపులను మూసి వేయడానికి సహకరించాలని కోరారు. అలాగే గ్రామంలో గంజాయికి అలవాటు పడ్డ యువత ప్రక్కదోవ పట్టకుండా పోలీసులు ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మమత,లక్ష్మి, లక్ష్మమ్మ సుగుణమ్మ అనురాధ ఎట్టమ్మ అలివేలు మల్లీశ్వరి స్వాతి యాదమ్మ మల్లమ్మ సైదమ్మ శ్రావ్య సుభద్ర లావణ్య మౌనిక చంద్రమ్మ పార్వతమ్మ మంజుల ఇంద్రమ్మ పాపమ్మ జయమ్మ బుచ్చమ్మ పార్వతమ్మ మౌనిక మంజుల తదితరులు పాల్గొన్నారు.

**గ్రామంలో 17 పైగా బెల్టు షాపులలో మద్యం అమ్ముతున్నారు గ్రామంలోని యువతతో పాటు పెద్దవారు సైతం మద్యం బారినపడి అనారోగ్యం పాలవుతున్నారు ఆర్థికంగా నష్టపోతున్నారు ఇప్పటికైనా గ్రామంలోని బెల్టు షాపులను అరికట్టాలని గ్రామ మహిళలంతా కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది అని అన్నారు.**



లక్ష్మీ, గ్రామస్తురాలు

# వైశాఖ మాసం మొదటి సోమవారం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):
పవిత్రమైన వైశాఖ మాసం లో స్థానిక విశ్వనాథ స్వామి ఉదయం 6 గంటల నుండి స్వామి వారికి,అభిషేకము అష్టోత్తర హారతి పూజలు మధ్యాహ్నం గంటల వరకు నిర్వహించబడును కార్యనిర్వాహక అధికారి యం పి లక్ష్మణరావు,ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు శంభో శంకర మహాదేవా అంటూ అభిషేకం పూజలో పాల్గొన్నారు. ఆలయానికి ప్రతి రోజు భక్తులు



వచ్చి పూజలలో పాల్గొన్నారని ప్రధాన అర్చకులు వలివేటి వీరభద్ర శర్మ అన్నారు. అతిపురాతనమైన, మహిమాన్వితమైన శివాలయ దర్శనంతో భక్త కోటికి సర్వం శుభం లాభం కలుగుతుందని,మహా ఆశీస్సులు లభిస్తాయి అభిషేకాల అనంతరం స్వామి వారికి పూలమాలలతో అలంకరణ చేశారు. ఈ పూజలో ఆలయ సహాయ అర్చకులు సాగర శర్మ పాల్గొన్నారు.

# ఆలయమునకు వెండి కిరీటం బహూకరణ

హాలియా,ఏప్రిల్28(ప్రజా జ్యోతి) :
హాలియా పట్టణంలో శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి ఆలయమునకు కుక్కడపు రమేష్ సతీమణి గౌరీ జన్మదినం సందర్భంగా సోమవారం ఆలయంలో కొలువై ఉన్న వినాయకుడి స్వామివారికి వెండి



కిరీటం స్వయంగా చేయించి ఆలయ అధ్యక్షుడు చేరుపల్లి ముత్యాలు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు బైరుప్పల్ వినోద్ శర్మ దాత పేరిట పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. దాత మాట్లాడుతూ దైవ సంకల్పం లేనిదే మానవ ప్రయత్నాలు విజయవంతం కావని తెలిపారు. తమవంతుగా ఇలా స్వామివారికి వెండి కిరీటం సమర్పించడం తన పునర్జన్మ సుకృతమని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు దంపతులను పట్టు వస్త్రాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బందిలి పెద్ద సైదులు, గుర్రం సత్యనారాయణ రెడ్డి, రాయల్ వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# మేడే జెండా ఆవిష్కరణ ర్యాలీలు, సభలు విజయవంతం చేయాలి

## హమాలి కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత వెల్ఫేర్ బోర్డు అమలు కోసం ఉద్యమానికి సిద్ధం కావాలి

## ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి పిలుపు

నల్గొండ ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ప్రతినిధి):
మేడే అమరవీరుల స్ఫూర్తితో జిల్లా వ్యాప్తంగా కార్మికులు పని ప్రదేశాలలో అడ్డాలలో మేడే జెండా ఆవిష్కరణలు ర్యాలీలు సభలు ఘనంగా నిర్వహించాలని ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు)





జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఎస్ఎల్బీసీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎగుమతి దిగుమతి అమాలి కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హమాలి కార్మికుల సంక్షేమం సామాజిక భద్రత వెల్ఫేర్ బోర్డు సాధన కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల మంది వివిధ విభాగాలలో హమాలి కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. వీరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎలాంటి సామాజిక భద్రత సంక్షేమ పథకాలు అందడం లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని దీనికోసం హమాలి కార్మికులందరు ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు యాజమాన్యాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చిందని ఈ లేబర్ కోడులు కార్మికులకు తీవ్రంగా నష్టం చేస్తాయని ఈ కార్మిక వ్యతిరేక చట్టాల రద్దు కోసం మే 20వ తేదీన దేశంలో ఉన్న 11 కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు జాతీయ సార్వత్రిక సమ్మెలో హమాలి కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని చేసే హమాలి కార్మికులకు రైతుల నుండి కాకుండా ప్రభుత్వమే హమాలీ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం క్వింటన్ కు 60 రూపాయలు ఇవ్వాలని , జిల్లా వ్యాప్తంగా ఒకే రేటు అమలు చేయాలని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన హమాలి రేట్ల పట్టిక బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.
ప్రమాద బీమా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇల్లు లేని హమాలి కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. హమాలి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.
సమస్యల పరిష్కార కోసం జిల్లా వ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, యూనియన్ అధ్యక్షులు రుద్రాక్షి శ్రీకాంత్, కార్యదర్శి కొత్త రాజు, మేస్త్రీలు దొండ నగేష్, కొత్త నాగయ్య ,కొత్త రవి, వజ్జ పరమేష్, రామచంద్రు, మాధవ్, వెంకన్న , తదితరులు పాల్గొన్నారు.

# నక్సలైట్లను నిర్మూలించడమంటే దేశ ప్రజలకు ద్రోహం చేయడమే

## సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ

ఆలేరు, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):
దేశ సంపదలో భాగమైన కోట్లాది రూపాయల విలువైన అటవీ ఖనిజ సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే కుట్రలో భాగంగానే నక్సలైట్లను, ఆదివాసీలను నిర్మూలించాలనే మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ నాయకులు అన్నారు. ఆపరేషన్ కగార్ పేరిట మోడీ ప్రభుత్వం ఆదివాసీలను, మావోయిస్టులను సజీవంగా పట్టుకొని కాల్చి చంపడం, మానవ హననానికి పాల్పడటాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ నిరసనలు ప్రకటించిన నేపథ్యంలో సోమవారం ఆలేరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లజెండాలతో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్. జనార్ధన్ లు మాట్లాడుతూ దేశ ప్రజలకు అన్యాయం చేసే బీజేపీ మోడీ విధానాలను తీవ్రంగా ఖండించారు. నక్సలైట్లను నిర్మూలించాలనడం అంటే దేశ ప్రజలకు స్వేచ్ఛను హరించడం, దేశ సంపదను కార్పొరేట్ దోపిడీకి ఆపాదించడమే అన్నారు. ఉగ్రవాదం, నక్సలిజం పాలకుల విధానాల మూలంగా ఎదుగుతుందని, ప్రజలు ఈ విషయంలో చైతన్యం పొందాలని సూచించారు. బీజేపీ హయాంలో ఉగ్రదాడులు పెరిగిన వాస్తవాన్ని యువత గుర్తించాలని కోరారు. దేశంలో సమానత్వ సమాజ నిర్మాణానికి నక్సలైట్లు ఒక అడ్డుపడుతున్నారని భావించి వారిపై ఆపరేషన్లు జరిపిస్తున్నారని విమర్శించారు. ప్రజల తిరుగుబాటుతో మోడీ పాలన కూలదొర్లడం అనివార్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, పీఓడబ్ల్యూయూ జిల్లా అధ్యక్షులు ఆర్. సీత, ఏఐకేఎంఎస్




జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఉపాధ్యక్షులు చిర్ బోయిన రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడీ కుమార్, సాంస్కృతిక సంఘాల నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, గడ్డం మంకయ్య, తమ్మడి అంజయ్య, పంజాల మురళి, కల్లెపు చంద్రయ్య, కొమ్మిడి గోపాల్ రెడ్డి, మహిళా సంఘాల నాయకురాలు గడ్డం లక్ష్మి ముత్తమ్మ, కొమ్మిడి లత ప్రజాసంఘాల నాయకులు చింతకింది సిద్ధులు, చిట్టిమల్ల కృష్ణ, ఇక్కిరి సంపత్, కాలే అంకయ్య తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు వెంటనే చేయాలి: సీపీఎం నాయకులు

## వెలిమినేడు ధాన్యం కొనుగోలు నిలిపివేత

## సమస్యను వెంటనే పరిష్కరిస్తాము అర్ డి ఓ

చిట్యాల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):
ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ధాన్యం



కొనుగోలు కేంద్రాని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడుతూ వారం రోజుల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండ పెట్టి తూర్పర పట్టినాక కూడ తరుగు పేరుతొ క్వింటలకు 2కిలాలు తీసివేస్తూ రైతులకు అన్యాయం చేస్తున్నారు. అకాల వర్షాల వల్ల చేతికి వచ్చిన పంట నష్టపోయే అవకాశం ఉంది కావున వెంటనే కొనుగోలు చేయాలన్నారు. మిల్లుల వద్ద 2,3రోజులు లారీ లు అపి వెంటనే అన్లోడ్ చేయక పోవడంతో లారిలు రావడం లేదు అన్నారు, వెయిటింగ్ చార్జీలు ఇవ్వాలన్నారు. ఈ సమస్యపై చరవాణిలో ఎమ్మార్వో,ఆర్డీవోతో మాట్లాడగా సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకులు నెల్లికంటి నర్సింహా, పంది నరేష్, గ్రామ శాఖ నాయకులు నాతి వెంకటరమయ్య, అరూరి శంబయ్య,దేశబోయిన నర్సింహా,ఆడెపు రమేష్, ఎరుకొండ బసవయ్య,గోలి సాయి కిరణ్,పాపిరెడ్డి,మురళి, వనగంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు

రెంజల్, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ): జాతీయ పశు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా రెంజల్ మండలం కళ్యాపూర్ గ్రామంలో సోమవారం రోజున పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశు



వులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో 444 పశు వులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి విట్టల్ మాట్లాడుతూ పోషకులు పశువులకు గాలుకుంటూ వ్యాధి నివారణ టీకాలు వేయించి పశు వులను కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లండన్‌లో తప్పిపోయిన నిజామాబాద్ జిల్లా రెంజర్ల విద్యార్థి స్పందించిన సీఎంఓ

బాల్కొండ ఆర్ సి, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి): నిజామాబాద్ జిల్లాముప్కాల్ మండలం రెంజర్ల గ్రామం లండన్ లో తప్పిపోయిన తన కుమారుడు నల్ల అనురాగ్ రెడ్డి జాడ వెతికి తెలుసుకుని ఇండియాకు వాపస్ తెప్పించాలని విద్యార్థి తల్లి హరిత ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి, చైర్మన్ తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ అనిల్ ఈరవత్రి కి సోమవారం వినతిపత్రం పంపారు. నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలం రెంజర్ల గ్రామానికి చెందిన అనురాగ్ స్టూడెంట్ వీసాపై జనవరిలో లండన్ కు వెళ్ళాడు. యూకే లోని కార్డిఫ్ ప్రాంతంలో ఈనెల 25న సాయంత్రం నుంచి తన కుమారుడు జాడ తెలియకుండా పోయాడని హరిత తన వినతిపత్రం లో తెలిపారు. వెంటనే స్పందించిన చైర్మన్ తెలంగాణ ఖనిజాభివృద్ధి సంస్థ ఈరవత్రి అనిల్ ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ), జీఏడి ఎన్నారై అధికారులతో మాట్లాడారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఢిల్లీలోని విదేశాంగ శాఖకు, లండన్ లోని ఇండియన్ హై కమీషన్ కు లేఖలు రాశారు.



## లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫార్మ్ ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

రెంజల్, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలం కందకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫార్మ్ ను ధ్వంసం చేసి కాపర్



తీగలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని. కందకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ షేక్ గయానుద్దిన్ రెంజల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై చంద్రమోహన్ తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని లిఫ్ట్ ఇరిగేషన్ ట్రాన్స్ఫార్మ్ పరిశీలించి కాపర్ తీగలను దొంగతనం చేసిన వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వర చర్యలు చేపట్టాలి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 28. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని







నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించే వెంటనే డిస్పోస్ చేయాలని అన్నారు. సోమవారం ప్రజావాణి లో (95)అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో ఆర్డీఓ వీణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

రెంజల్, ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి ): రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు కొత్త చట్టం భూభారతిని రూపొందించడం జరిగిందని ఈ చట్టం పట్ల ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. సోమవారం రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రైతులు విన్నవించిన సమస్యలకు పరిష్కార దిశగా సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ భూభారతి చట్టంపై ప్రజలకు మరియు రైతులకు అవగాహన సదస్సులు ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ చట్టంపై అందరికీ అవగాహన ఉండాలని అధికారులు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమంలో రైతులు ప్రతి విషయం క్షుణ్ణంగా తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పోర్టల్ ద్వారా చట్టంలో ఉన్న వాటిపై అధికారులు అవగాహన కల్పిస్తున్నారని అలాగే పాంప్లెట్లు అన్ని వివరాలు అర్థమయ్యేలా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా రైతులు వారి వారి సమస్యలను కలెక్టర్కు విన్నవించగా సలహాలు సూచనలు చేశారు. భూ సమస్యలకు









పరిష్కారం తాసిల్దార్ జిల్లా కలెక్టర్ పరిధిలోని అయ్యేవిధంగా భూభారాతిలో నియమ నిబంధనలు ఏర్పాటు చేయడం జరిగిందని. ధరణి పోర్టల్ వల్ల పేద ప్రజలు రైతులు ఎంతో నష్టపోయారని ఓ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు తాసిల్దార్,ఆర్డీవో, జిల్లా కలెక్టర్, పోలీస్ స్టేషన్ల,చుట్టూ తిరిగి అలసిపోయారని పేద ప్రజలు ముఖ్యంగా రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. భూభారతి చట్టం వలన రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఈ భూభారతి చట్టంలో రైతుల భూమి ఆక్రమించుకునే హక్కు ఇతరులకు ఎవరికి లేదని అలాగే దీని కోసం భూధార్ కార్డు అనే కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. కేవలం రైతు తన భూమిని అమ్మినప్పుడు మాత్రమే ఇతరుల పేరు పైకి వెళుతుందని అందువల్ల రైతులు ఎలాంటి ఉపయోగాలు అనుమానాలు పెట్టుకోవద్దని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఎమ్మార్వో శ్రావణ్ కుమార్, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, ఎంపీ ఓ రాఫిక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మండల నాయకులు నాగభూషణ్ రెడ్డి, సురేందర్ గౌడ్, సాయిబాబా గౌడ్, సాయి రెడ్డి, ధనుంజయ్,రాములు,బాబు, రాజు, రవి, శ్రీనివాస్, అనిల్, వెంకట్, నర్సన్న,రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 139వ మేడే పోస్టర్ ఆవిష్కరణ

రామారెడ్డి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి): ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా పిలుపు లో





భాగంగా రామారెడ్డి మండల కేంద్రంలో గ్రామపం చాయతీ కార్మికులతో మే-డే పోస్టర్స్ ఆవిష్కరించడ%శ% జరిగింది. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్ మాట్లాడుతూ 1886 కంటే ముందు 18 గంటల నుండి 20 గంటల పని దినాలు ఉండేవి పని గంటలు తగ్గించుకోవడం కొరకు దేశవ్యాప్తంగా ఆనాడు కార్మికులు రోడ్లపైకి వచ్చి తమ నిరసన తెలియజేస్తుంటే ఆనాటి అమెరికా లోని చికాగో నగరంలో ఆనాడు ఉన్న ప్రభుత్వం కార్మికులపై కాల్పులు చేయించడంతో కార్మికులు చనిపోతూ ఒక కార్మికుడు తన చొక్కాను చింపి కారుతున్న రక్తంలో ముంచి ఎగిరేసిన జెండానే ఈ 139.వ మేడే ఎర్రజెండా అన్నారు.ఆరోజు కార్మికులు పోరాడి సాధించి పెట్టిన 8 గంటల పని దినాన్ని మన దేశ ప్రధానిగా ఉన్నటువంటి నరేంద్ర మోడీ 8 గంటల పని దినాన్ని 10 గంటల నుంచి 12 గంటల వరకు పెంచరు అట్లాగే కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేసి 44. చట్టాలను సాధించుకుంటే 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేసి మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చేసి కార్మికులకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా చేస్తున్న నరేంద్ర మోడీని గద్దె దించేందుకు కార్మికులు ఏకం కావాలని కోరారు.

1-మే 2025 నా మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వర్కర్స్ బీడీ కార్మికులు, బీడీ ప్యాకర్స్, బీడీ చార్టర్స్, బట్టి వాళ్ల వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు, కర్షకులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని మే-డే జండా అవిష్కరణ కార్యక్రమన్నీ జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా నాయకులు జి. జమున పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శివరామరాజు, లింబవ్వ, రాజవ్వ, పద్మ, లక్ష్మణ్, భూమియా తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారాన్ని అందుకున్న వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ డాక్టర్ బాలు

కామారెడ్డి టౌన్ ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి న్యూస్: కామారెడ్డివెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ జాతీయ స్థాయి





పురస్కారాన్ని గోదావరిఖని లో కామారెడ్డి రక్తదాతల సమూహ వ్యవస్థాపకుడు,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డ్ గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ కామారెడ్డి,నిజామాబాద్ జిల్లాలో తలసేమియా వ్యాధితో 200 ల మంది బాధపడుతున్నారని వారు చికిత్స నిమిత్తమై హైదరాబాద్ నిజామాబాద్ కు వెళ్లడం జరుగుతుందని వారి ప్రాణాలను కాపాడాలంటే 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం అని వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాలులను ఏర్పాటు చేసి 2500 ల యూనిట్ల రక్తాన్ని సేకరించి అందజేసినందుకు గాను ఈ పురస్కారాన్ని అందజేయడం జరిగిందని ఈ సంస్థ నిర్వాహకులు డాక్టర్ సురభి శ్రీధర్ సహకరిస్తున్న రక్తదాతలకు మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# భూభారతి చట్టంపై అవగాహన సదస్సు :జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

బాన్సువాడ టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 28: ఏప్రిల్ 14 ,2025 నుండి మీ సేవా కేంద్రంలో భూ సమస్యలపై దరఖాస్తు సమర్పిస్తే భూ భారతి చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా సోమవారం నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో, మహమ్మద్నగర్ రైతువేదికలో, బాన్సువాడ రెడ్డి సంఘంలో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని . చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో భూ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి%ష్ట్ర%లో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు



చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డుల జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. గతంలో ధరణిలో అప్పీలు కు ఆస్కారం లేనందున సివిల్ కోర్టుకు వెళ్ళవలసి ఉండేదని, ప్రస్తుతం తహసీల్దార్ ఇచ్చిన తీర్పులో అభ్యంతరం ఉంటే ఆర్డీఓ కు, ఆర్డీఓ తీర్పులో అభ్యంతరం ఉంటే కలెక్టర్ కు అప్పీలు. చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. హక్కుల రికార్డుల్లో ఉన్న వ్యక్తి లైసెన్సు గల సర్వేయర్ తో భూమి సర్వే చేయించుకొని మ్యాప్ తయారు చేయించుకున్నట్లయితే మండల సర్వేయర్ సరి చూసిన తర్వాత తహసీల్దార్ పాసుపుస్తమలో సర్వే మ్యాప్ ను ఉంచడం జరుగుతుందన్నారు. ఏ మైన భూ సమస్య ఉంటే సదరు పార్టీలకు నోటీసులు జారీ చేయాలని ఎవిడెన్స్ రికార్డు చేయాలనీ స్పీకింగ్ ఆర్డర్స్ స్పష్టమైన రీమార్కులతో నమోదు చేయాలని తెలిపారు. ప్రస్తుతం మీ



సేవలో దరఖాస్తు పెడితే భూ భారతి చట్ట ప్రకారం విచారణ చేపట్టి నిర్ణీత సమయంలోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలపై విచారణ చేసి స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. భూ భారతి చట్టం లింగంపేట్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు జరుగుచున్నదని తెలిపారు. ప్రజలందరూ భూ భారతి పై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. నిజాం సాగర్ లో జరిగిన రైతు సదస్సులో జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ, గడిచిన కాలంలో భూమి కోసం పోరాటాలు జరిగాయని వివరించారు. భూముల వివరాలు కాగితాలపై ఒక లెక్క, ఫిజికల్ గా మరో లెక్క ఉండేవన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు. జియో ట్యాగింగ్ చేసి భూదార్ కార్డ్ జారీచేయడం జరుగుతుందని తెలిపారు. సాధాబైనామా దరఖాస్తులను పరిశీలించి విచారణా చేసి న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణీ వలన రైతుల ప్రాణాలు పోయాయని తెలిపారు. ఎవరి భూమి వారికే చెందడానికి భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని వివరించారు. కొత్త చట్టాన్ని ప్రతీ ఒక్కరు అవగాహన కల్పించుకోవాలని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జుక్కల్ నియోజక వర్గంలో దళారుల ప్రమేయం ఉండకూడదని, అలా చేసిన పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ ను కోరారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరగకూడదని పేర్కొన్నారు. ఆయా అవగాహన సదస్సులలో పలువురు రైతులు ప్రసంగించారు. అంతకుముందు చట్టం పై రూపొందించిన వివరాలను ఆయా తహసీల్దార్లు వివరించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు భూ భారతి పై రూపొందించిన వీడియో ప్రదర్శించారు. ఈ సదస్సులో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్, బాన్సువాడ మున్సిపల్ కమీషనర్ శ్రీహరి, ఆయా మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు, పలువురు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# అండర్ బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**కొమురవెల్లి, ఏప్రిల్ 29,(ప్రజాజ్యోతి)**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రజలు సొంత గ్రామాలకు వెళ్లే వారు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కొమురవెల్లి మండల ఎస్సై లింగంపల్లి రాజు అన్నారు.కొమురవెల్లి మండల పరిధిలో జరిగే చోరీల పట్ల ప్రజలు మరియు మల్లన్న భక్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు.తిమ్మారెడ్డి పల్లి కామన్ వద్ద అలాగే కొమురవెల్లి హైవే కామన్ వద్ద కొత్తగా నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జిల వద్ద ప్రజలు చాలా జాగ్రత్తగా వహించి అప్రమత్తంగా ఉండాలి అలాగే ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు తమ కాలనీలలో సంచరించినట్లయితే వెంటనే వారి వివరాలు స్థానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. దూరప్రాంతాలకు అలాగే తీర్థ యాత్రలకు వెళ్లే వారు వారి వివరాలను పోలీసులకు అందించినట్లయితే ఆ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెల్లిన వారి ఇళ్లపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.తమ విలువైన వస్తువులను ఇంట్లో పెట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలని తెలిపారు. అలాగే వీలైనంత మట్టుకు టైమర్‌తో కూడిన లైట్లను మరియు సిసి కెమెరాలను ఇంటి వద్ద అమర్చుకోవాలనీ హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందని తెలిపారు.అనుమానాస్పదంగా, గుర్తుతెలియని వ్యక్తుల కదలికలపై అనుమానం వస్తే వెంటనే డయల్ 100 కు లేదా మండల స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

**చిన్నకోదూర్, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తులర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిషర్మెన్ మాట్లాడుతూ.జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగినఉగ్రవాద దాడిలో అమరులైన వారికి కొవ్వత్తులతో



ర్యాలీనిర్వహించి,అనంతరంఘనంగానివాళులర్పించారు. జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రవాదదాడినితీవ్రంగాఖండిస్తున్నామన్నారు. ఈ ఘటన ను పిరికిపందచర్యగాఅభివర్ణించారు.సమయంలో పార్టీలను, పార్టీ సిద్ధాంతాలను పక్కన పెట్టి దేశంకోసంపనిచేయాలి అన్నారు. దేశంలోని140కోట్ల. మందిఏకతాటిపైఉండిఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని అన్నారు. ఇలాంటి కిరాతక చర్యలకు భారత ప్రజల సమైక్యతను, ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవని హెచ్చరిం చారు. ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలకు తెలంగాణ ప్రజల తరపున ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండు వెంకటేష్, ఓబీసీ ప్రధాన కార్యదర్శి కర్ణాకర్, గ్రామ అధ్యక్షుడు గుడిమల్ల మల్లేశం, మిట్టపల్లి మహేష్, కొలన్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాట్లపల్లిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జగదేవపూర్: ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి)

జగదేవపుర్ మండలంలోని చాట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009- 2010 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 15 సంవత్సరాల క్రితం కలిసిన విద్యార్థులంతా తిరిగి తాము చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ద్వారా కలుసుకోవడం ఆనందంగా ఉందని విద్యార్థులంతా సంతోషం వ్యక్తం చేశారు పాఠశాల



దశలో తాము చదువుకున్న పాఠశాలను ఆడిన ఆటలను మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశలో కలుసుకున్న తామంతా తిరిగి చాలా కాలం తర్వాత ఒక్కొక్కరు ఒక్కొక్క స్థాయికి ఎదిగి కలుసుకోవడం సంతోషాన్నిచ్చిందని తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో 2009 10 బ్యాచ్ విద్యార్థులు కళ్యాణి ,మమత, పవిత్ర కళ్యాణి ,శ్యామల భూముల రాజు ,ప్రకాష్ ఈదులు, కృష్ణ ,రమేష్ ,నాగరాజు , ప్రశాంత్, శ్రీను,పరిశరాములు, రాజు కృష్ణ,ఉపాధ్యాయులు బాల కృష్ణ రెడ్డి, బాపు రెడ్డి, మల్లేశం , దర్గయ్య , నర్సింలు , దేశాయి రెడ్డి,సత్యనారాయణ ,నరసింహారెడ్డి , నాగేష్,పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.
అంగరంగ వైభవంగా శ్రీ లలితా సేవా సమితి 28వ వార్షికోత్సవ వేడుకలు.

# అప్పుల బాధ తాళలేక పారిశుద్ధ్య కార్మికుడు ఆత్మహత్య.

వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 28:

వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు ముల్కశేకులు (55) వెల్దుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. అప్పుల భారం పెరగడంతో తరచూ తాగి ఇంట్లో గొడవలు కావడంతో మనస్థాపం చెందిన శేకులు, సోమవారం తెల్లవారుజామున గ్రామంలోని పాత గ్రామపంచాయతీ భవనంలో గల చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ముల్కశేకులు కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని కన్నీటి పర్వతమై విలపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ మార్చురికి తరలించారు. మృతుడికి భార్య సునీత ఇద్దరు కుమారులు ఉన్నారు.



# వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవ సభ సక్సెస్

- కొత్తగూడెం నుంచి భారీగా తరలివచ్చిన అందరికీ అభినందనలు
- కొత్తగూడెం గడ్డ... బి ఆర్ఎస్ అడ్డ.
- నిరూపించిన బిఆర్ఎస్ శ్రేణులు.
- బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు

కొత్తగూడెం(కలెక్టర్), ఏప్రిల్ 28,ప్రజా జ్యోతి :

బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు సోమవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. వనమా వెంకటేశ్వరరావు 40 సంవత్సరాలు కాలంగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి నాలుగు సార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా పదవులు నిర్వహించడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటిత ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండటమే కాక, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మనల్ని పొందిన మహా వ్యక్తి అని కొనియాడారు.గత నాలుగు రోజులుగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ గ్రామాన పర్యటించి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభలకు హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. భారత దేశ చరిత్ర లోనే కనివిని ఎరుగని రీతిలో సభ విజయవంతమయిందని



పేర్కొన్నారు. తన నలబై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇలాంటి సభ ను చూడలేదని, నభూతో న భవిష్యత్ అన్న రీతిలో ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి రావడం ఆనందంగా ఉందన్నారు. ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి తిరుగులేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ పార్టీలని బొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు. కొత్తగూడెం నియోజక వర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం హర్షణీయమన్నారు.. నా పై ఎంతో నమ్మకం, విశ్వాసం తో సభకు వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని పేర్కొన్నారు. నియోజక వర్గంలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసినా బయటపడేది లేదని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ కే టి ఆర్ నేతృత్వంలో కష్టపడి పని చేసి కొత్తగూడెం నియోజక వర్గంలో పార్టీని పునర్వైభవం దిశగా తీసుకు వస్తాం. వరంగల్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సహకరించిన కొత్తగూడెం గులాబీ శ్రేణులకు, ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు.

# భూ భారతి చట్టం రైతు చుట్టం..

## రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఎల్కతుర్తి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):

భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ అవుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బోనస్ రూ.500 చెల్లిస్తున్నామన్నారు. ధరణి కెసిఆర్ కుటుంబ చట్టమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విమర్శించారు. రాత్రికి రాత్రి చట్టాన్ని తెచ్చారని ఎద్దేవా చేశారు. మేధావులతో




రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఎల్కతుర్తి లోని ఓ ప్రైవేట్ అతిథి గృహంలో సోమవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సామాన్య కోరిక మేరకు అంబేద్కర్ జయంతి రోజున చట్టాన్ని తీసుకువచ్చామని మంత్రి గుర్తు చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మండలం పైలట్ ప్రాజెక్టు ఎంపిక చేసి అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో 2007లో గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తే కెసిఆర్ పదేళ్ల కాలంలో దానిని పట్టించుకున్న పాపాన పోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదన్నారు. 431 కోట్లతో కాలువలను తవ్వించామని గుర్తు చేశారు. రైతులకు ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే ఖాతాలో వేస్తున్నామని తెలిపారు. సన్న వడ్లకు చర్చించి ఈ చట్టాన్ని రూపొందించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ధరణిలో పాస్బుక్ ను సవరించుకునే అవకాశం లేదని హనుమకొండ కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు. భూభారతిలో ఈ అంశాన్ని పొందుపరిచారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఒడితల ప్రణయ్ బాబు, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్ లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, ఎమ్మార్వో జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, సీనియర్ నాయకులు డాక్టర్ రమేష్ బాబు, గోలి రాజేశ్వరరావు, సుకినే సంతాజి, గొడిశాల అర్జున్ గౌడ్, గూడెల్లి నవీన్, ముప్పు మహేందర్, అంబల శ్రీకాంత్ (బక్కి) తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం..

**సహకరించిన నల్గొండ జిల్లా నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు**

**రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి**

**అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు**


**కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారు**

**తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటరు**

**దేవరకొండ మాజీ శాసనసభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి )

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేసిన నల్గొండ జిల్లా నాయకులు, కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ



నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గారు పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం దేవరకొండ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి అని ఆయన తెలిపారు .కేసీఆర్ వచ్చి నిలదీస్తడు అనగానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టింది అని ఆయన అన్నారు.అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు అని ఆయన అన్నారు.సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 20,25 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయిన కాలినడకన సభకు చేరిన బిఆర్ఎస్ శ్రేణులు అని ఆయన తెలిపారు .అన్ని దారుల్లో వచ్చే వాహనాలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ట్రాఫిక్ జాం పేరిట సాక్షాత్తు పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపారు అని ఆయన తెలిపారు.
ఆర్టీవో అధికారులను అడుగడుగునా పెట్టి వాహనాలు చెక్ చేయించారు అని ఆయన అన్నారు.స్కూల్ బస్సులు అద్దెకు ఇచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేశారు అని ఆయన అన్నారు.బిఆర్ఎస్ సభను ఎలాగైనా అడ్డుకోవాలని దుష్టపన్నాగాన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది, సహాయ నిరాకరణ చేసి సభను ఫెయిల్ చేసే కుట్ర చేసింది అని ఆయన తెలిపారు.సభకు వచ్చే అన్ని రహదారులను దిగ్బంధం చేసి సంకుచిత బుద్ధిని మరోసారి కాంగ్రెస్ బయట పెట్టుకున్నది అని ఆయన తెలిపారు.అయినా కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారు అని ఆయన అన్నారు. తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారు అని ఆయన అన్నారు.ఇది ఆరంభం మాత్రమే, ప్రజలను నమ్మించి నయవంచన చేసిన మీ మోసపూరిత వైఖరికి చరమగీతం పాడే సమయం ఆసన్నమైనది అని ఆయన అన్నారు.సభను విజయవంతం చేసిన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, టీవీల్లో లక్షల సంఖ్యలో వీక్షించిన నల్గొండ జిల్లా బిడ్డలకు మరొక్కసారి ఆయన ధన్యవాదాలు తెలిపారు.విలేకరుల సమావేశంలో గాజుల ఆంజనేయులు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,నీల రవికుమార్, వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

# వేలూరు సోమనాథేశ్వరాలయంలో 1204వ చండీయాగం

**వెల్దుర్తి, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 28:**

శ్రీ లలితా సేవా సమితి తూప్రాన్ వారి 28 వ వార్షికోత్సవ సందర్భంగా వేలూరు గ్రామంలోని శ్రీ సోమనాథేశ్వరాలయంలో 1204 వ చండీయాగం నిర్వహించడం జరిగిందని దేవీ ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ





తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1997 లో శ్రీ లలితా సేవా సమితి ఆధ్వర్యంలో మొదటి చండీయాగాన్ని వర్గల్ మండలం వేలూరు గ్రామంలోని సోమయాజుల రవీంద్ర శర్మ పూర్వీకుల చే ప్రతిష్ఠించ బడిన శ్రీ సోమనాథేశ్వరాలయం లో నిర్వహించబడిందని, మళ్ళీ 28 సంవత్సరాల తరువాత ఇప్పుడు అదే చోట 1204 వ చండీయాగం నిర్వహించడం జరిగిందని శ్రీ లలితా సేవా సమితి వ్యవస్థాపకులు అన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో కొలువైన శ్రీ సోమనాథేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకం, శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి సింధూర విలేపనం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

# దత్తగిరిలో మహా రుద్రయాగం ప్రారంభం

## పీడ విముక్తి అయ్యేంతవరకు యజ్ఞం మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి

జహీరాబాద్, ఏప్రిల్ 28( ప్రజా జ్యోతి న్యూస్)

దేశాన్ని పట్టి పీడిస్తున్న దుష్ట శక్తుల నుండి విముక్తి కలిగించాలని కోరుతూ మహా రుద్రయాగాన్ని ప్రారంభించినట్లు దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి





మహా మండలేశ్వర్ డాక్టర్ 1008 సిద్దేశ్వరానందగిరి మహారాజ్, వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్ తెలిపారు. సోమవారం వేద మంత్రోచ్చారణల మధ్య వైదిక పాఠశాల విద్యార్థులు ఈ మహా రుద్రయాగ క్రతువును ప్రారంభించారు. గణపతి పూజ, గోపూజ, యాగశాల ప్రవేశం, అనంతరం ఉదయం 10:30గంటలకు ప్రారంభమైన యాగం మధ్యాహ్నం 12 గంటలకు పూర్ణాహుతితో ముగిసింది. ప్రతిరోజు యజ్ఞం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. దేశానికి దుష్ట శక్తుల నుండి విముక్తి లభించే వరకు రుద్ర యజ్ఞం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఝరాసంగం ఎస్సై నరేష్ పాల్గొని పూర్ణాహుతి చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు హాజరయ్యారు.

# ఇసుక రీచ్‌లో హద్దులు ఏర్పాటు

**నాగారం ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి.**

నాగారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం రెవెన్యూ శివారులో బిక్కేరు వాగులు లో మన ఇసుక మన వాహనం పాలసీ లో హద్దులు దాటి ఇసుకను తోడుతున్నారని శనివారం పర్మిషన్ ఒకచోట ఎత్తేది మరోచోట అనే కథనం



వార్తాపత్రికల్లో రావడంతో సోమవారం స్థానిక తహసిల్దార్ బ్రహ్మయ్య డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ప్రకాష్ ఆధ్వర్యంలో భిక్కేరు వాగులో సర్వే చేసి జాజిరెడ్డిగూడెం నాగారం మండల ల మధ్య హద్దులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. విచారణలో హద్దులు దాటి ఇసుక ఎత్తినట్లుగా నిర్ధారణ అయిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల రైతులు వాదోపవాదాలకు దిగినట్లుగా సమాచారం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి హద్దులు దాటి ఇసుక తోడుతున్న వారిని అక్కడ నుండి పంపించేశారు. ఇసుక రీచ్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఆర్వో రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే హద్దులు దాటి ఇసుకను ఎత్తారని రైతులు ఆరోపిస్తున్నారు. హద్దులు నిర్వహించారు సరే నిర్లక్ష్యంగా విధులు నిర్వహించిన ఎస్ ఆర్ ఓ పై చర్యలు ఏవని రైతుల ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మన ఇసుక మన పాలసీ ద్వారా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్యలో ఇసుక రవాణా జరగాలి కానీ ఎస్ ఆర్ ఓ నిర్లక్ష్యంతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక రవాణా జరగడం గమనార్హం. జిల్లా అధికార స్పందించి మన ఇసుక మన పాలసీ ని పటిష్టం చేయాలని రైతుల కోరారు. వారి వెంట ఆర్ ఐ అల్లావుద్దీన్ సర్వేయర్ సాయి కృష్ణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ జిల్లా ప్రజల ప్రాణాలకు అండగా యువశక్తి ఫౌండేషన్

- క్యాన్సర్‌తో బాధపడుతున్న అంజయ్యకు అండ
- మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన మోహన్




పరిగి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) : వికారాబాద్ జిల్లా పరిగి మండలానికి చెందిన వెంకటమ్మ పాలమూరు జిల్లా నేహాషాయిన్ హాస్పిటల్‌లో అడ్మిట్ అవ్వడం జరిగింది. రక్తకణాలు పడిపోవడంతో డాక్టర్స్ వెంటనే బ్లడ్ ఎక్కించాలి అనడంతో ఉమ్మడి పాలమూరు జిల్లా బ్లడ్ బ్యాంకు లలో అరుదుగా దొరికే ఎబి పాజిటివ్ బ్లడ్ దొరకకపోవడంతో అందోళనలో పడ్డ కుటుంబ సభ్యులు స్థానికుల సమాచారం మేరకు యువశక్తి ఫౌండేషన్ ని ఆశ్రయించారు. మానవత్వంతో స్పందించిన యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు ఫౌండేషన్ మెంబెర్ అయినటువంటి మోహన్ తో రక్తదానం చేసి వెంకటమ్మ ప్రాణాలకు అండగా నిలబడటం జరిగింది. కొన్ని నిమిషంలోనే బ్లడ్ అరెంజ్ చేయడం కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ కి అలాగే మోహన్ కి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. క్యాన్సర్ తో బాధపడుతున్న వెంకటమ్మ కు ప్రతిసారి యువశక్తి ఫౌండేషన్ బ్లడ్ ఏర్పాటు చేస్తామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, మోహన్ , శివకుమార్, మోహన్ కుమార్,లక్ష్మి పాల్గొన్నారు.

## పీఆర్టీయు మాజీ అధ్యక్షులు కావలి శ్రీశైలం సేవలు అభినందనీయం

### మండల విద్యాధికారి ఏం గోపాల్



పరిగి, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి) : వికారాబాద్ జిల్లా విద్యాశాఖ, జిల్లా శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరులో ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ అధ్యక్షతనలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో పీఆర్టీయు పరిగి మండల మాజీ అధ్యక్షులు కావలి శ్రీశైలం విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకములు, పెన్నులు, పెన్సిళ్లు అలాగే అరటి పండ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి పరిగి మండల విద్యాధికారి ఏం గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు అందించిన పరిగి మండలం మాజీ అధ్యక్షులు కావలి శ్రీశైలం ను ఈ సందర్భంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కావలి శ్రీశైలం మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ విద్యార్థులను ప్రోత్సహిస్తూ సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నందుకు అభినందించారు. అదేవిధంగా ఆహ్వానించినందుకు ధన్యవాదములు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ను, కళలు, క్రాఫ్ట్ డిజైనింగ్, పువ్వులు ఎడ్లబండ్లు అలంకరణ వస్తువులను చూసి విద్యార్థులను అభినందిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్ మెంటర్ హనుమంతు, మిట్ట కోడూరు గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్, మాజీ ఎంపిటిసి జహీరాబీ జహంగీర్, అధ్యాపకులు, ఏ కృష్ణయ్య, ఎమ్మార్సీ సిబ్బంది శ్రీశైలం, మహిళా సంఘం అధ్యక్షురాలు అనిత మహిళా సంఘం బుక్ కీపర్ రాములమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేరెంట్' పెట్ ఫుడ్‌ను విడుదల చేసిన న్యూట్రిషన్

### – ఆర్థిక సంవత్సరం 2026 నాటికి హైదరాబాద్‌లోని వర్గల్‌లో అత్యాధునిక తయారీ




శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): పెంపుడు జంతువుల సంరక్షణ కోసం సమగ్ర పరిష్కారాలను అందించే స్టార్టప్ అయిన న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి, పెంపుడు జంతువులకు వాటి వయసుకు తగ్గ నిర్దిష్టమైన ఆరోగ్యకరమైన పోషణను అందించే 'పేరెంట్' పెంపుడు జంతువుల ఆహారాన్ని విడుదల చేసినట్లు వెల్లడించింది. పెంపుడు జంతువుల పోషణ, ఆరోగ్యం,సంరక్షణను ముందుకు తీసుకెళ్లడంలో ఒక ముఖ్యమైన ముందడుగును ఈ ఆవిష్కరణ సూచిస్తుంది,భారతదేశంలో పెరుగుతున్న పెంపుడు జంతువుల సంరక్షణ పరిశ్రమలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి యొక్క నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ఈ సందర్భంగా న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి వ్యవస్థాపకుడు మరియు సీఈఓ ప్రహర్ష చెరుకురి మాట్లాడుతూ...న్యూట్రిషన్ ఎన్ఎక్స్‌టి వద్ద,పెంపుడు జంతువులు ఆరోగ్యంగా, సంతోషంగా,ఎక్కువ కాలం జీవించేలా ప్రపంచాన్ని తీర్చిదిద్దడమే మా లక్ష్యం. భారతదేశంలో, వివిధ జీవిత దశలలో పెంపుడు జంతువులకు నిర్దిష్ట పోషక అవసరాలను అందిస్తూ పెంపుడు జంతువులను లక్ష్యంగా చేసుకుని ఆహారాన్ని అందించడానికి రూపొందించిన ఉత్పత్తుల కొరత ఉంది. మా జంతు పోషకాహార నిపుణులు,పశువైద్యుల బృందం భారతదేశంలో పెంపుడు జంతువుల ఆహార మార్కెట్‌ను విప్లవాత్మకంగా మార్చనుంది. 'పేరెంట్' విడుదలతో, ఉత్తమ పరిష్కారాలతో పెంపుడు జంతువుల తల్లిదండ్రులు తమ పెట్స్‌ను శక్తివంతం చేయడానికి మేము పోషక శాస్త్రాన్ని హృదయపూర్వక ఆవిష్కరణతో మిళితం చేస్తున్నాము. మా శ్రేణి ప్రస్తుతం థాయిలాండ్‌లోని ఎఫ్ డి ఏ, జి ఎం పి సర్టిఫైడ్ సౌకర్యంలో మా భాగస్వాముల వద్ద తయారు చేయబడుతోంది. తెలంగాణలోని హైదరాబాద్‌లోని వర్గల్ వద్ద ఎఫ్ డి ఏ ప్రమాణాలకు అనుగుణంగా మా స్వంత అత్యాధునిక తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నాము, 2026 ఆర్థిక సంవత్సరం నాటికి 10 మిలియన్ యు ఎస్ డి (సుమారు రూ. 84 కోట్లు) పెట్టుబడితో సంవత్సరానికి 40,000 టన్నుల పెంపుడు జంతువుల ఆహారాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యంతో పనిచేయనున్నాము అని అన్నారు. న్యూట్రిషన్ ఎన్ ఎక్స్ టి సహ వ్యవస్థాపకుడు మరియు చీఫ్ మెంటర్ అయిన డాక్టర్ వెంకట ధర్మేంద్ర బొప్పన, వెటర్నరీ సైన్స్‌లో పీహెచ్‌డీ, వెటర్నరీ ఇమ్యునాలజీ, ఇన్ఫెక్షియస్ డిసీజెస్‌పై పరిశోధనలు చేయటం ద్వారా 25 సంవత్సరాల విస్తృత అనుభవం కలిగి ఉన్నారు. ప్రస్తుతం అమెరికాలో యానిమల్ హాస్పిటల్స్ చైన్ ను నిర్వహిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ "పెంపుడు జంతువులను తమ వద్ద ఉంచుకోవడంతో పాటుగా వాటిని కుటుంబ సభ్యులుగా చూసుకోవడం పెరుగుతున్న ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. భారతదేశంలో చాలా మంది పెంపుడు జంతువుల తల్లిదండ్రులు తమ పెంపుడు జంతువుల జీవితంలోని వివిధ దశలలో తగిన పోషకాహారాన్ని అందించే ఉత్పత్తులను కనుగొనడంలో ఇబ్బంది పడుతున్నారు. పేరెంట్ పెంపుడు జంతువుల ఆహారంతో, మా ప్రయాణంలోని మొదటి దశలో పెంపుడు జంతువుల జీవితచక్రంలోని ప్రతి దశకు ఆరోగ్యకరమైన పెంపుడు జంతువుల పోషణను అందించడం ద్వారా ఈ అంతరాన్ని తగ్గించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. తదుపరి దశలో పెంపుడు జంతువులకు వివిధ ఆరోగ్య పరిస్థితులకు అనుకూలీకరించిన పరిష్కారాలను పరిచయం చేస్తాము, పెంపుడు జంతువుల లక్ష్య పోషకాహార అవసరాలకు విస్తృత శ్రేణి పరిష్కారాలను అందిస్తాము అని అన్నారు.

## హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళి





శేరిలింగంపల్లి, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి) : కాశ్మీర్ పహాల్గాం లోని ఉగ్రవాదుల దాడిలో అమరులైన పర్యాటకులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. హిందూ జాగృతి లింగంపల్లి ఆధ్వర్యంలో పహల్గాం మృతులకు ఘన నివాళులు అర్పించారు. గోపినగర్ హనుమాన్ దేవాలయం నుండి.. చందానగర్ శ్రీదేవి థియేటర్ వద్ద నుండి.. పీజేఆర్ స్టేడియం నుండి వేరువేరుగా ప్రారంభమైన మూడు శాంతి ర్యాలీలు బిహెచ్ఇఎల్ చౌరస్తా వరకు చేరుకున్నాయి. పెద్ద సంఖ్యలో పాల్గొన్న హిందువులు అక్కడ కొవ్వొత్తులు వెలిగించి 2 నిమిషాలు మౌనం పాటించి పహల్గాం మృతులకు నివాళులు అర్పించారు. ఈ ర్యాలీలో సంఘ్ పరివార్ కార్యకర్తలు,వివిధ పార్టీల నేతలు, పతంజలి యోగ సమితి సభ్యులు,ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని ఉగ్రవాదుల దుశ్చర్యపై మండిపడ్డారు. పాకిస్తాన్ ద్వంద్వ నీతిపై ధ్వజమెత్తారు. హిందువా కాదా అని తెల్చుకొని మరి కాల్చి చంపడం అమానుషమని అన్నారు. హిందూ దేశంలో హిందువులకే రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న పశ్చిమ బెంగాల్లో హిందువులను తమ స్వస్థలాల నుండి తరిమి కొట్టారని.. ఈరోజు కాశ్మీర్ లోని పహాల్గంలో ఏకంగా పేర్లు అడిగి, కల్మా చదివించి, దుస్తులు విప్పదీసి మరి హిందువులపై దాడి చేయడాన్ని ప్రపంచం మొత్తం చూసిందని వాపోయారు. సమాజంలోని ప్రతి వర్గం వారు ఈ దుశ్చర్యను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాకిస్తాన్ కు తగిన గుణపాఠం నేర్పించాలని మళ్లీ భారత్ వైపు కన్నెత్తి చూడకుండా వెన్నులో వణుకు పుట్టించాలని ప్రధాని మోడీకి విజ్ఞప్తి చేశారు.

## కాటి కాపరులకు ఆరోగ్య బీమా కార్డులు ఇవ్వాలి

### – మాల బ్యాగరి కాటి కాపరి సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు –ఎత్తేపు కేశవులు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) : నేడు జగద్గిరిగుట్ట నల్లమల గిరి ప్రసాద్ విజ్ఞాన కేంద్రం (సిపిఐ) కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ మాల బ్యాగరి కాటి కాపరి సంఘం సమావేశం కత్తుల దుర్గయ్యా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు ఏతేపు కేశవులు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకుడు కే.సి.ఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పాలించిన గాని బ్యాగరులకు ఎలాంటి ఉపయోగం లేదు,కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి కాస్త పడితే కనీస గౌరవం కూడా దక్కలేదని వాపోయారు. ఎలాంటి రోగాలొచ్చిన శవాలనైనా మేము ఖననం చేస్తామని, విషవాయువులు పీల్చి మాకు జబ్బులు వస్తె హాస్పిటల్ బిల్లులు కట్టాలంటే మా జేబులకు చిల్లులు పడుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బ్యాగరి పని చేసే వారినీ గుర్తించి ఇల్లు లేని వారికి బేషరతుగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని,ప్రతి ఒక్కరికి ఆరోగ్య శ్రీతో సంబంధం లేకుండా స్పెషల్ ఆరోగ్య బీమా కార్డులు కుటుంబమందరికి వర్తించేలా ఇవ్వాలని కాటి కాపరుల పిల్లల చదువులకు రాయితిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నగర్ కార్యదర్శి శ్రీను, రాష్ట్ర నాయకులు వెంకట స్వామి,పోచయ్య, రవి, లక్ష్మమ్మ, నాగరాజు, జల్లా వెంకటేష్, కొంగరి నరహరి, మోహన్, కత్తుల సోమనాథ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి

### – ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా నాయకులు ఆనంద్



కల్‌ర్, ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి : సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గం సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎన్ ఆనంద్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మేడే ఉత్సవాలను అన్ని నియోజకవర్గాల్లో నిర్వహించాలని పిలుపునిచ్చారు. మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వంట ఆర్పు నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నాటినుండి నేటి వరకి కార్మికులకు అండగా ఏఐటీయూసీ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి దత్తు రెడ్డి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ కార్పొరేషన్ మున్సిపల్ కార్మికుల మహా ధర్నా

### – రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వటానికి హామీ – కార్మికుల–పోరాట ఫలితం ఏ .అశోక్ సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుధ్య మరియు ఇతర కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాల కొరకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉదయం ఐదు గంటల నుండి కార్మికులు విధులు బహిష్కరించి నిరవధికంగా మహాధర్నా నిర్వహించటం జరిగింది. గత రెండు వారాలుగా వేతనాలు మరియు అనేక సమస్యల పరిష్కారం కొరకు కమిషనర్ కలిసి రెండు పర్యాయములు వినతిపత్రం సమర్పించి సమస్యల పరిష్కారం కొరకు సామరస్యంగా చర్చించడం జరిగింది. కమిషనర్ వేతనములు ట్రెజరీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆ ప్రక్రియ ఆలస్యం అయినందువలన వేతనాలు సమయా నికి ఇవ్వలేకపోయామని చెప్పారు. కావున సిఐటియు గా ట్రెజరీల నుంచి కాకుండా జనరల్ ఫండ్ నుంచే వేతనాలు ఇవ్వాలని డిమాండ్తో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ అశోక్ మరియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికుల యొక్క న్యాయమైన సమస్యల పరిష్కారం చేయవలసిన అవసరం కమిషనర్ పై ఉందని తెలియజేశారు. రెండు మాసములుగా జీతాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే జనరల్ ఫండ్ నుంచి ఈరోజే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విధులను బహిష్కరించి చెల్లించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కొంతమంది కార్మికులకు పిఎఫ్ ఎంతో కాలంగా కట్టయ్యి వేతనాలు వస్తున్నప్పటికీ గత నాలుగు ఐదు మాసాలుగా పిఎఫ్ సమస్యలను ఎత్తిచూపుతూ వారికి వేతనాలు చెల్లించటం లేదు . ఇంతకాలం ఏ విధంగా వారికి వేతనాలు చెల్లించారనీ ప్రశ్నించారు. ఇది పచ్చి దుర్మార్గమన్నారు వెంటనే వీరి యొక్క పిఎఫ్ ఖాతాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేసి వారి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా కార్మికుల పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురైనప్పుడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ,వారికి భద్రత చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదాలలో దెబ్బలు తగిలి విధులు నిర్వహించలేని కార్మికులకు ఆ రోజులన్నిటికీ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వేసవి అయినందువలన కార్మికులు మండుటెండలో పనిచేస్తున్నారని వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా జిహెచ్ఎంసిలో అమలవుతున్న విధంగా పని గంటలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . మధ్యాహ్నం12 గంటలకల్లా పని బంద్ పెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇంతవరకు సక్రమమైన పద్ధతిలో వారాంతపు సెలవులను అమలు చేయట్లేదు అని కచ్చితంగా వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లుగా పని చేస్తున్న స్తున్న కార్మికులకు డ్రైవర్ వేతనం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నిసార్లు విన్నవించిన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ ఆదేశాలతో మేనేజర్ పవన్ కుమార్ ధర్నా ఉద్దేశించి డిమాండ్స్ పరిష్కారం కోసం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. వేతనాలు ట్రెజరీ ద్వారా కాకుండా జనరల్ ఫండ్ నుంచి ఇస్తామని హామీ ఇచ్చారు. సాధ్యమైనంత వరకు ఈరోజు సాయంత్రం కి ఒక నెల వేతనం వేస్తామని లేనిపక్షంలో మే రెండవ తేదీ రెండు మాసాలు పెండింగ్ వేతనం కార్మికుల అకౌంట్స్ లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారం పది రోజుల్లో కార్మికులకు ఐడి కార్డ్స్ తయారుచేసి ఇస్తామన్నారు. మిగిలిన అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు కార్మికులతో చర్చించి రెండో తేదీ కల్లా రెండు నెలల వేతనం ఇవ్వకుంటే మరల మూడవ తేదీ నుంచి విధులు బహిష్కరించి కార్మికులందరూ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నాయకులు యేసు రత్నం, జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, మున్సిపల్ రంగం నాయకులు హరినాథ్, మండల నాయకులు పి శ్రీనివాస్ ధర్నాలో పాల్గొని వారి యొక్క సంఘీభావం తెలియజేశారు. ధర్నా ఉద్దేశించి ప్రగతినగర్ మూడో డివిజన్ మాజీ కార్పొరేటర్ బి వెంకట రామయ్య, సిఐటియు సీనియర్ నాయకులు జి వెంకటరాజ్యం వారి యొక్క సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పి పెంటయ్య నాయకులు నరసింహ శ్రీను నరసమ్మ పుష్పమ్మ నారాయణ మనీ మహిపాల్ వెంకన్న మద్దిలేటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో భారతీయ విద్యార్థులకు తాత్కాలిక ఊరట

### డాక్టర్ స్వామి కన్సల్టెన్సీ



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి : అమెరికా ప్రభుత్వం ఇటీవల 133 అంతర్జాతీయ విద్యార్థుల విద్యా వీసాలను మరియు ఎస్ఇవిఐఎస్ స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టం రికార్డులను పునరుద్ధరించినట్లు అధికారికంగా ప్రకటించింది. వీరిలో భారీ సంఖ్యలో భారతీయ విద్యార్థులు ఉన్నారు. ఇది గత సంవత్సర చివర్లో చోటుచేసుకున్న వీసా రద్దుల పరిణామం తరువాత వెలుగులోకి వచ్చింది. చిన్నచిన్న నేరాల ఆరోపణలపై, ఇమ్మిగ్రేషన్ అధికారులు విద్యార్థుల వీసాలను రద్దు చేశారు. ఈ నిర్ణయంపై విద్యార్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేయడంతో, ఫెడరల్ కోర్టుల్లో కేసులు దాఖలయ్యాయి. జార్జియా రాష్ట్రంలోని ఫెడరల్ న్యాయమూర్తి, విద్యార్థులకు అనుకూలంగా తాత్కాలిక ఆదేశాలు జారీ చేశారు. వాటి ఆధారంగా విద్యార్థుల రికార్డులు పునరుద్ధరించబడ్డాయి. ఈ చర్యల వల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారు. మిస్సోరీ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్న బంగ్లాదేశ్ విద్యార్థి అంజన్ రాయ్, తన వీసా రద్దు విషయాన్ని గత సంవత్సరం డిసెంబర్‌లో తెలుసుకున్న వెంటనే భయంతో రెండు వారాలు తరగతులకు హాజరు కాలేకపోయాడు. ఇది సరైన న్యాయ ప్రక్రియను పాటించకుండా తీసుకున్న చర్యగా భావిస్తున్నామని ఇమ్మిగ్రేషన్ నిపుణులు వ్యాఖ్యానించారు. సరైన సమీక్ష లేకుండా వీసాలను రద్దు చేయడం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని వారు హెచ్చరించారు. ప్రస్తుతం విద్యార్థులు తమ విద్యను కొనసాగించేందుకు అవకాశం పొందారు. అయితే ఈ నియామకం తాత్కాలికమేనని, భవిష్యత్తులో స్పష్టమైన విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సంఘటన, అమెరికాలోని అంతర్జాతీయ విద్యార్థుల భద్రత, న్యాయ హక్కుల పరిరక్షణ పై కొత్త చర్చలకు దారితీసింది. విద్యార్థులు తమ వీసా స్థితిని నిరంతరం గమనిస్తూ, ఏవైనా అనుమానాలుంటే తమ విద్యా సంస్థల అధికారులతో సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## రైతులెవ్వరికి భూ సమస్యలు రాకూడదనే భూ భారతి చట్టం తెచ్చాం

- భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం
- రైతు వేధిక సదస్సులో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూర్ ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి : రైతులెవ్వరు కూడా భూ సమస్యలపై ఇబ్బందులు పడకూడదనే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి 2025 కొత్త చట్టాన్ని తీసుకు వచ్చిందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రోజు వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానిక రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పి మహేందర్ రెడ్డి లు మాట్లాడుతూ రైతుల భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా శాశ్వత పరిష్కారం చేయాలనే దృఢ సంకల్పంతో భూ భారతి నూతన చట్టాన్ని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజునే కొత్త చట్టాన్ని రైతులకు చుట్టంగా మార్చమన్నారు. కొత్త చట్టం అమలు ద్వారా ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యల పరిష్కారంతోపాటు రిజిస్ట్రేషన్, నిషేధిత భూములు, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామాలు వంటి సేవలు సులభతరం అవుతుందని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా ఉండే విధంగా గ్రామీణ, పట్టణ రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించడం జరిగిందన్నారు. దేశంలోనే అత్యంత విలువలతో కూడిన భూభారతి చట్టానికి తిరుగు లేదు అన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలచుట్టూ తిరగకుండాగ్రామాల్లోకే ప్రజల దగ్గరకు అధికారులు వచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని వివరించారు. అలాగే జిల్లాలో ఉన్న అసైన్మెంట్, సాదా బైనమాలు, పాసు పుస్తకాలలోని సమస్యలను పరిష్కరించేందుకు కొత్త ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహద పడుతుందని పేర్కొన్నారు. ప్రజల భూ సమస్యలు పరిష్కరించిన ట్లయితే ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, రైతు భరోసా ద్వారా లబ్ది పొందుతారనే ముందస్తు ఆలోచనతో ప్రభుత్వం ప్రణాళిక బద్ధమైన చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు. రైతుల సమస్యలను తెలుసు కునేందుకుతహసిల్దార్ కార్యాలయల్లో ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసి అధికారులను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా నెరవేస్తుందని హామీ ఇచ్చారు.

అనంతరం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలలో మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు విద్యుత్ సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. భూ సమస్యలు తీర్చడంలో ప్రజలకు భూభారతి చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రజా పాలనలో ప్రజలేవరు కూడా కార్యాలలో చుట్టూ తిరగకుండానే ప్రజల వద్దకే అధికారులు అన్న ప్రభుత్వ మాటకు తిరుగు లేదన్నారు.

తిను తరాలుగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలనుపరిష్కరించేందుకు ప్రభుత్వం అధికారులకు పూర్తి అధికారం ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని అటవీ భూముల పరిష్కారానికి కొత్త చట్టం ఎంతో దోదపడుతుందని వివరించారు. జిల్లాలో జూన్ 2వ తేదీ నుండి నూతన చట్టం భూభారతి పోర్టల్ ద్వారా భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ రైతులకు వివరించారు.

గతంలో ఉన్న అసైన్మెంట్ కమిటీలను పునర్నిర్మాణానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందని వెల్లడించారు. భూభారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, వైశ్య కార్పొ రేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత,తహశీల్దార్ వెంకటేష్ ప్రసాద్, ఇంచార్జి ఎంపీడీవో రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల బాటలో నడుద్దాం రాజ్యాంగాన్ని రక్షించుకుందాం కోటరి నర్సిములు



కల్ ర్. 28. ఏప్రిల్ ప్రజా జ్యోతి: సంగారెడ్డిజిల్లాలోని నారాయణఖేడ్.. నియోజకవర్గం కల్‌ర్. ఏప్రిల్ 29న సంగారెడ్డిలో పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలి. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు నారాయణఖేడ్ : ఈనెల 29న సంగారెడ్డి పట్టణంలో జరిగే పూలే,అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కోరుతూ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యం, మోషప్ప లు మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు మహాత్మ జ్యోతిబాపూలే తన జీవితాంతం కుల వివక్షకు, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడినారని విద్య కోసం ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కుల వివక్ష,అంటరాని వ్యతిరేకంగా పోరాడినారని ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహనీయుడని అన్నారు. ఈ నెల 29న సంగారెడ్డి పట్టణంలో పూలే, అంబేద్కర్ జన జాతర సందర్భంగా ఆట,పాట, సాంస్కృతిక కార్యక్రమాలు,నాయకుల ఉపన్యాసాలు ఉంటాయని ముఖ్య అతిథులుగా అంబేద్కర్ వాది జేబీ రాజు, బహుజన వాగ్గేయకారులు ఏపూరి సోమన్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు లు హాజరవుతున్నారని జిల్లాలో సామాజిక ఉద్యమ నాయకులు ప్రసంగిస్తారని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# యమధర్మరాజుకి పురుష, శ్రీలక్ష్మీ, మన్య సూక్తంతో అభిషేకం

**ధర్మపురి (ఏప్రిల్ 28)ప్రజా జ్యోతి :**
సోమవారం రోజు భరణి నక్షత్రం సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి అనుభంద దేవాలయం అయిన శ్రీ యమధర్మరాజు వారి ఆలయంలో శ్రీ యమధర్మరాజు వారికి






పురుషసూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం , మన్య సూక్తంతో అభిషేకం ఆయుష్యహోమం తో ప్రత్యేక పూజలు హారతి మంత్రపుష్పం కార్యక్రమములు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో దేవస్థానం అద్యక్షులు జక్కు రవీందర్, సభ్యులు,వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ ,అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ,ప్రదీప్ కుమార్,అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్,సంపత్ కుమార్,రాజగోపాల్ సిబ్బంది అర్చకులు,అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## వెంకట్రావ్ పెట్ గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**బీమారం, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లాలోని బీమారం మండలం వెంకట్రావ్ పెట్ గ్రామంలో వేములవాడ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ సూచనల మేరకు వెంకట్రావ్ పెట్ కు చెందిన గాజుల శ్రీనివాస్ కు





అరవై వెయిల రూపాయలు పిడుగు లక్ష్మీ రాజారెడ్డికి అరవై వెయిల రూపాయలు పిడుగు పుష్పాలతకు నలపై ఏడు వెయిల అయిదు వందల రూపాయలు కొత్తకొండ కాశిరామ్ కు ఎనిమిది వెయిల రూపాయల ను వీరందరికి సిఎం సహాయ నిధి చెక్ లను బీమారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి పి సి సి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్ లను అంద చేశారు.

## జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా రుణాలు కేటాయించాలి

**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎలాంటి జీత భత్యాలు లేకుండా నిత్యం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిస్వార్థంగా సేవ చేస్తున్న జర్నలిస్ట్ లకు ప్రత్యేకంగా రుణాలను కేటాయించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ టీ.ఎస్.జేయు, ఎన్. యు. జె (ఐ) కోరుట్ల నియోజకవర్గ ఉపాధ్యక్షులు పటాన్ ఫేరోజ్ ఖాన్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే గొప్ప ఉద్దేశం తో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఉన్నత చదువులు చదివి జర్నలిస్ట్ వృత్తిలో కొనసాగుతున్న వారికి ప్రత్యేక అవకాశం కల్పించినట్టైతే వారిని ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సాహించినట్టు అవుతుందని అన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా జర్నలిస్ట్ జీవితాలు మారలేదన్నారు. ఈ ప్రజా ప్రభుత్వం లో రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టుల కు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినారు.

## చొప్పదండిలో జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**చొప్పదండి, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల కేంద్రంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో సోమవారం జై బాపు,జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ తో పాటు పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని ఎమ్మెల్యే సత్యం క్యాంప్ ఆఫీస్ వద్ద ప్రారంభించారు. క్యాంప్ ఆఫీసు నుంచి గాంధీ విగ్రహం వరకు వెళ్లి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వీధుల గుండా ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా అంబెడ్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పహల్గాం టెర్రరిస్టుల దాడిలో చనిపోయిన వారికి సంతాపకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ ర్యాలీకి మండలంలోని పలు గ్రామాలకు కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు హాజరయ్యారు.



# మే 1 నుంచి జూన్ 10 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహణ

**305 ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులకు సమ్మర్ క్యాంపు**

**సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదు పూర్తిగా ఉచితం**

**జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహణ**

**ఉల్లాసవంతంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తూ ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పన**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వెల్లడి**

**సమ్మర్ క్యాంప్ నిర్వహణ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(ప్రజాజ్యోతి), ఏప్రిల్28:**
పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం మే 1 నుంచి జూన్ 10 వరకు ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులలో జిల్లాలోని అన్ని గ్రామాలలో 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థుల కోసం 400 మంది వాలంటీర్లతో 305 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు సమ్మర్ క్యాంప్ ఉంటుందని అన్నారు. ఈ సమ్మర్ క్యాంపుకు ఎలాంటి ఎంట్రీ ఫీజు ఉండదని, పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నామని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ సమ్మర్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, వాలంటీర్లు విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా గైడెన్స్ ఇస్తారని , సమ్మర్



క్యాంపులో అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పిల్లలపై మంచి ప్రభావం పడే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలను ఏర్పరచు కోవడం నేర్పాలని, సమ్మర్ క్యాంపు ఉల్లాసవంతంగా నిర్వహిస్తూ జీవితానికి అవసరమైన ముఖ్య పాఠాలను బోధించడం, క్రీడలు, నీతి కథలు చెప్పడం, చదువు ప్రాముఖ్యత వివరించడం, విలువలు, మోరల్స్ బోధిస్తామని కలెక్టర్ తెలిపారు. సమ్మర్ లో జరిగే సమ్మర్ క్యాంపు ను 1 నుంచి 7వ తరగతి చదివే విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా సమ్మర్ క్యాంప్ కు పంపాలని, వాలంటీర్లకు గౌరవ వేతనం కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సమ్మర్ క్యాంప్ ను అందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పెండింగ్ సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం

### 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
### రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు
### భూ భారతి చట్టం అవగాహన సదస్సు: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**జమ్మికుంట, ఏప్రిల్28 ( ప్రజాజ్యోతి ):**
భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం ద్వారా పెండింగ్లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులకు మోక్షం కలగనుందని, రైతుల భూ సమస్యలు పరిష్కారం కానున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం








వీణవంక మండలం చల్లూరులోని రైతువేదికలో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 రూపొందించిందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం సమస్యను సంబంధిత అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలనే విషయమై స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని తెలిపారు. అధికారి పరిష్కరించిన భూ సమస్యపై సంబంధిత అర్జీదారు సంతృప్తి చెందని పక్షంలో అప్పీలు వ్యవస్థను ఈ చట్టంలో పొందుపరిచారని తెలిపారు. కోర్టుకు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు.గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు.భూ భారతి చట్టం ప్రకారం ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. భూమికి భూదార్ సంఖ్య కేటాయింపునకు ప్రభుత్వం ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలు అరికట్టవచ్చని అన్నారు..ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. ధరణిలో ఇప్పటికే దరఖాస్తు చేసిన వారి సమస్యలన్నీ త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. భూ భారతిలో మ్యుటేషన్ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు.పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ క్షేత్రస్థాయిలో విచారించి రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు...ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రమేష బాబు, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పనిచేపించుకున్నారు.. పారితోషకం ఎక్కడ..?

### సమగ్ర కుటుంబ సర్వే చేసిన ఉద్యోగులకు చెల్లించని పారితోషికం
### ఎన్యూమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల శ్రమ దోపిడీ
### దరఖాస్తు కి 30రూపాయలతో డేటా ఎంట్రీ.. ఇప్పటికైనా పారితోషకం వెంటనే చెల్లించాలి

**జమ్మికుంట, ఏప్రిల్27( ప్రజాజ్యోతి ):**
తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్నపటికి సర్వేలో పాల్గొన్న వారికి పారితోషకం ఇప్పటికీ చెల్లించకపోవడంతో తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ఇల్లందకుంట,జమ్మికుంట మండలాల తో పాటు అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.. ప్రభుత్వ ఉపాధ్యాయులు,కాంట్రాస్టు ఉద్యోగులు, అంగన్వాడి టీచర్లు, ప్రైవేటు కంప్యూటర్ ఆపరేటర్లు ఎంతో ఇష్టపడి హర్షితలు శ్రమించి తిరిగి సర్వే పూర్తి చేసినప్పటికీ కి రావలసిన పారితోషకం చెల్లించడంలో ప్రభత్వం పూర్తిగా విఫలమైడం పై విమర్షలు వెల్లువెత్తుతున్నాయి...గత సంవత్సరం నవంబర్ నెలలో సమగ్ర సర్వే నిర్వహించగా సంబంధిత మండలాలలో ప్రైవేట్ వ్యక్తుల ద్వారా డాటా ఎంట్రీ చేపించినప్పటికీ ఆరు నెలలు గడుస్తున్న వారికి పారితోషకం మాత్రం చెల్లించలేదని డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సమగ్ర సర్వే దరఖాస్తులు 8 పేజీలను కంప్యూటర్ ద్వారా డాటా ఎంట్రీ చేస్తే ఒక దరఖాస్తుకు 30 రూపాయల చొప్పున చెల్లిస్తామని స్థానిక ఎంపీడీవోలు టార్గెట్ పెట్టి మరి పనులు చేపించుకొని తీరా డబ్బులు అడిగితే ప్రభుత్వ ఇంకా తమకు చెల్లించలేదని రాగానే మీ అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ చేస్తామని వారు సమాధానం తెలుపుతున్నారు..ఈ సమస్య కొన్ని జిల్లాలకే కనిపిస్తోంది. ఉపాధ్యాయులు,కాంట్రాస్టు ఉద్యోగులు, అంగన్వాడీ టీచర్లు ఒక పూట తమ విధులు నిర్వహిస్తూ అదనంగా సమగ్ర సర్వేలో పాల్గొన్నప్పటికీ శ్రమదోపిడి జరిగింది తప్ప పారితోషకం రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


**పారితోషకం చెల్లించకుంటే ఎంపీడీఓ కార్యాలయం ముందు ఆందోళన చేస్తాం :**
సమగ్ర సర్వే చేసిన దరఖాస్తులను ఎన్యూమరేటర్లు ఇంటింటికి తిరిగి సర్వే చేసి మరి సమాచారం సేకరిస్తే వాటిని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రైవేటు డేటా ఎంట్రీ ఆపరేటర్లతో సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్లో ఎంట్రీ చేపించారు.. డేటా ఎంట్రీ ఆపరేటర్ల కి కనీస మౌలిక వసతులు కల్పించకుండా కంప్యూటర్, ల్యాప్ ట్యాప్ వంటి సౌకర్యాలు కూడా డేటా ఎంట్రీ ఆపరేటర్లనే తీసుకొచ్చుకోవాలని చెప్పి టార్గెట్ పెట్టి దరఖాస్తు కి 30రూపాయలు ఇస్తామని చెప్పి డేటా ఎంట్రీ చేపించారు.... పనులు చేపించుకొని తీరా ఆరు నెలలు గడుస్తున్న పారితోషకం ఇవ్వకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు... తమకు రావలసిన పారితోషకం ఇవ్వనట్లయితే ఎంపీడీవో కార్యాలయం ముందట డాటా ఎంట్రీ



ఆపరేటర్లు అంతా కలిసి ధర్నా చేస్తామని ఆపరేటర్లు చర్చిస్తున్నారు.. సమగ్ర సర్వేలో ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు ఇతర కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వాన్ని పారితోషకం అడగడానికి ఇబ్బంది పడుతున్నారు.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారితోషకాన్ని డిమాండ్ చేస్తే భవిష్యత్తులో ఏ విధంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..విధులు నిర్వహించి మూడు నెలలు గడిచినా ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని, సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకుని విధులు నిర్వహించిన ఉద్యోగులందరికీ, డేటా ఎంట్రీ చేసిన ఆపరేటర్లందరికీ డబ్బులు వెంటనే ఇప్పించాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వెంటనే తొలగించాలి: కలెక్టర్ కు పిర్యాదు

**కోనరావుపేట.ఏప్రిల్.28(ప్రజాజ్యోతి)**
తప్పుడు దృవపత్రాలతో ఎమ్మెల్యేగా ఎన్నికైన వేములవాడ నియోజకవర్గం



మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను వెంటనే తొలగించాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు న్యాత నవీన్ మాట్లాడుతూ... రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికల కోడ్ ను ధిక్కరిస్తూ వేములవాడ నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన రమేష్ బాబు ప్రభుత్వ ఖజానాను దుర్వినియోగం చేశాడని ఆరోపించారు. ప్రజాధనంపై వ్యక్తిగత ప్రచారం కోసం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. తప్పుడు పత్రాలు ఆధారంగా పదవిని చేపట్టి ఎన్నో సంక్షేమ కార్యక్రమాల పేరుతో తన పేరు గల శిలాఫలకాలు ఏర్పాటు చేయడం ప్రజాస్వామ్యం పై దాడి చేయడం లాంటిదేనని అన్నారు. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు పేరుతో ఉన్న శిలాఫలకాలు అన్నిటిని వెంటనే తొలగించి, అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, కోనరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, టౌన్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, గోపి గౌడ్, అక్కి సునీల్, ఇర్ఫాన్ షేక్, దయ్యాల జాన్, దినేష్ గౌడ్, అరుణ్,వినయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ వేణు**

**ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఏప్రిల్ 28:**
ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్



డి.వేణు అధికారులకు సూచించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అన్నారు. శ్రీరాంపూర్ మండలంలోని ఇప్పులపల్లి గ్రామానికి చెందిన కనకయ్య తనకు సర్వే నెంబర్ 778 లో 30 గుంటలు, 779 లో 30 గుంటల భూమి ఉందని, భూ భారతి ద్వారా పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన డి.నరేందర్ తమ అమ్మగారికి ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 76 ప్రకారం సర్వే నెంబర్ 68 లో 125 చదరపు గజాల భూమి వచ్చిందని, తమ అమ్మగారు 2020 అక్టోబర్ 18న మరణించారని ఆ భూమిని అమ్మ వారసులైన తమ పేరు మీద మార్చాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ చంద్రశేఖర్ సరెండర్

**రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్ సింగ్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ -28:**
రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ను సరెండర్ చేస్తున్నట్లు రామగుండం జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 26న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ రామగుండం ఆసుపత్రి పరిశీలన సందర్భంగా సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ డి. చంద్రశేఖర్ ఆసుపత్రిలో ఎం.ఐ.సి. యూ వార్డు పేషంట్లతో దురుసుగా ప్రవర్తిస్తూ వైద్య వృత్తికే అవమానకరంగా వ్యవహరించడం ఆసుపత్రిలో రోగులకు జరిగే సేవలకు ఆటంకం కలిగించేలా ప్రవర్తించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారని తెలిపారు.రోగులతో కూడా దురుసుగా ప్రవర్తిస్తారని అనేక ఫిర్యాదుల ఉన్నాయని, ఎటువంటి సమాచారం అందించకుండా రెండు రోజుల పాటు విధులకు గైర్హాజరు అయ్యారని తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ ను సరెండర్ చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామగుండం జనరల్ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ బి.చంద్రశేఖర్ ను ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమం సంచాలకులకు సరెండర్ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పంట నష్టం జరిగిన రైతులకు నష్టపరిహారం

**జిల్లా వ్యవసాయ అధికారి ఆది**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ 28:**
గత నెలలో ఈదురుగాలులతో, అకాల వర్షాలతో పంట నష్టం జరిగిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించే ఆలోచనలో ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం యాసంగి 2024-2025 సంవత్సరమునకు గాను పెద్దపల్లి జిల్లాలో ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు ఈదురు గాలులకు మార్చి నెలలో 21వ తేదీన 1175 ఏకరాల 16 గుంటలలో, ఏప్రిల్ 15వ తేదీన 2391 ఏకరాల 7 గుంటలలో పంట నష్టం సంభవించినట్లు తెలిపారు. దీనికి సంబందించిన రైతు వారిగా పంట నష్టం వివరాలతోపాటు వారి బ్యాంకు ఖాతా, ఆధార్కార్డ్ వివరాలను జిల్లా కలెక్టర్ ఆమోదంతో ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని అట్టి విషయం ప్రభత్వ పరిశీలనలో ఉందన్నారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాల నుండి నివేదికలు వచ్చిన తరువాత ప్రభుత్వం నష్టపరిహారం నిదులను మంజూరు చేసే అవకాశం ఉందని తెలిపారు.

## భూభారతిపై అవగాహన సదస్సు

**కొనరావుపేట:ఏప్రిల్.28 (ప్రజాజ్యోతి)**
మండలంలోని నిజామాబాద్ రైతు వేదికలో ఈరోజు 29 న సాయంత్రం 4 గంటలకు భూభారతి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని తెలిపారు ఇట్టి భూ భారతి అవగాహన సదస్సుకు రైతులు పాల్గొనీ విజయవంతం చేయాలని కొనరావుపేట తహసిల్దార్ బి వరలక్ష్మి తెలిపారు



## ఎమ్మెల్యే మట్టాను కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాయి

సత్తుపల్లి ఏప్రిల్28( ప్రజా జ్యోతి).

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ సోమవారం సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ



సందర్భంగా ఆయనను ఆమె స్వాగతించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే సామాన్యులకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ కు దక్కిందని, మన సీఎం రేవంత్ రెడ్డి తో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమాలు ప్రజలకు సమృద్ధిగా అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. సంక్షేమ అభివృద్ధి,పథకాలు ప్రజల్లోకి విరివిగా అందించాలని ,సోషల్ మీడియాలో వచ్చే వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు జిల్లా కాంగ్రెస్ విభజన అధ్యక్ష, కార్యదర్శులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మండల అధ్యక్షులు శివ వేణు, యూత్ కాంగ్రెస్ నాయకులు గణేష్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం పట్ల మాజీ ఎంపీ నామ కృతజ్ఞతలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



స్థానిక వరంగల్ ఎల్కతుర్తి లో ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రజల మద్దతుతో విజయవంతం అయ్యిందని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది తరలివచ్చి పాల్గొనడం బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించిందన్నారు. పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిశా నిర్దేశ్యం ఈ సభలో చెప్పిన మాటలు ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పది ఏళ్ల బీఆర్ఎస్ పాలన ద్వారా రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన చరిత్రాత్మక కృషిని ఈ సభ ద్వారా గుర్తు చేసుకోవటం జరిగింది అన్నారు. ఈ సభ విజయానికి కారణమైన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు మరి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులకు నామ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సభ విజయవంతం కావడమే కాదు, భవిష్యత్తులో బీఆర్ఎస్ నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతి ఒక్కరి అభిలాష స్పష్టమైందని సభ విజయవంతానికి శ్రమించిన బీఆర్ఎస్ నాయకులు, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు పని చేసిన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, యువజన విభాగం, అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశయాలను నెరవేర్చడమే బీఆర్ఎస్ లక్ష్యమని ప్రజల అభిమానం తో మరింత బాధ్యతాయుతంగా ముందుకు సాగుతామన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా

సత్తుపల్లి ఏప్రిల్28(ప్రజా జ్యోతి).

స్థానిక సత్తుపల్లి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కట్టెలపొయతో, వంట చేసి సోమవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు పాకలపాటి ఝాన్సీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడానికి దారుణం అని, పేద,మధ్య తరగతి కుటుంబాలపై భారం మోపే విధంగా




వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. సామాన్యులపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ పేదలపై భారం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచడం దారుణమైన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, రాజ్యలక్ష్మి నాగరత్నం ,షర్మిల ,బేగం సాబేర, లక్ష్మి ,జయశ్రీ ఖాదర్ బి, సమీనా ,మునిబ, రజియాబి, బియాన్ బి, తదితరులు పాల్గొన్నారు.

## నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నాలుక కోస్తాం

తల్లాడ, ఏప్రిల్ 28 ( ప్రజాజ్యోతి న్యూస్):

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ పై బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, నోటికొచ్చినట్లు మాట్లాడితే నాలుక కోస్తామని కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కాపా సుధాకర్ హెచ్చరించారు. సోమవారం తల్లాడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ బహిరంగ సభకు సత్తుపల్లి నియోజకవర్గం నుండి కార్యకర్తలను వెళ్ళనీయకుండా ఎమ్మెల్యేతో పాటు దయానంద్ అడ్డుకున్నారని తాత మధు మాట్లాడుతున్నారని, తక్షణమే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులను ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని, ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలన్నారు. మరోసారి తప్పుడు ప్రచారాలు చేస్తే జిల్లాలో కూడా తిరగనివ్వరని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీను, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, యూత్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, భూక్య అంజయ్య, పొన్నం కృష్ణయ్య పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి: అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ లు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన ఎం. వేంకటేశ్వర్లు, ఆచార్లగూడెం గ్రామ రెవెన్యూ నందు ఉన్న సాయిలక్ష్మి పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ నుంచి వస్తున్న కాలుష్యం వల్ల పంట నష్టం, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆ రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం ముస్తాఫానగర్ కు చెందిన



షేక్ సైదమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దాచాపురం గ్రామానికి చెందిన ఎం. రాజా ఇందిరమ్మ గృహ సమగ్ర సర్వేలో అక్రమాలు జరిగాయని, అనర్హులకు ఇండ్ల కేటాయింపు చేసి అర్హులకు అన్యాయం జరిగిందని తెలుపుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఎస్.కే. షాకీరబి తనకు కుటుంబ పోషణ కోసం రాజీవ్ వికాసం పథకం క్రింద క్యాంటీన్ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## సంగబత్తుల వెంకటరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి

కూసుమంచి ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి

సంగబత్తుల వెంకటరెడ్డి తన 12 సం. బాల్యదశ నుండే కమ్యూనిస్టు ఆశయాలకు, సిద్ధంతాలకు కట్టుబడిన మహోన్నతమైన నేత అని సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండేపొంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ అన్నారు. వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా కూసుమంచి మండల పరిధిలోని, గైగోళ్ళపల్లి గ్రామంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యర్థులు ఆయనను రాజకీయంగా ఎదుర్కొన లేక, భౌతిక దాడులుజరిపినా ఆస్తుల ధ్వంసంచేసినా, అక్రమ కేసులు బనాయించినా, జైలు జీవితం అనుభవించినా, ఎన్ని నిర్భంధాలు ఎదురైనా అనేక సంఘటనలు ఎదుర్కొని మొక్కవోని మానసిక ధైర్యంతో వాటన్నింటిని ఎదుర్కొని, వృధాప్యంలో తుది శ్వాస చివరి వరకు ఎర్రజెండా నీడలో జీవించిన ఆదర్శ కమ్యూనిస్టు అని కొనియాడారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా, పేద గిరిజన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనునిత్యం పోరాడారని మహాయోధుడని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, మండల కార్యదర్శి భూక్యా నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, మండల సమితి సభ్యులు సంగబత్తుల ఉపేందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, పాండు రంగ చారి, జిల్లా శంకర్, జిల్లా



గురవయ్య, లాల్ సింగ్ తండా గ్రామ శాఖ కార్యదర్శి భూక్యా శ్రీకాంత్, గైగోళ్ళల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య, నాయకులు శంకర్, ధరావత్ మల్సూర్, మండల కార్యదర్శి భూక్య ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర అధ్యక్షులు మహ్మద్ జావేద్,కార్పొరేటర్ కమర్తపు మురళీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య లు మాట్లాడుతూ కేసీఆర్ మాటలలో పస లేదు గాలి మాటలు జోరుగా మాట్లాడుతున్నారు.. ఆడలేక మద్దెల దరువు చందంగా ఉందని, కాంగ్రెస్ పార్టీని గాని కాంగ్రెస్ పార్టీ నాయకులను గానీ విమర్శించే స్థాయి నీది కాదని.. ముద్దుల బడ్జెట్తో రాష్ట్రాన్ని అప్పజెప్పితే మీ పార్టీ 10 ఏళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసకాండగా నిధులు దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన మీరు ఈనాడు సభ పెట్టి బొంకులు బొంకుతున్న కేసీఆర్. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తే అలాంటి మంచి కార్యక్రమాన్ని హేళన చేసి మాట్లాడతారా మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకుంటున్నారు అంటే నీకు మహిళల పట్ల ఏమాత్రం గౌరవ ఉందో ఈ సభలో అర్థం అవుతుంది. ఈనాడు ఆర్థిక శాఖ గురించి మాట్లాడుతున్న మీరు ఆనాడు ఈ ప్రభుత్వంలో ఆర్థిక శాఖను నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది మీరు కాదా తెలంగాణ రాష్ట్ర ప్రజలు పదేళ్ల దొర పాలనను అంతమొందించి ప్రజా ప్రతినిధి ప్రభుత్వాన్ని తెచ్చుకుంటే ఈనాడు మీరు సభ పెట్టి కల్లబొల్లి మాటలు చెప్తూ నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు అని అన్నారు ,అదేవిధంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్లు ఉచిత విద్యుత్,పేదలకు సన్నబియ్యం, రాబోవు రోజుల్లో యువతకు రుణ సౌకర్యం,60 వేల ఉద్యోగాల భర్తీ, ఈ జిల్లా వాసి విద్యుత్ శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఈ సంవత్సరం మార్చి 15 నాటికి 18 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినదని రాబోయే 2035 నాటికి పెరిగే డిమాండ్ కు అనుగుణంగా ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వంతో నైని బొగ్గు గనుల ఒప్పందం,హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ ఒప్పందం,రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్ విద్యుత్ ఒప్పందం లాంటి పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు రైతులకు, అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రజాస్వామ్య పద్ధతిలో



పరిపాలిస్తున్న దని,దేశంలో అత్యధిక ధనిక పార్టీ బీజేపీ అని తర్వాత ప్రాంతీయ పార్టీ బి ఆర్ ఎస్ కు అత్యధిక ధనిక పార్టీ అని వారికి ఆ నిధులు ఏ విధంగా వచ్చాయో ప్రజలకు తెలుసని,రజతోత్సవ సభ కార్పొరేట్ కంపెనీ గేట్ టూ గేదర్ పార్టీని తలపిస్తున్నదని అన్నారు, ఈ జిల్లా మాజి మంత్రి, జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ శాసన సభ సభ్యులు అనేక ప్రేలాపనలు పలుకుతున్నారని, వారు విమర్శలు మాని ప్రజాస్వామ్య యుతంగా పరిపాలిస్తున్న పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మంచి సలహా సూచనలు ఇవ్వాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,యాస శ్రీశైలం, రజీ భాయ్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఖైజర్, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు సొసైటి సిద్ధం

### సొసైటీ చైర్మన్ మండె వీరహనుమంతరావు

లక్ష్మీదేవి పల్లి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి :

రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిద్ధంగా ఉందని సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు స్పష్టం చేశారు. సోమవారం



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొత్తగూడెం పరిధిలోగల లక్ష్మీదేవిపల్లి మండలం లోని అనిశెట్టి పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తూన్న క్వింటాకు రూ. 500/- ల బోనస్ ను ప్రతి రైతుకు అందించటమే లక్ష్యంగా మా సంఘ పరిధిలో మొత్తం 12 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించటం జరుగుతుందని, రైతు పండించిన ఆఖరి గింజ ధాన్యం కొనుగోలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కావున రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ మద్దతు ధర బోనస్ పొందాలని, రైతులు తప్పని సరిగా ధాన్యం ను శుభ్రపరిచి, మంచి ధాన్యన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అలాగే ధాన్యం తేమశాతం 17 శాతం వచ్చే వరకు ఆరబెట్టుకొని అప్పుడు ఏఈఓ వద్ద టోకేన్ తీసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావలని ప్రతి రైతు నిబంధనలు పాటించాలని, రైతులకు సేవచేయుటకు మా సంఘం తరుపున మేము సిద్దంగా ఉన్నమని తెలియజేసారు. రైతులు ఎవ్వరు ఆందోళన చేందవలసిన అవసరం లేదని, రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని తెలియజేసారు. ప్రభుత్వ మద్దతు ధర సన్నరకం ధాన్యం నకు ప్రతి క్వింటాకు రూ. 2320/-, అధనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బోనస్ రూ. 500/- లు ఒక క్వింటా మొత్తం రూ. 2820/- కామన్ రకం నకు ఒక క్వింటాకు రూ. 2300/- లు ఉంటుందని, రైతులు సిబ్బందికి సహకారించాలని కొరినారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు ఇలాసాగరాపు, వెంకటనర్సయ్య, సంగెం రాము, సంగెం భాస్కర్ రావు, జాల్లారాపు శ్రీనివాస్ రావు, వెలిశాల రమేష్, కొనుగోలు కేంద్రం ఇన్ చార్జ్ వెలిశాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన

టేకులపల్లి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి :

టేకులపల్లి మండల కేంద్రంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నడుం బిగించిన మత గురువులు ఈ నెల 30 అక్షయ తృతీయ సందర్భంగా బాల్య వివాహాలు జరిగే ప్రమాదం ను ముందుగా ఊహించిన యాక్షన్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) ,యాక్సస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన భాగస్వామ్యంతో గత రెండు రోజులుగా ప్రముఖ దేవాలయాల అర్చకులు, మసీదులు, క్రైస్తవ మత పెద్దలు ,ముస్లిం మత గురువులు సహాయ-సహకారాలతో బాల్య వివాహాలు చేయబోమని ప్రతిజ్ఞ చేస్తూ ప్రముఖ ప్రాంతాలలో ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.అక్షయ తృతీయ నాడు వివాహం చేసుకుంటే ఆ కుటుంబానికి మంచి జరుగుతుందని విశ్వాసంతో బాలలను కూడా బలిపశువును చేయడం ఎంత మాత్రం ఆమోద యోగ్యం కాదని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఏఐడి డైరెక్టర్ పి. ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు పేర్కొన్నారు ఖమ్మం, భద్రాద్రి కొత్తగుడెం జిల్లాలలో తమ సంస్థ ద్వారా వందకు పైగా ప్రదేశాలలో వివిధ రకాల మత పెద్దల సహాకారంతో 10 వేల మంది




ప్రజలను చేరుకొని బాల్య వివాహ నిరోధక చట్టంపై కలిగిన నష్టాలపై అవగాహన కాల్పించామని టేకులపల్లి ముస్లింలు ,మతపెద్దల ద్వారా ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ చరిత్ర లోనే కనివిని ఎరుగని రీతిలో సభ విజయవంతం

**నా నలబై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఇలాంటి సభ చూడలేదు**

**ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు**

**కొత్తగూడెం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు వెల్లడి**

కొత్తగూడెం, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి :



తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన టిఆర్ఎస్ 25వ రజత ఉత్సవ మహాసభ ఎంతో కన్నుల పండుగ జరిగిందని, ఎన్నడూ లేని విధంగా నా 40 ఏళ్ల రాజకీయ జీవిత చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో నిర్వహించిన ఈ సభ కార్యకర్తలకు నూతన ఉత్తేజాన్ని కలిగించిందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని కొత్తగూడం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి తిరుగులేదనీ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలని బొంద పెట్టడం ఖాయం అన్నారు. కొత్తగూడెం నియోజక వర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం హర్షణీయం.. నా పై ఎంతో నమ్మకం, విశ్వాసం తో సభకు వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. నియోజక వర్గంలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసినా బయటపడేది లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ కే టి ఆర్ నేతృత్వంలో కష్టపడి పని చేసి కొత్తగూడెం నియోజక వర్గంలో పార్టీని పునర్వైభవం దిశగా తీసుకు వస్తామని తెలిపారు. వరంగల్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సహకరించిన కొత్తగూడెం గులాబీ శ్రేణులకు, ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## ఆరు నెలల క్రితం ప్రేమ వివాహం..

**కూల్ డ్రింక్ లో ఎలుకల మందు కలిపి తాగి యువ జంట మృతి**

టేకులపల్లి,ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:

టేకులపల్లి లో విషాదం చోటుచేసుకున్నది. కుటుంబ సభ్యుల వేధింపులు తట్టుకోలేక ఆరు నెలల క్రితమే ప్రేమ పెళ్లి చేసుకున్న ఓ యువ జంట ఆత్మహత్య



చేసుకున్నారు. టేకులపల్లి మండలం దాస్ తండా గ్రామపంచాయతీ రేగుల తండాకు చెందిన ఇస్లావత్ దీపిక (19), వెంకట్య తండా కు చెందిన బోడ శ్రీను (23) ప్రేమించుకున్నారు. వారి వివాహానికి పెద్దలు ఒప్పుకోకపోవడంతో ఎదిరించి ఆరు నెలల క్రితం వివాహం చేసుకున్నారు. కొన్ని రోజుల పాటు కుటుంబానికి దూరంగా ఉన్న యువ జంట.. ఆ తర్వాత వెంకట్య తండా లోని శ్రీనివాస్ నివాసానికి వచ్చారు. గత రెండు నెలలుగా కుటుంబ సభ్యులు వరకట్నం కోసం ఒత్తిడి చేస్తున్నారు. దీంతో వారి మధ్య తరచు గొడవలు జరుగుతున్నాయి. దీపిక ప్రస్తుతం మూడు నెలల గర్భవతి. అయితే కుటుంబ కలహాలతో విసిగిపోయిన శ్రీను.. ఈనెల 24 న కూల్ డ్రింక్ లో గడ్డి మందు, ఎలుకల మందు కలుపుకొని తాగాడు. తర్వాత ఈ విషయం భార్యకు తెలిపాడు. దీంతో ఆమె కూడా ఆ కూల్ డ్రింక్ తాగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు భార్యాభర్తలను తోలుత కొత్తగూడెం ప్రభుత్వ దావాఖానకు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం జిల్లా హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ దీపిక ఈనెల 25 న మృతి చెందింది. తాజాగా శ్రీను కూడా ఆదివారం రాత్రి ఒంటిగంటకు చనిపోయాడు. ఎంతో ఆశతో పెద్దలను ఎదురించి ప్రేమ వివాహం చేసుకున్న జంట ఆరు నెలలకు కూడా గడవకముందే కుటుంబ కలహాల కారణంగా తనవులు చాలించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## 139వ మేడే పోస్టర్ ఆవిష్కరణ

టేకులపల్లి,ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి:

139వ మేడే ను జయప్రదం చేయాలని, మేడే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, లివింగ్ వేతనంకై, పోరాడాలని టియుసిఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి జరుపల సుందర్ , పాయం వెంకన్న, మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.




సోమవారం టేకులపల్లి లోని సింగరేణి హైటెక్ కాలనీలో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటర్ వర్కర్స్ యూనియన్ టేకులపల్లి కార్యదర్శి గూగులోత్ మదార్, ఏరియా నాయకులు ఏనుటి నాగన్న, షేక్ షఫీ, ప్రసాద్, ఎర్రమ్మ, బాబు, కౌసల్య, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

చిట్యాల ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి): అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నకిరేకల్ శాసనసభ్యులు



వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నాడు కట్టంగూర్ మండలంలోని ఇస్మాయిల్ పల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్, సిపిఎం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం మాట్లాడుతూపార్టీ కోసం పనిచేస్తున్న వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు, పార్టీలో కొత్త, పాత తేడ లేకుండా అందరిని సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ మాద యాదగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోకాయుక్త, ఉపలోకాయుక్తల ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

జవాబుదారీతనాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో ఒక ముఖ్యమైన ఘట్టంగా పరిగణించబడుతోంది. లోకాయుక్త , ఉపలోకాయుక్తల నియామకంతో ప్రజలు తమ సమస్యలను, అవినీతికి సంబంధించిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించే ఒక ఉన్నత స్థాయి వేదికను ఆశించవచ్చు.

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం

### ట్రయల్ రన్ సమయంలో యూనిట్-1బాయిలర్ వద్ద ఆయిల్ లీకేజి
### ఎగసిపడిన అగ్నికీలలు.. పాక్షిక నష్టం, సిబ్బంది క్షేమం
### ఘటనాస్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఏప్రిల్ 28,( ప్రజాజ్యోతి ) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నల్లగొండ జిల్లా



దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులోని యూనిట్ -1లో సోమవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. బాయిలర్ నుండి ఆయిల్ లీకేజీ అయ్యి మంటలు చెలరేగటంతో యూనిట్ వన్ పాక్షికంగా దెబ్బతిన్నది. వచ్చే నెలలో యూనిట్ వన్ ను ప్రారంభించి గ్రిడ్ కు అనుసంధానం చేయ నుండగా అందుకుగాను అధికారులు ముందస్తు ట్రయల్ రన్ నిర్వహిస్తు న్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ఈ ప్రక్రియలో సోమవారం తెల్లవారుజామున బాయిలర్ గ్యాస్ కిట్ వద్ద వత్తిడి ఎక్కువయ్యి ఆయిల్ లీక్ కావటంతో ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ఒక్కసారిగా అగ్నికీలలు ఉవ్వెత్తున ఎగసిపడ్డాయి. ప్రమాదాన్ని గుర్తించిన అధికారులు సిబ్బంది ని అప్రమత్తం చేశారు. వెంటనే ఫైర్ ఇంజన్లు పిలిపించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

ఇతర విభాగాలలో ఉన్న సిబ్బంది కూడా సహకారం అందించడంతో పెద్దగా ఆస్తి నష్టం,ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండానే మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ట్రయల్ రన్ చేసే సమయంలో ఇలాంటి ప్రమాదాలు సహజమే అని అధికార వర్గాలు వెల్లడిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం, పెద్ద ఎత్తున ఆస్తి నష్టం జరగకపో వడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. జరిగిన ప్రమాదం ద్వారా లోపాలను గుర్తించి, వాటిని వీలైనంత తొందరలో సరిచేసి తిరిగి ట్రయల్ రన్ నిర్వహించ నున్నట్లు అధికార వర్గాల సమాచారం.

**ప్లాంట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ :**

వై టి పి ఎస్ లో అగ్గిప్రమాద ఘటనపై వెంటనే స్పందించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ అర్ ) హుటాహుటిన ప్లాంటును పరిశీలించి ప్రమాదం జరిగిన తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఆయనకు ప్రమాదం జరిగిన తీరును వివరించారు.



ప్లాంట్ లో మొత్తం ఐదు బాయిలర్ ఉండగా వాటిలో మూడు బాయిలర్లు రన్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. బాయిలర్ వన్ వద్ద ఈ స్వల్ప ఘటన మినహా మిగిలిన యూనిట్లలో ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ త్వరితగతిన ప్రమాదానికి గురైన బాయిలర్ గ్యాస్ కట్కు రిపేరు చేయాలని, ప్రమాదంలో ధ్వంసమైన సామాగ్రిని తిరిగి ఏర్పాటు చేయాలని ప్లాంట్ అధికారులను ఎమ్మెల్యే కోరారు. దానికి స్పందిస్తూ మరమ్మత్తులు పూర్తిచేసి 24 గంటల్లోపు రన్నింగ్ లోకి తీసుకొస్తామని అధికారులు వెల్లడించారు. జరిగింది చిన్న ప్రమాదమని, ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే బిఎల్ఆర్ తెలిపారు.

# ఎఐటియుసితోనే హక్కులు సాధించబడుతాయి

### ఎన్నికల హామీలు నేరవేరుస్తాం
### ఎఐటియుసి పోరాటాలకు ఆకర్షితులైన కార్మికులు యునీయన్లో చెరిక

టేకులపల్లి, ఏప్రిల్28, ప్రజాజ్యోతి: కోయగూడెం ఓసిలో ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆద్వర్యంలో సోమవారం ఉదయం షిఫ్ట్ లో గేట్ మీటింగ్ నిర్వహించి, ఈ కార్యక్రమంలో భాగంగా కాశ్మీర్ పహల్గాం జిల్లాలో ఉ



గ్రవాదులు జరిపిన దాడులకు అసువులు బాసిన అమరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి, వారికీ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాలకు ఆకర్షితులైన ముగ్గురు జనరల్ మజ్దుర్లు ఎఐటియుసి యూనియన్లో చెరారు. వారికి నాయకులు పార్టీ కండువా కప్పివారికీ పార్టీ ఆహ్వానించారు. ఈసందర్భంగా కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్లు మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను నేరవేర్చే దిశగా యునియన్ పనిచేస్తుందని వారు అన్నారు. ఈ మధ్య కాలంలో డైరెక్టర్ స్థాయిలో, చైర్మన్ స్థాయిలో జరిగిన సమావేశంలో పెట్టిన డిమాండ్లు వారి దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరిస్తు నేడు జనరల్ మజ్దుర్లను జనరల్ అసిస్టెంట్ లుగా మార్చి ఉత్తర్వులు జారీచేసారని వారు తెలిపారు. సింగరేణిలో మొట్టమొదటి సారిగా 1998లో ఎఐటియుసి గుర్తింపు సంఘంగా ఎన్నికైనప్పుడు సింగరేణి కార్మికుల పిల్లలకు మెరిట్ స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశ పెట్టించడం జరిగిందని అప్పుడు కేవలం 2000 లోపు ర్యాంక్ సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే దీనిని వర్తించే విధంగా ఉండేదని 6000 స్కాలర్ షిప్ ఇస్తున్నారని తెలిపారు. అదేవిధంగా 2010 లొ సవరిస్తు 10000 వేలుగా ఇస్తున్నారు ఎఐటియుసి విన్నపం మేరకు 2000 ర్యాంక్ నుంచి 8000 ర్యాంక్ వరకు పెంచి 10000వెల నుంచి16000 వెలకు పెంచడం జరిగిందని దానిని యాజమాన్యం ఉత్తర్వులు జారీచేసిందని వారు అన్నారు. కొయగూడెం ఓసిలో పనిచేస్తున్న కార్మికులకు అనేక టైమ్ రెటేడ్ ప్రమోషన్లు ఇప్పిచ్చిన ఘనత ఎఐటియుసి దని బస్సు సౌకర్యం, మెరుగైన క్యాంటీన్ సౌకర్యం కల్పించడం జరిగిందని, అది కేవలం ఎఐటియుసి వల్లనే వచ్చాయని వారు అన్నారు. ఈ మధ్య కాలంలో వచ్చిన ఉత్తర్వులు మేమే సాధించామని మా ప్రభుత్వం ఇచ్చిందని కల్లబొల్లి మాటలు మాట్లుడుతున్న ప్రాతినిధ్య సంఘం తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని హితవు పలికారు జేకెఓసి ఎక్స్టెన్షన్ తెచ్చామని గొప్పలు చెప్పుకొచ్చారు కాని జేకెఓసి ఎన్ని సంవత్సరాలు నడిపిస్తారని చెప్పాలి రెండు నెలల కంటే ఎక్కువగా నడవని దాని గురించి గొప్పలు చెప్పారు కాని ప్రక్కనే రాబోతున్న నూతన ఓసి బొగ్గు ప్రైవేటీకరణ గురించి మాట్లాడరమని ప్రభుత్వం మీదే ఉమ్మడి జిల్లాలకు ముగ్గురు మంత్రులు ఉన్నారు వారి దృష్టికి తీసుకెళ్లి బొగ్గు ప్రైవేటీకరణ ఆపండి ఈపి ఆపరేటర్లు ఎక్కడికి పోరు ఇక్కడే పనిచేస్తారు అని ప్రగల్భాలు పలికారే జేకెఓసి లొ మణుగూరు కు వేల్లే వారు ఉంటే 20 మందిని అప్లికేషన్ పెట్టుకొమని యాజమాన్యం నోటిస్ బోర్డు వేసింది దినికి మీ సమాధానం ఏంటి అని దుయ్యబట్టారు నూతన ఓసి బొగ్గు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎఐటియుసి పోరాటాలు రుపకల్పన చేస్తోందని అన్నారు. కలిసి వచ్చే సంఘాలతో ఐక్య కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముందుకు సాగుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాద్యక్షులు దాసరి రాజారాం, బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, ఫిట్ సహయ కార్యదర్శి బానొత్ బాలాజీ, షిఫ్ట్ ఇంచార్జిలు జిపి శ్రీనివాస్ , సామల శ్రీనివాస్, షబ్బీర్, కనకరాజు, బాలుకుమార్, హరిలాల్, సంపత్, ఇర్పా వెంకటేష్, వెంకటనర్సయ్య, శ్యామ్ సుందర్, శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, రాజ్ కుమార్, షేక్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆదిశంకర చార్య జయంతి మహోత్సవములు

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:



జగద్గురు శ్రీశ్రీశ్రీ ఆది శంకరాచార్య జయంతి మహోత్సవాలు శ్రీశ్రీశ్రీ జగద్గురు ఆదిశంకర చార్య భక్త సమాజం,తత్వం చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం సువర్ణ భారతి, గోశాల బైరమాలగూడ, ఎల్బీనగర్, భాగ్యనగర్. నందు ఘనంగా నిర్వహించారు. సోమవారం మొదలుకొని 11 రోజులు జరుగు ఈ



మహోత్సవంలో మొదటగా ఉదయం సహస్రావర్తన అధర్వశీర్ష హోమము, రుద్ర హోమం. సాయంత్రం లలిత సహస్రనామ స్తోత్రం, గురు గీత, సౌందర్యలహరితో కొన్ని స్తోత్రాలు దక్షిణామూర్తి స్తోత్రం నిర్వహించబడ్డాయి. సాయంత్రం జరిగిన ప్రవచనాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ మైలవరపు శ్రీనివాసమూర్తి పాల్గొని మాట్లాడారు




## భారత్‌పై విషం కక్కుతున్న పాక్ యూట్యూబ్ చానెళ్లు

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని పర్యాటక పట్టణం పహల్గామ్ మైదాన ప్రాంతంలో ఈ నెల 22ప ఉగ్ర దాడి నేపథ్యంలో కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నది. ఆ దాడిలో పర్యాటకులతో సహా 26 మంది వ్యక్తులు హతులైన విషయం విదితమే. ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొన్న బిబిసి ప్రసారం చేసే వార్తలను విదేశాంగ మంత్రిత్వశాఖ పర్యవేక్షించనున్నదని అధికారులు తెలిపారు. కేంద్రం నిషేధించిన పాక్ యూట్యూబ్ చానెళ్లు డాన్ న్యూస్, ఇర్షాద్ భట్టి, సమా టివి, ఎఆర్‌వై న్యూస్, బిఒఎల న్యూస్, రఫ్తార్, ది పాకిస్తాన్ రెఫరెన్స్, జియో న్యూస్, సమా స్పోర్ట్, జిఎన్ఎన్, ఉజెయిన్ క్రికెట్, ఉమర్ చీమా ఎక్స్‌క్లూజివ్, ఆస్మా షిరాజి, మునీబ్ ఫారూఖ్, సునో న్యూస్, రజీ నామా. 'జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్ర దాడి ఘటన నేపథ్యంలో భారత్‌పైన, దాని సైన్యం, భద్రతా సంస్థలపైన రెచ్చగొట్టే, మతపరంగా సున్నితమైన అంశాలను. అసత్య, తప్పుదోవ పట్టించే కథనాలను ప్రసారం చేస్తున్నందుకు పాకిస్తానీ యూట్యూబ్ చానెళ్లను హోమ్ మంత్రిత్వశాఖ సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం నిషేధించింది' అని అధికారులు వివరించారు. పహల్గామ్‌లో ఇటీవలి భీకర ఉగ్ర దాడికి సంబంధించి ప్రముఖ అంతర్జాతీయ వార్తా సంస్థ బిబిసి ప్రచురించిన ఒక కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ దాడిని 'తీవ్రవాదుల దాడి'గా అభివర్ణించడాన్ని కేంద్రం ఆక్షేపిస్తూ, బిబిసి పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించింది. విదేశాంగ శాఖ ఈ మేరకు బిబిసి భారత్ విభాగం అధిపతి జాకీ మార్టిన్‌కు లేఖ రాసింది. 'కాశ్మీర్‌లో దాడి తరువాత భారతీయులకు వీసాలనే పాకిస్తాన్ రద్దు చేసింది' అనే శీర్షికతో బిబిసి ప్రచురించిన కథనంలో పహల్గామ్ ఘటనను ఉగ్రవాద చర్యగా పేర్కొనడానికి బదులు 'మిలిటెంట్ దాడి' అని ప్రస్తావించడంపై కేంద్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది వాస్తవాలను వక్రీకరించడమేనని, బాధితుల పట్ల అగౌరవాన్ని సూచిస్తుందని కేంద్రం తన లేఖలో పేర్కొన్నది. ఉగ్ర దాడి తీవ్రతను తగ్గించి చూపే యత్నం చేశారని ప్రభుత్వం విమర్శించింది. వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవాలని బిబిసికి సూచిస్తూ, ఈ నెల 22న పహల్గామ్‌లో జరిగిన దాడికి సంబంధించిన పూర్తి వివరాలను కూడా విదేశాంగ శాఖ తన లేఖతో పాటు- పంపింది. 'ఉగ్రవాదులను తీవ్రవాదులుగా పేర్కొనడంపై బిబిసికి ఒక లేఖ పంపడమైంది. ఎంఇఎ విదేశీ ప్రచార విభాగం బిబిసి వార్త పంపే తీరును పర్యవేక్షించనున్నది' అని అధికారి ఒకరు తెలియజేశారు. ఆ రోజు పట్టపగలు, రద్దీగా ఉన్న ప్రాంతంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఆ ఘటనను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి కూడా.

## తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్

మొదటిపేజీ తరువాయి..

పిటిషన్‌లో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ చేసి మార్కులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సోమవారం విచారణ చేపట్టారు. పిటిషనర్లు తప్పుడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. ప్రాథమిక వివరాలను పరిశీలించిన న్యాయస్థానం.. అభ్యర్థులు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని పేర్కొంది. వాస్తవాలను దాచిపెట్టి కోర్టును తప్పుదోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. పిటిషనర్లపై చర్యలు తీసుకోవాలని జ్యుడీషియల్ రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. గ్రూప్-1 అభ్యర్థుల నియామకంపై హైకోర్టు స్టే విధించిన నేపథ్యంలో అంశంపై టీజీపీఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్-1 పరీక్షపై టీజీపీఎస్సీ అప్పీల్ దాఖలు చేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై సవాల్ చేసింది.



ఈ పిటిషన్‌పై మంగళవారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరగనుంది. హైకోర్టు ఉత్తర్వులతో తెలంగాణలో గ్రూప్ 1న నియామకాలు సందిగ్ధంలో పడ్డాయి. గ్రూప్1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. 19మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యోగ అభ్యర్థి పరీక్షల్లో అక్రమాలపై హైకోర్టును ఆశ్రయించారు. రెండు సెంటర్లలో పరీక్షలు రాసిన వారే ఎక్కువగా ఎంపిక కావడంపై 20మంది అభ్యర్థులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు అర్హత సాధించిన అభ్యర్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరపాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఆదేశించింది. వారికి నియామక పత్రాలను మాత్రం తుది తీర్పు తర్వాత అందించాలని ఆదేశించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులపై టీ-జీపీఎస్సీ ఈ నిర్ణయం తీసుకుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967